# సులభశైలిలో దివ్యఖుర్ఆన్

## ఇరవై ఆరవ కాండము

[ తెలుగు ]

## ترجمة معاني القرآن الكريم - الجزء 26

[اللغة التلغو]

రబువ జాలియాత్

الجاليات بالربوة


అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్

ترجمة: - إقبال أحمد

పునర్విమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

مراجعة: مولانا عبد السلام أمري



రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430

islamhouse.com

**26**

قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ (بخاری)

رسول اللہ ﷺ نے فرمایا: تم میں بہترین مسلمان وہ ہے جو قرآن سیکھے اور دوسروں کو سیکھائے۔

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన్ తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ

దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు'' (బుఖారీ)

Reg. No. 2164

# ఇరవై ఆరవ భాగం - హా మీ మ్

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్ పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

98667 52878

ప్రకాశకులు : ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు

Contact Address :

**MOULANA ABDUL SALAM UMRI**

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.

**Phone : 94407 24403**

26

قَالَ رَسُوْلُ اللهِ ﷺ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ (بخاری)

رسول اللہ ﷺ نے فرمایا: تم میں بہترین مسلمان وہ ہے جو قرآن سیکھے اور دوسروں کو سیکھائے۔

*ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన్ తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ*

*దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు'' (బుఖారీ)*

Reg. No. 2164

# ఇరవై ఆరవ భాగం - హా మీ మ్

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్ పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

98667 52878

ప్రకాశకులు : ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు

Contact Address :

**MOULANA ABDUL SALAM UMRI**

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.

**Phone : 94407 24403**

# సూరతుల్ అహ్ఖాఫ్ పరిచయం

ఈ సూరహ్ మక్కాలో అవతరించబడింది. ఇందులో 35 వాక్యాలు, 4 రుకూలు ఉన్నాయి. ఈ సూరహ్‌లో ఖుర్ఆన్ ఏ తీర్పు దినం గురించి హెచ్చరిస్తుందో ఆ తీర్పు దినం వచ్చి తీరుతుందని మీరు చేస్తున్న ఈ అకృత్యాలకు చాలా కఠినంగా శిక్షించడం జరుగుతుంది. అవిశ్వాసులను, విగ్రహారాధకులను హెచ్చరించబడింది. ఓ అవిశ్వాసులారా! ఓ విగ్రహారాధకులారా! ఈ విగ్రహాలు మిమ్మల్ని నరకాగ్నినుండి రక్షిస్తాయని మీరు భావిస్తున్నారు. కాని ఇది చాలా పెద్దపొరపాటు. ఎందుకంటే పరలోకంలో మంచికి మంచి, చెడుకు చెడు జరుగుతుంది. చెడు చేసి మంచి కోరడం తప్పడు భావనేకదా! అల్లాహ్ (త) మానవుల పట్ల న్యాయంగా ధర్మంగా వ్యవహరిస్తాడు, మరి ఒక పాపాత్ముడు, ఒక అత్యాచారి ఇతరుల సిఫారసుతో స్వర్గంలోనికి ప్రవేశించడం అన్యాయం కాదా? అని పేర్కొనడం జరిగింది.

## 1 - 19 వాక్యాల అనువాదం :-

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

1 హా.మీమ్. 2 ఈ గ్రంధం మహాశక్తిమంతుడూ, మహా వివేకవంతుడూ అయిన అల్లాహ్ తరఫు నుండి అవతరించబడింది. 3. మేము భూమినీ, ఆకాశాలనూ, వాటి మధ్య ఉన్న సకల వస్తువులనూ వాస్తవం ప్రకారం, ఒక ప్రత్యేక కాల గడువు సృష్టించాము. కాని ఏ యదార్థం గురించి ఈ అవిశ్వాసులను హెచ్చరించబడిందో, ఆ యదార్థానికి వారు విముఖు లయ్యారు. 4. ఓ ప్రవక్తా! వారితో ఇలా అను, మీరు దేవుణ్ణి కాదని వేడుకుంటున్న శక్తులు అసలు ఏమిటో ఎప్పుడైనా మీరు చూశారా? భూమిలో వారు సృష్టించింది ఏమిటో, కొంచెం నాకు చూపండి? లేదా ఆకాశాల సృష్టిలో, వాటి నిర్వహణలో వాటి పాత్ర ఉందా? ఒకవేళ ఇది వరకు వచ్చిన ఏదైనా గ్రంధంగానీ లేదా జ్ఞాన సూచనగానీ మీ దగ్గర ఉంటే, దాన్ని తీసుకురండి, మీరు సత్యవంతులే అయితే. 5. అల్లాహ్‌ను కాదని, ప్రళయంవచ్చే వరకు అతనికి సమాధానం ఇవ్వలేని వారిని, మొరపెట్టుకునే వారు తమకు మొరపెట్టుకుంటున్నారనే విషయం కూడ ఎరుగని వారిని వేడుకునే వాడికంటే పరమ భ్రష్టుడు ఎవడుంటాడు? 6. మానవులందరినీ సమావేశపరచినప్పుడు, వారు తమను వేడుకున్న వారికి విరోధులైపోతారు, వారి ఆరాధనను తిరస్కరిస్తారు. 7. స్పష్టమైన మా వాక్యాలను వారికి వినిపించినప్పుడు, సత్యం వారి ముందుకు వచ్చినప్పుడు, ఈ అవిశ్వాసులు దానిని గురించి, ఇది స్పష్టమైన మంత్రజాలమే అని అంటారు. 8. అయితే ప్రవక్తయే దానిని కల్పించాడని వారు భావిస్తున్నారా? వారితో ఇలా అను, ఒకవేళ నేనే దానిని కల్పించి ఉన్నట్లయితే, మీరు దేవుని శిక్ష నుండి నన్ను ఏమాత్రం రక్షించలేరు. మీరు కల్పించే

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ
حٰمٓ ۚ﴿۱﴾ تَنۡزِيۡلُ الۡكِتٰبِ مِنَ اللّٰهِ الۡعَزِيۡزِ الۡحَكِيۡمِ ﴿۲﴾
مَا خَلَقۡنَا السَّمٰوٰتِ وَالۡاَرۡضَ وَمَا بَيۡنَهُمَاۤ اِلَّا
بِالۡحَقِّ وَاَجَلٍ مُّسَمًّى ؕ وَالَّذِيۡنَ كَفَرُوۡا عَمَّاۤ
اُنۡذِرُوۡا مُعۡرِضُوۡنَ ﴿۳﴾ قُلۡ اَرَءَيۡتُمۡ مَّا تَدۡعُوۡنَ
مِنۡ دُوۡنِ اللّٰهِ اَرُوۡنِىۡ مَاذَا خَلَقُوۡا مِنَ الۡاَرۡضِ
اَمۡ لَهُمۡ شِرۡكٌ فِى السَّمٰوٰتِ ؕ اِيۡتُوۡنِىۡ بِكِتٰبٍ مِّنۡ
قَبۡلِ هٰذَاۤ اَوۡ اَثٰرَةٍ مِّنۡ عِلۡمٍ اِنۡ كُنۡتُمۡ صٰدِقِيۡنَ ﴿۴﴾
وَمَنۡ اَضَلُّ مِمَّنۡ يَّدۡعُوۡا مِنۡ دُوۡنِ اللّٰهِ مَنۡ
لَّا يَسۡتَجِيۡبُ لَهٗۤ اِلٰى يَوۡمِ الۡقِيٰمَةِ وَهُمۡ عَنۡ
دُعَآئِهِمۡ غٰفِلُوۡنَ ﴿۵﴾ وَاِذَا حُشِرَ النَّاسُ كَانُوۡا لَهُمۡ
اَعۡدَآءً وَّكَانُوۡا بِعِبَادَتِهِمۡ كٰفِرِيۡنَ ﴿۶﴾ وَاِذَا تُتۡلٰى
عَلَيۡهِمۡ اٰيٰتُنَا بَيِّنٰتٍ قَالَ الَّذِيۡنَ كَفَرُوۡا لِلۡحَقِّ
لَمَّا جَآءَهُمۡ ۙ هٰذَا سِحۡرٌ مُّبِيۡنٌ ﴿۷﴾ اَمۡ يَقُوۡلُوۡنَ
افۡتَرٰٮهُ ؕ قُلۡ اِنِ افۡتَرَيۡتُهٗ فَلَا تَمۡلِكُوۡنَ لِىۡ مِنَ
اللّٰهِ شَيۡــًٔا ؕ هُوَ اَعۡلَمُ بِمَا تُفِيۡضُوۡنَ فِيۡهِ ؕ كَفٰى بِهٖ
شَهِيۡدًاۢ بَيۡنِىۡ وَبَيۡنَكُمۡ ؕ وَهُوَ الۡغَفُوۡرُ الرَّحِيۡمُ ﴿۸﴾
قُلۡ مَا كُنۡتُ بِدۡعًا مِّنَ الرُّسُلِ وَمَاۤ اَدۡرِىۡ مَا

విషయాలను అల్లాహ్ బాగా ఎరుగును. నాకూ మీకూ మధ్య సాక్షిగా దేవుడే సరిపోతాడు. ఆయన ఎక్కువగా మన్నించేవాడు, కరుణించేవాడూను. 9. వారితో ఇలా పలుకు, నేను విసూత్న ప్రవక్తనేమీకాను. రేపు మీకు ఏమి జరుగనున్నదో, నాకు ఏమి కానున్నదో నాకు తెలియదు. నేను నావద్దకు పంపబడిన దైవవాణిని మాత్రమే అనుసరిస్తున్నాను. నేను స్పష్టంగా హెచ్చరించేవాణ్ణి తప్పమరేమీ కాను. 10. ఓ ప్రవక్తా! వారికి ఇలా చెప్పు! ఒకవేళ ఈ గ్రంథం అల్లాహ్ తరపునుండి వచ్చి ఉండి, మీరు దానిని తిరస్కరిస్తూ ఉన్నట్లయితే, మీపర్యవసానం గురించి మీరెప్పుడైనా ఆలోచించారా? ఇటువంటి గ్రంథాన్ని గురించి ఇస్రాయీల్ సంతతికి చెందిన ఒక సాక్షి సాక్ష్యం కూడ ఇచ్చి ఉన్నాడు. అతడు విశ్వసించాడు. మీరు అహంభావానికి గురయ్యారు. ఇటువంటి దుర్మార్గులకు అల్లాహ్ సన్మార్గం చూపడు. 11. తిరస్కరించినవారు, విశ్వసించే వారిని గురించి, ఈ గ్రంథాన్ని విశ్వసించటం అనేది మంచిపనే అయితే, వారు దానివైపు మాకంటే ముందు పోగలిగేవారు కాదు అని అంటారు. వారు దానినుండి మార్గదర్శకత్వం పొందలేదు కాబట్టి. ఇది ప్రాచీన కల్పితం అని తప్పకుండా అంటారు. 12. వాస్తవంగా ఇంతకు ముందు మూసా గ్రంథం మార్గదర్శిగా, కారుణ్యంగా వచ్చిఉంది. ఈ గ్రంథం దానిని ధ్రువీకరిస్తూ అరబ్బీభాషలో వచ్చింది; దుర్మార్గులను హెచ్చరించటానికి, మంచివైఖరి అవలంబించే వారికి శుభవార్తలు అందించటానికిన్నూ, 13. నిశ్చయంగా అల్లాహ్‌యే మా ప్రభువు అని ప్రకటించి, దానిపై స్థిరంగా ఉండిపోయిన వారికి ఏ భయమూ లేదు, వారు దుఃఖించటమూ జరుగదు. 14. అటువంటి వారే స్వర్గానికి పోయేవారు. అక్కడే వారు శాశ్వతంగా ఉంటారు, ప్రపంచంలో తాము చేసిన పనులకు ప్రతిఫలంగా. 15. మేము మానవునికి, అతను తన తల్లిదండ్రుల పట్ల సద్భావంతో మెలగాలని ఉపదేశించాము. అతని తల్లి అతనిని ఎంతో శ్రమతో తన గర్భంలో పెట్టుకొని మోసింది; ఎంతో శ్రమతోనే అతనిని కన్నది. అతనిని గర్భంలో పెట్టుకొని మోసేందుకు, అతనిచే పాలు మాన్పించేందుకు ముప్పైమాసాలు పట్టింది. చివరకు అతను పరిపూర్ణ శక్తిని పొంది, నలభై సంవత్సరాల వయస్సుకు చేరినప్పుడు, ఇలా అన్నాడు, నా ప్రభూ! నాకూ, నా తల్లిదండ్రులకూ నీవు ప్రసాదించిన మహాభాగ్యాలకు గాను, నీకు కృతజ్ఞతలు తెలిపే, నీవు ఇష్టపడే సత్కార్యాలు చేసే సద్బుద్ధిని నాకు

يُفْعَلُ بِيْ وَلَا بِكُمْ ۚ اِنْ اَتَّبِعُ اِلَّا مَا يُوْحٰۤى
اِلَيَّ وَمَآ اَنَا اِلَّا نَذِيْرٌ مُّبِيْنٌ ﴿٩﴾ قُلْ اَرَءَيْتُمْ اِنْ
كَانَ مِنْ عِنْدِ اللّٰهِ وَكَفَرْتُمْ بِهٖ وَشَهِدَ شَاهِدٌ
مِّنْ بَنِيْٓ اِسْرَآءِيْلَ عَلٰى مِثْلِهٖ فَاٰمَنَ وَ
اسْتَكْبَرْتُمْ ۗ اِنَّ اللّٰهَ لَا يَهْدِي الْقَوْمَ الظّٰلِمِيْنَ ﴿١٠﴾
وَقَالَ الَّذِيْنَ كَفَرُوْا لِلَّذِيْنَ اٰمَنُوْا لَوْ كَانَ خَيْرًا مَّا
سَبَقُوْنَآ اِلَيْهِ ۗ وَاِذْ لَمْ يَهْتَدُوْا بِهٖ فَسَيَقُوْلُوْنَ
هٰذَآ اِفْكٌ قَدِيْمٌ ﴿١١﴾ وَمِنْ قَبْلِهٖ كِتٰبُ مُوْسٰٓى
اِمَامًا وَّرَحْمَةً ۗ وَهٰذَا كِتٰبٌ مُّصَدِّقٌ لِّسَانًا
عَرَبِيًّا لِّيُنْذِرَ الَّذِيْنَ ظَلَمُوْا ۖ وَبُشْرٰى لِلْمُحْسِنِيْنَ ﴿١٢﴾
اِنَّ الَّذِيْنَ قَالُوْا رَبُّنَا اللّٰهُ ثُمَّ اسْتَقَامُوْا فَلَا خَوْفٌ
عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُوْنَ ﴿١٣﴾ اُولٰٓئِكَ اَصْحٰبُ الْجَنَّةِ
خٰلِدِيْنَ فِيْهَا ۚ جَزَآءًۢ بِمَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿١٤﴾ وَ
وَصَّيْنَا الْاِنْسَانَ بِوَالِدَيْهِ اِحْسٰنًا ۗ حَمَلَتْهُ
اُمُّهٗ كُرْهًا وَّوَضَعَتْهُ كُرْهًا ۗ وَحَمْلُهٗ وَفِصٰلُهٗ
ثَلٰثُوْنَ شَهْرًا ۗ حَتّٰٓى اِذَا بَلَغَ اَشُدَّهٗ وَبَلَغَ اَرْبَعِيْنَ
سَنَةً ۙ قَالَ رَبِّ اَوْزِعْنِيْٓ اَنْ اَشْكُرَ نِعْمَتَكَ الَّتِيْٓ
اَنْعَمْتَ عَلَيَّ وَعَلٰى وَالِدَيَّ وَاَنْ اَعْمَلَ صَالِحًا
تَرْضٰىهُ وَاَصْلِحْ لِيْ فِيْ ذُرِّيَّتِيْ ۚ اِنِّيْ تُبْتُ
اِلَيْكَ وَاِنِّيْ مِنَ الْمُسْلِمِيْنَ ﴿١٥﴾ اُولٰٓئِكَ الَّذِيْنَ

ప్రసాదించు. ఇంకా, నా సంతానాన్ని కూడ మంచి వారుగా చేసి నాకు సుఖాన్ని ఇవ్వు, నేను నీ సన్నిధిలో పశ్చాత్తాపపడుతూ నీవైపునకేమరలుతున్నాను. నేను విధేయుడైన దాసుడను. 16. ఇటువంటి వారినుండి మేము వారు చేసిన సత్కార్యాలను కర్మలను స్వీకరిస్తాము; వారు చేసిన దుష్కార్యాలను మన్నిస్తాము. వారికి చేయబడుతూ వచ్చిన సత్యవాగ్దానం ప్రకారం, వారు స్వర్గ వాసులలో చేరిపోతారు. 17. ఏ వ్యక్తి తన తల్లిదండ్రులతో, "ఛీ, పోండి, మీరు నన్ను విసిగిస్తున్నారు, మరణించిన తరువాత నేను సమాధి నుండి లేపబడతానని మీరు నన్ను భయపెడుతున్నారా? వాస్తవానికి నాకు పూర్వం ఎన్నో తరాలు గతించాయి (వారిలో నుండి ఎవ్వడూ లేచిరాలేదుకదా!) అని అన్న వ్యక్తిని గురించి తల్లిదండ్రులు ఇద్దరూ సహాయం కోసం అల్లాహ్‌కు మొరపెట్టుకొని ఇలా అన్నారు, ఓరి దౌర్భాగ్యుడా! విశ్వసించు. అల్లాహ్ వాగ్దానం సత్యమైనది. కాని అతడు, ఇవన్నీ పాతకాలపు కట్టుకథలు అని కొట్టిపారేశాడు. 18. ఇటువంటి వారి మీదనే శిక్షా నిర్ణయం రూఢి అయిపోయింది. వారికి పూర్వం గతించిన జిన్నాతులు, మానవుల వర్గాలలోనే వారు కూడా పోయి చేరుతారు. నిస్సందేహంగా వారు నష్టంలోపడి ఉండిపోయేవారు. 19. రెండు వర్గాలలోని ప్రతి ఒక్క వర్గానికి దాని కర్మలను బట్టి దాని అంతస్తు ఉంటుంది. వారు చేసిన దానికి పూర్తి ప్రతిఫలం ఇవ్వటానికి అల్లాహ్ ఇలా చేస్తాడు. వారికి అన్యాయం ఎంత మాత్రం జరుగదు.

نَتَقَبَّلُ عَنْهُمْ أَحْسَنَ مَا عَمِلُوا وَنَتَجَاوَزُ عَنْ سَيِّاٰتِهِمْ
فِيٓ أَصْحٰبِ الْجَنَّةِ ۖ وَعْدَ الصِّدْقِ الَّذِي كَانُوا
يُوعَدُونَ ﴿١٦﴾ وَالَّذِي قَالَ لِوٰلِدَيْهِ أُفٍّ لَّكُمَآ
أَتَعِدَانِنِيٓ أَنْ أُخْرَجَ وَقَدْ خَلَتِ الْقُرُونُ مِن قَبْلِي ۚ
وَهُمَا يَسْتَغِيثٰنِ اللَّهَ وَيْلَكَ ءَامِنْ ۖ إِنَّ وَعْدَ اللَّهِ
حَقٌّ ۚ فَيَقُولُ مَا هٰذَآ إِلَّآ أَسٰطِيرُ الْأَوَّلِينَ ﴿١٧﴾
أُولٰٓئِكَ الَّذِينَ حَقَّ عَلَيْهِمُ الْقَوْلُ فِيٓ أُمَمٍ قَدْ خَلَتْ
مِن قَبْلِهِم مِّنَ الْجِنِّ وَالْإِنسِ ۖ إِنَّهُمْ كَانُوا
خٰسِرِينَ ﴿١٨﴾ وَلِكُلٍّ دَرَجٰتٌ مِّمَّا عَمِلُوا ۖ وَلِيُوَفِّيَهُمْ
أَعْمٰلَهُمْ وَهُمْ لَا يُظْلَمُونَ ﴿١٩﴾ وَيَوْمَ يُعْرَضُ
الَّذِينَ كَفَرُوا عَلَى النَّارِ أَذْهَبْتُمْ طَيِّبٰتِكُمْ فِي
حَيَاتِكُمُ الدُّنْيَا وَاسْتَمْتَعْتُم بِهَا ۚ فَالْيَوْمَ تُجْزَوْنَ
عَذَابَ الْهُونِ بِمَا كُنتُمْ تَسْتَكْبِرُونَ فِي

<u>వాక్యాల సంబంధం :-</u> ప్రపంచంలో అల్లాహ్ నువదలి ప్రజలు పూజిస్తున్నవారు, దైవశిక్ష నుండి రక్షిస్తారని భావిస్తున్నవారు ఏమీ చేయలేరని, వారు వారి ప్రార్థనలను సైతం వినలేరని, వారిని ఆరాధిస్తున్నట్టు కూడా వారికి తెలియదని గుచ్చి చెప్పటం జరిగింది. ఆతరువాత తల్లిదండ్రుల హక్కులను గౌరవించే వారే, ఖుర్‌ఆన్‌ను విశ్వసిస్తారని, వారే అల్లాహ్ ఉపకారాలను గుర్తిస్తారని పేర్కొనడం జరిగింది.

<u>1-19 వాక్యాల వ్యాఖ్యానం :-</u> అల్లాహ్ తరపున అవతరించబడిన గ్రంథమే ఖుర్‌ఆన్. దీన్ని అల్లాహ్‌యే తన దాసునిపై అవతరింపజేసాడు. దీన్ని ముహమ్మద్(స) కల్పించలేదు, ఎందుకంటే ఆ అల్లాహ్ సర్వ శక్తివంతుడు. ఆధిక్యంగలవాడూను. ఆయన్ని గురించి మనం ఊహించైనా ఊహించలేము. ఆయన ఏకార్యమైనా, ఆదేశనా వివేకంతో కూడు కొని ఉంటుంది. ఆయన ప్రతి వస్తువును ప్రత్యేకమైన పద్ధతిలో సృష్టించాడు. అదేవిధంగా మానవుని యొక్క వయస్సు, సమయం నిర్ణయించబడి ఉన్నాయి. అల్లాహ్‌ను ఆయన ప్రవక్తను విశ్వసించని వారికి త్వరలోనే వారి పర్యవసానం తెలిసిపోతుంది. అదే విధంగా విగ్రహాలను పూజించేవాడికంటే మరెవడు మార్గ భ్రష్టత్వానికి గురికాగలడు. వాటిలో ఎలాంటి శక్తిలేదు. ఎందుకంటే అవి నిర్జీవరాళ్ళు. తీర్పు దినంనాడు ఈ ఆరాధ్యులే పూజించేవారి శత్రువులుగా మారి పోతారు. మీరు మమ్మల్ని ఆరాధించేవారు కారని, మీరు షైతాన్‌ను ఆరాధించేవారని తేల్చిచెప్పేస్తారు. మర్యమ్ 19-81,82ని చూడండి, అదే విధంగా అన్‌కబూత్ 29-25ని చూడండి. ఆరోజు ఇతరులను పూజించేవారు నష్టానికి

గురవుతారు. అవిశ్వాసులు ప్రవక్తను, ఖుర్ఆన్‌ను మాంత్రికునిగా, మంత్రంగా భావించి ధిక్కరించేవారు కల్పితాలని కొట్టి పారేసేవారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

తీర్పు దినంనాడు అల్లాహ్(త) ఈసా(అ)ను అల్లాహ్‌ను వదలి నన్ను నాతల్లిని ఆరాధ్యులుగా చేసుకోండి అని అన్నావా? అని ప్రశ్నిస్తాడు. అప్పుడు ఈసా(అ) ఇలా అన్నే అధికారం నాకు లేనప్పుడు నేను ఎలా అనగలను. అని సమాధానం ఇస్తారు. (అల్‌మాయిదహ్ - 160) అంతే కాక షైతానులుగూడా తమకు ఎటువంటి సంబంధము లేదని తేల్చిచెప్పివేస్తారు. (అల్‌ఖసస్ 28-63) (అహ్‌సనుల్‌బయాన్)

అవిశ్వాసులు ఎల్లప్పుడూ ప్రవక్త(స)లో పొలను వెదికేవారు. ముహమ్మద్(స) అల్లాహ్ ప్రవక్త (స) ఎలా కాగలడు అని చర్చించుకునేవారు. అప్పుడు వారికి ఇలా తెలియపర్చుమని తన ప్రవక్తను అల్లాహ్(త) ఆదేశించాడు మీరు ఆశ్చర్యపడడానికి నేనే మీ కొత్తగా వచ్చిన ప్రవక్త నుకాను, నాకంటే ముందు ఎంతో మంది ప్రవక్తలు వచ్చారు. దైవసందేశాన్ని ప్రజలకు అందించారు. నేను. ప్రవక్తను అయినప్పటికీ నాపట్ల, మీపట్లఏంజరుగబోతుందో కూడా నాకు తెలియదు. ఇబ్నెకసీర్ ప్రకారం ప్రవక్త(స) పరలోకంలో స్వర్గంలో ప్రవేశిస్తారనేది తప్పనిసరి. అయితే ఈ ప్రాపంచిక జీవితంలో ఎలాంటి పరిస్థితులు ఎదురౌతామో చెప్పలేము. ఇంకా అల్లాహ్ (త) ఖురైష్ ప్రజలపట్ల ఎలా ప్రవర్తిస్తాడు. వారు విశ్వసిస్తారా లేక అవిశ్వాసస్థితిలోనే మరణిస్తారా? ఇవన్నీ అల్లాహ్ చేతుల్లో ఉన్నాయి. ప్రవక్త (స) కేవలం దైవవాణినే అనుసరించేవారు. తనమనోకాంక్షలను ఎంత మాత్రం అనుసరించేవారు కారు. అంతే కాక ప్రవక్త(స) నిదర్శనాలు తేలేరని, ఆయన కేవలం అల్లాహ్ పట్ల హెచ్చరించే వారని, ఆయన్ను అనుసరించేవారు సాఫల్యం పొందుతారని, తిరస్కరించినవారి విషయం అల్లాహ్ చేతుల్లో ఉందని పేర్కొడం జరిగింది. అవిశ్వాసులు బిలాల్, అమ్మార్, ఖబ్బాబ్‌వంటి బలహీన ముస్లిముల పేర్లు ప్రస్తావిస్తూ ఇందులో ఏదైనా లాభమే ఉంటే ఈ దరిద్రులకంటే ముందు మేమే విశ్వసించేవారము అని ఎగతాళి చేసేవారు అంటే గౌరవం, గొప్పతనం తమ సొంతంగా భావించే వారు. కాని గౌరవం, గొప్పతనం అల్లాహ్‌తాను కోరిన వారికి ప్రసాదిస్తాడు ఎవరిని కోరితే వారికి అగౌరవానికి, అవమానానికి గురి చేస్తాడు వారికి విశ్వసించే భాగ్యం కలుగలేదు. అందువల్లేవారు ఈ విధంగా అను సరించేవారి పట్ల అసభ్యంగా పలికే వారు ఇదే గర్వం, అహంకారమూను. వీరు సత్యాన్నీ తిరస్కరిస్తూ, ఇతరులను హీనదృష్టితో చూచేవారు.

**<u>అల్లాహ్ ఆదేశం:-</u>** ఖుర్ఆన్ తౌరాతును, ధృవీకరిస్తుంది. రెంటిలో ఆజ్ఞలు, ఆదేశాలు ఒకే విధంగా ఉన్నాయి. ఖుర్ఆన్ అరబీ బాషలో, తౌరుతు ఇబ్రానీ భాషలో అవతరించబడ్డాయి. ప్రవక్త(స) అవిశ్వాసులను విగ్రహారాధన నుండి దూరం చేయడానికి ప్రవక్త(స) పై ఖుర్ఆన్‌ను అవతరింపజేసాడు. అదేవిధంగా సత్కార్యాలు చేసే వారికి స్వర్గ శుభవార్త ఇవ్వడానికీను. (తైసీరుర్రహ్మాన్)

తల్లి దండ్రుల పట్ల సత్ప్రవర్తన కలిగి ఉండమని, వారి కొరకు కారుణ్యం కోరుతూ ప్రార్థించమని ప్రత్యేకంగా అదేశించటం జరిగింది. ఓ అల్లాహ్ బాల్యంలో వారు నన్ను కరుశించినట్టు నువ్వు వారిని కరుణించు. (బనీఇస్రాయీల్ 17-170) అదేవిధంగా తల్లిదండ్రులపట్ల మంచిగా వ్యవహరించాలని, వారి సేవచేయాలని మూడు చోట్ల ఆదేశించటం జరిగింది. (లుఖ్‌మాన్ 31-14)

**<u>అబూహురైరహ్ (ర) ఉల్లేఖన :-</u>** ఒకవ్యక్తి నాసేవకు అందరి కంటే ఎక్కువ అర్హులు ఎవరు అని ప్రశ్నించాడు. నీ తల్లి అని ప్రవక్త(స) సమాధానం ఇచ్చారు. ఆవ్యక్తి మళ్ళీ అడిగాడు, మళ్ళీ ఆదేసమాధానం ఇచ్చారు మూడవసారికూడా అదే సమాధానం ఇచ్చారు. నాల్గవసారి నీ తండ్రి అని సమాధానం ఇచ్చారు. (బుఖారీ)

జాబిర్ (ర) ఉల్లేఖన :- నీవూ, నీధనం నీ తండ్రిది అని ప్రవక్త (స) ప్రవచించారు. (ఇబ్నెమాజ)

సూరహ్ బఖరహ్‌లో పాలు పట్టే గరిష్టగడువు 2 సంవత్సరాలు అని పేర్కొనడం జరిగింది ఇంకా గర్భధారణ, పాలుపట్టేగడువు మొత్తంగడువు 30 నెలలుగా పేర్కొనడం జరిగింది. అంటే గర్భం కనిష్టధశ 6 నెలలు. ఇది చంద్ర మాసాల ప్రకారం ఉంటుంది. (అహ్‌సనుల్‌బయాన్)

18 – ఇందులో మరణానంతర జీవితాన్ని పరలోకాన్నీ తిరస్కరించేవారి విషయంలో అల్లాహ్ శిక్ష తప్పనిసరి అయిపోయిందని హెచ్చరించడం జరిగింది. దీన్నీ గురించి సూరహ్ సాద్‌లో కూడా పేర్కొనడం జరిగింది. అల్లాహ్(త) షైతానుతో నిన్ను, నీ అనుచరులను నరకంలో పడవేస్తానని, మీతో నరకాన్నినింపుతానని వాగ్దానం చేసాడు. పరలోకంలో నష్టపోయేది ఈ సత్య తిరస్కారులే ఎందుకంటే వీరు సత్యమార్గానికి బదులు వక్రమార్గాన్ని ఎన్నుకున్నారు.

## 20 – 35 వాక్యాల అనువాదం :-

20. ఈ అవిశ్వాసులను అగ్నిముందుకు తీసుకువచ్చి నిలబెట్టినప్పుడు, వారితో ఇలా అనటం జరుగుతుంది; మీరు మీ వంతువరాలను మీ ప్రాపంచిక జీవితంలో పొందారు. వాటి ద్వారా అనందాన్ని మీరు అక్కడే అనుభవించారు. ఇక ఏ హక్కూ అర్హతా లేకుండా మీరు భూమిపై ప్రదర్శిస్తూ ఉండిన అహంకారానికి, మీ అవిధేయతకు పర్యవసానంగా, ఈ రోజు మీకు అవమానకరమైన శిక్ష విధించబడుతుంది. 21. వారికి కొంచెం ఆద్ సోదరుని గాథను వినిపించు. అప్పుడు అతను ఇసుక గుట్టల మధ్య నివసించే తన జాతి వారిని ఇలా హెచ్చరించాడు – అలా హెచ్చరించేవారు – అల్లాహ్‌ను తప్ప మరెవరినీ ఆరాధించకండి. మీ విషయంలో ఒక భయంకర దినంనాడు విధించబడే శిక్షను గురించి నేను భయపడుతున్నాను. 22. దానికి వారు ఇలా అన్నారు, మాయ మాటలు చెప్పి మా ఆరాధ్యులనుండి మమ్మల్ని దూరం చేయటానికా వచ్చింది నీవు? సరే, మంచిది, నీవు సత్యవంతుడనే అయితే, నీవు మమ్మల్ని భయపెడుతూ ఉన్నటువంటి ఆ శిక్షను తీసుకురా. 23 అతను ఇలా అన్నాడు, దానిని గురించి అల్లాహ్‌కు మాత్రమే తెలుసు. ఏ సందేశాన్ని ఇచ్చి నన్ను పంపడం జరిగిందో ఆ సందేశాన్నే నేను మీకు అందజేస్తున్నాను. కాని నేను గమనిస్తున్నాను, మీరు జ్ఞానహీనులుగా ప్రవర్తిస్తున్నారు. 24 తరువాత వారు ఆ శిక్షను తమ లోయల వైపునకు వస్తూఉండగా చూసి, ఇవి పుష్కలంగా మాకు వర్షాన్ని కురిపించే మేఘాలు అని అనసాగారు – కాదు, కాని ఇది మీరు తొందరపెడుతూ ఉన్న విషయమే. ఇది తుఫాను గాలి, వ్యధాభరితమైన శిక్షను తెస్తోంది. 25 తన ప్రభువు ఆజ్ఞానుసారం ప్రతివస్తువునూ సర్వనాశనం చేస్తుంది, చివరకు వారి నివస స్థలాలు తప్ప

الْاَرْضِ بِغَيْرِ الْحَقِّ وَبِمَا كُنْتُمْ تَفْسُقُوْنَ ﴿٢٠﴾ وَاذْكُرْ
اَخَا عَادٍ ؕ اِذْ اَنْذَرَ قَوْمَهٗ بِالْاَحْقَافِ وَقَدْ خَلَتِ
النُّذُرُ مِنْۢ بَيْنِ يَدَيْهِ وَمِنْ خَلْفِهٖۤ اَلَّا تَعْبُدُوْۤا
اِلَّا اللّٰهَ ؕ اِنِّیْۤ اَخَافُ عَلَيْكُمْ عَذَابَ يَوْمٍ عَظِيْمٍ ﴿٢١﴾
قَالُوْۤا اَجِئْتَنَا لِتَاْفِكَنَا عَنْ اٰلِهَتِنَا ۚ فَاْتِنَا بِمَا تَعِدُنَاۤ
اِنْ كُنْتَ مِنَ الصّٰدِقِيْنَ ﴿٢٢﴾ قَالَ اِنَّمَا الْعِلْمُ عِنْدَ
اللّٰهِ ۖ وَاُبَلِّغُكُمْ مَّاۤ اُرْسِلْتُ بِهٖ وَلٰكِنِّیْۤ اَرٰىكُمْ قَوْمًا
تَجْهَلُوْنَ ﴿٢٣﴾ فَلَمَّا رَاَوْهُ عَارِضًا مُّسْتَقْبِلَ اَوْدِيَتِهِمْ ۙ
قَالُوْا هٰذَا عَارِضٌ مُّمْطِرُنَا ؕ بَلْ هُوَ مَا اسْتَعْجَلْتُمْ بِهٖ ؕ
رِيْحٌ فِيْهَا عَذَابٌ اَلِيْمٌ ﴿٢٤﴾ تُدَمِّرُ كُلَّ شَیْءٍۭ بِاَمْرِ
رَبِّهَا فَاَصْبَحُوْا لَا يُرٰۤى اِلَّا مَسٰكِنُهُمْ ؕ كَذٰلِكَ نَجْزِی
الْقَوْمَ الْمُجْرِمِيْنَ ﴿٢٥﴾ وَلَقَدْ مَكَّنّٰهُمْ فِيْمَاۤ اِنْ
مَّكَّنّٰكُمْ فِيْهِ وَجَعَلْنَا لَهُمْ سَمْعًا وَّاَبْصَارًا وَّ

అక్కడ ఏమీ కనిపించకుండా పోయింది. ఈ విధంగా మేము నేరస్తులకు ప్రతి ఫలం ఇస్తూ ఉంటాము. 26. మీకు ప్రసాదించనవి ఏన్నో మేము వారికి ప్రసాదించా. మేము వారికి చెవులూ, కళ్ళు, మనస్సూ అన్నీ ప్రసాదించాము కాని ఆ చెవులూ, కళ్ళూ వారికి ఏ విధంగానూ పనికి రాలేదు వారు అల్లాహ్ వాక్యాలను తిరస్కరిస్తూ ఉండేవారు. వారు దేనిని గురించి వేళాకోళం చేస్తూ ఉండేవారో, దాని వలలోనే వారు చిక్కుకున్నా. 27. మీ పరిసర ప్రాంతాలలోని ఎన్నో నివాసాలను మేము నాశనం చేసివేశాము. మేము మా వాక్యాలను పంపి మాటీ మాటీకి అనేకవిధాలుగా వారికి నచ్చజెప్పాము, వారు దారికి వస్తారని. 28. అల్లాహ్‌ను వదలి, వారు ఏ శక్తులను అల్లాహ్ సాన్నిధ్యాన్ని పొందటానికి సాధనాలుగా భావించి, దైవాలుగా చేసుకున్నారో, ఆ శక్తులు వారికి ఏమాత్రం సహాయం చేయవు? పైగా అవి వారికి కనుమరుగై పోయాయి. ఇది వారి అసత్యాలకూ, వారు కల్పించుకున్న కృత్రిమ విశ్వాసాలకూ పర్యవసానం. 29. అప్పుడు మేము జిన్నాతుల ఒక వర్గాన్ని ఖురాన్ వినేందుకు నీ వద్దకు చేర్చుము. నీవు ఖురాన్ పఠిస్తూ ఉండిన స్థలానికి చేరిన తరువాత, వారు పరస్పరం నిశ్శబ్దంగా ఉండండి అని పరస్పరం చెప్పుకున్నారు. దాని పఠనం ముగిసిన తరువాత వారు హెచ్చరిక చేసేవారుగా తమ జాతి వైపునకు తిరిగి వెళ్లిపోయారు. 30. వారు అక్కడకు వెళ్లి ఇలా అన్నారు, ఓ మాజాతి ప్రజలారా! మేము ఒక గ్రంథాన్ని విన్నాము. అది మూసా ప్రవక్త తరువాత అవతరించింది; తనకు పూర్వం అవతరించిన గ్రంథాలను ధ్రువీకరిస్తుంది, సత్యం వైపునకూ, ఋజుమార్గం వైపునకూ దారి చూపుతుంది. ఓ మా జాతి ప్రజలారా! అల్లాహ్ వైపునకు పిలిచే వాని సందేశాన్ని స్వీకరించండి, అతనిని విశ్వసించండి. అప్పుడు అల్లాహ్ మీ పాపాలను క్షమిస్తాడు, మిమ్మల్ని భయంకరమైన శిక్షనుండి రక్షిస్తాడు. 31. అల్లాహ్ వైపునకు పిలిచే వాని పిలుపును విననివాడు భూమిలో అల్లాహ్‌ను శక్తిహీనుడుగా చేసే శక్తిని కలిగిలేడు. అతనిని అల్లాహ్ నుండి రక్షించేందుకు ఎలాంటి సహాయకులు గానీ, సంరక్షకులు గానీ ఎవరూ ఉండరు. అటువంటి వారు స్పష్టమైన మార్గభ్రష్టత్వంలోపడి ఉన్నారు. 33. ఏ దేవుడైతే ఈ భూమినీ, ఈ అకాశాన్నీ సృష్టించాడో, వాటిని సృష్టించటంలో అలసిపోలేదో, ఆ దేవుడు మృతులను తప్పకుండా బ్రతికించి లేపగల శక్తిని కూడ కలిగి ఉన్నాడనే విషయం వారికి తెలియటంలేదా? ఎందుకు కలిగిలేడు, నిశ్చయంగా అయన ప్రతి దానినీ

أَفْئِدَةً فَمَا أَغْنَىٰ عَنْهُمْ سَمْعُهُمْ وَلَا أَبْصَارُهُمْ
وَلَا أَفْئِدَتُهُم مِّن شَيْءٍ إِذْ كَانُوا يَجْحَدُونَ بِآيَاتِ
اللَّهِ وَحَاقَ بِهِم مَّا كَانُوا بِهِ يَسْتَهْزِئُونَ ﴿٢٦﴾ وَلَقَدْ
أَهْلَكْنَا مَا حَوْلَكُم مِّنَ الْقُرَىٰ وَصَرَّفْنَا الْآيَاتِ
لَعَلَّهُمْ يَرْجِعُونَ ﴿٢٧﴾ فَلَوْلَا نَصَرَهُمُ الَّذِينَ اتَّخَذُوا
مِن دُونِ اللَّهِ قُرْبَانًا آلِهَةً ۖ بَلْ ضَلُّوا عَنْهُمْ ۚ
وَذَٰلِكَ إِفْكُهُمْ وَمَا كَانُوا يَفْتَرُونَ ﴿٢٨﴾ وَإِذْ
صَرَفْنَا إِلَيْكَ نَفَرًا مِّنَ الْجِنِّ يَسْتَمِعُونَ الْقُرْآنَ ۖ
فَلَمَّا حَضَرُوهُ قَالُوا أَنصِتُوا ۖ فَلَمَّا قُضِيَ وَلَّوْا
إِلَىٰ قَوْمِهِم مُّنذِرِينَ ﴿٢٩﴾ قَالُوا يَا قَوْمَنَا إِنَّا سَمِعْنَا
كِتَابًا أُنزِلَ مِن بَعْدِ مُوسَىٰ مُصَدِّقًا لِّمَا بَيْنَ
يَدَيْهِ يَهْدِي إِلَى الْحَقِّ وَإِلَىٰ طَرِيقٍ مُّسْتَقِيمٍ ﴿٣٠﴾
يَا قَوْمَنَا أَجِيبُوا دَاعِيَ اللَّهِ وَآمِنُوا بِهِ يَغْفِرْ لَكُم
مِّن ذُنُوبِكُمْ وَيُجِرْكُم مِّنْ عَذَابٍ أَلِيمٍ ﴿٣١﴾ وَمَن لَّا
يُجِبْ دَاعِيَ اللَّهِ فَلَيْسَ بِمُعْجِزٍ فِي الْأَرْضِ وَ
لَيْسَ لَهُ مِن دُونِهِ أَوْلِيَاءُ ۚ أُولَٰئِكَ فِي ضَلَالٍ
مُّبِينٍ ﴿٣٢﴾ أَوَلَمْ يَرَوْا أَنَّ اللَّهَ الَّذِي خَلَقَ السَّمَاوَاتِ
وَالْأَرْضَ وَلَمْ يَعْيَ بِخَلْقِهِنَّ بِقَادِرٍ عَلَىٰ أَن
يُحْيِيَ الْمَوْتَىٰ ۚ بَلَىٰ إِنَّهُ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴿٣٣﴾
وَيَوْمَ يُعْرَضُ الَّذِينَ كَفَرُوا عَلَى النَّارِ ۖ أَلَيْسَ

చేయగల శక్తి సామర్థ్యాలు కలవాడు. 34. అవిశ్వాసులు అగ్ని ముందుకు తీసుకు రాబడే రోజున వారిని, ఇది సత్యం కాదా? అని అడగటం జరుగుతుంది. వారు, మా ప్రభువు సాక్షిగా! ఎందుకుకాదు అని అంటారు. అల్లాహ్ "సరే, ఇక మీరు తిరస్కరిస్తూ ఉండిన దాని ప్రతీకారంగా, శిక్షను రుచి చూడండి అని సెలవిస్తాడు. 35 – ఓప్రవక్తా! సహనం పాటించు, దృఢచిత్తులైన ప్రవక్తలు సహనం వహించినట్లుగా. వారి విషయంలో తొందరపడకు. దేనిని గురించి వారిని ఇప్పుడు భయపెట్టటం జరుగుతోందో, దానిని వారు చూసిన రోజున, వారికి ప్రపంచ దినాలలోని ఒక గడియకంటే ఎక్కువ కాలం కూడ ఉండలేదు అని అనిపిస్తుంది. సందేశం అంతజేయబడింది. ఇక అవిధేయులు తప్ప మరెవరు నాశనమవుతారు?

هٰذَا بِالْحَقِّ ۗ قَالُوْا بَلٰى وَرَبِّنَا ۗ قَالَ فَذُوْقُوا الْعَذَابَ بِمَا كُنْتُمْ تَكْفُرُوْنَ ۝ فَاصْبِرْ كَمَا صَبَرَ اُولُوا الْعَزْمِ مِنَ الرُّسُلِ وَلَا تَسْتَعْجِلْ لَّهُمْ ۗ كَاَنَّهُمْ يَوْمَ يَرَوْنَ مَا يُوْعَدُوْنَ ۙ لَمْ يَلْبَثُوْٓا اِلَّا سَاعَةً مِّنْ نَّهَارٍ ۗ بَلٰغٌ ۚ فَهَلْ يُهْلَكُ اِلَّا الْقَوْمُ الْفٰسِقُوْنَ ۝

<u>వాక్యాల సంబంధం :-</u> వెనుకటి వాక్యాల్లో తీర్పుదినంనాడు బాబాలు, పీర్లు, వలీలు, ఎవరికీపనికి రారని, ప్రతివ్యక్తి తన గురించి మాత్రమే ఆలోచిస్తూఉంటాడని పేర్కొనడం జరిగింది. ఈ వాక్యాల్లో మీకంటే ముందు ఎన్నోజాతులు గతించాయని, వాటిని అల్లాహ్ శిక్షపట్ల హెచ్చరించడం జరిగిందని, కాని వారు దైవప్రక్తలను తిరస్కరించారని, అందువల్లే వారు హతమార్చబడ్డారని పేర్కొనడం జరిగింది. చివరి వాక్యాల్లో ఖుర్ఆన్ విన్నప్పటికీ వాస్తవం తెలిసినప్పటికీ వారు విశ్వసించడం లేదంటే వారి హృదయాలు రోగాలకు గురి కావటమే. ఖుర్ఆన్ ఎంత ప్రభావపూరతమైనదంటే ఒక వర్గం ప్రజలు దాన్ని విని ప్రభావితులై తమజాతి వద్దకు పోయి దాన్ని గురించి ప్రచారం చేసారు అందరూ విశ్వసించారు. జిన్నాతులు కూడా ఈ ఖుర్ఆన్ ను విని ఆశ్చర్యచకితులై విశ్వసించి తమజాతివద్దకు వెళ్ళి, మేము ఒక గ్రంధాన్ని విన్నాము, మూసా(అ) తర్వాత అవతరించిన గ్రంథం ఇది, ఈ ఖుర్ఆన్ రుజామార్గం చూపుతుంది జిన్నాతులు ఖుర్ఆన్ను అనుసరిస్తున్నారు. ప్రచారం చేస్తున్నారు. కాని చాలావిచారకరమైన విషయం ఏమిటంటే మనం మానవులం దాన్ని అనుసరించటం లేదు ప్రచారం చేయటం లేదు.

<u>20-35 వాక్యాల వ్యాఖ్యానం :-</u> హూద్(అ) అల్లాహ్ ప్రవక్త, ఈయన ఆద్ జాతికిచెందినవారు అందువల్లే అతన్ని వారి సోదరునిగా పేర్కొనడం జరిగింది. మక్కా అవిశ్వాసులకు హూద్జాతి వృత్తాంతాన్ని తెలియపర్చమని ప్రవక్త(స)ను ఆదేశించటం జరిగింది. ఎందుకంటే దాన్నుండి వారు గుణపాఠం నేర్చుకోగలరు వీరు హజర్మౌత్ అమాన్ల మధ్య నివసించేవారు. వీరు చాలా బలంగా ఉండే వారు చుట్టు ప్రక్కల ప్రజలు వీరి హింసలకు, అత్యాచారాలకు గురయ్యేవారు. హూద్(అ) వారిని అల్లాహ్ శిక్ష పట్ల హెచ్చరించారు. అంతకు ముందు వచ్చిన ప్రవక్తలందరూ తమతమ జాతులను హెచ్చరించినట్లు అల్లాహ్నే ఆరాధించండి. నా హితోపదేశం వినకపోతే భయంకరమైన దినం నాటిశిక్ష చుట్టు ముట్టుతుంది. అని హెచ్చరించారు. ఆద్జాతి అతని సందేశాన్ని తిరస్కరించింది నీవు మమ్మల్ని మావిగ్రహాల ఆరాధన నుండి వారించడానికే వచ్చావు మేము నీ మాటలు ఎంత మాత్రం వినము, నిన్ను విశ్వసించము. మాపై అల్లాహ్ శిక్ష అవతరిస్తుందనీ అంటే అది చేసి చూపించు. అని మూర్ఖంగా ప్రవర్తించేవారు.

అప్పుడు హూద్(అ) ఆశిక్ష తప్పకవస్తుందని అయితే దాని సమయం మాత్రం నాకు తెలియదని, దాన్ని గురించికేవలం అల్లాహ్కు మాత్రమే తెలుసునని, మీరు పరమ మూర్ఖులని ఎందుకంటే మీరు మీప్రభువును కరుణాకటాక్షాలను కోరే బదులు దైవశిక్షకు తొందరపెడుతున్నారని చీవాట్లు పెట్టారు.

ఆద్ జాతివారు తమవైపు వాస్తన్న మేఘాన్ని చూచి సంతోషం వ్యక్తం చేస్తూ వర్షంకురుస్తుందని భావించారు. అప్పుడు హూద్(అ) ఇది మీరు ఎదురు చూస్తున్న దైవశిక్ష అని తెలియపరిచారు. ఇది ఒక సుడిగాలి మిమ్మల్ని సర్వనాశనం చేసివేస్తుంది. అని అన్నారు. అది వచ్చింది. అందరనీ సర్వనాశనం చేసివేసింది. హూద్(అ), మరికొందరు విశ్వాసులు, ఆదిజాతి శిధిలాలు మిగిలిపోయారు. (తైసీరు్రహ్మాన్)

ప్రవక్త (స) వద్దకు జిన్నులు వచ్చారు ఈ సంఘటన నహ్‌లలో సంభవించింది. ప్రవక్త (స) ఇషానమాజ్‌చదువు తున్నారు, ఏడుగురు జిన్ములు వచ్చి ప్రవక్త(స) వద్దకు వచ్చి నిలబడ్డారు. ఇబ్నె అబ్బాస్ ప్రకారం ప్రవక్త(స) జిన్నులకు వినిపించటానికి ఖుర్‌ఆన్ పఠించలేదు. ఆయన జిన్నులను చూడలేదు. ప్రవక్త(స) తన అనుచరుల తోసహాఉక్కాజ్ వెళ్తున్నారు. జిన్నులు, షైతానులు, ఆకాశం వైపు వెళ్ళి అక్కడి విషయాలు తెలుసుకునే ప్రయత్నం చేసేవారు. అగ్ని కణాలు వారిని తరమడం ప్రారంభం అయ్యింది కారణం ఏమిటి అని వెతకసాగారు. ఫలితంగా వారికి కారణం ఇది అని తెలిసింది ఖుర్‌ఆన్‌ను విన్నవెంటనే విశ్వసించారు. జిన్నులు ప్రవక్త (స) వద్దకు వచ్చినట్టు ఆయనకు తెలియపర్చబడింది. ఈ జిన్నులు తమజాతివారి వద్దకు వెళ్ళి ఈనాడు మేము ఒక దివ్యగ్రంధాన్ని విన్నాము. తౌరాత్ తర్వాత ఇదొక్కటే అవతరించింది. ఇది వెనుకటి గ్రంధాలను ధృవీకరిస్తుంది. సన్మార్గాన్ని చూపుతుంది. ఇందులో అనేక సాక్షాధారాలు ఉన్నాయి. అని అన్నారు, ఆపిమ్మట జిన్నులందరూ అల్లాహ్‌కు, కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

**<u>మరణానంతర జీవితానికి సాక్ష్యాధారాలు :-</u>** అల్లాహ్(త) సప్తాకాశాలను, గ్రహాలను, భూమిని సృష్టించాడు. సూర్య చంద్రాదులను సృష్టించాడు, ఇవన్నీ ఈనాటి వరకు తమబాధ్యతలో విమగ్నమయి ఉన్నాయి. అల్లాహ్ ఆజ్ఞాపాలన చేస్తున్నాయి. ఇటువంటి శక్తివంతుడు మరణానంతరం బ్రతికించలేడా?. అదేవిధంగా నరకవాసులను ప్రశ్నించడం కూడా జరుగుతుంది. అంటే సాపాత్ములను నరకంలో పడవేసే ముందు వారిని అవమానించడం, చీవాట్లు పెట్టటం జరుగుతుంది మా ప్రవక్త, మాశిక్ష సత్యమా కాదా? అని వారిని ప్రశ్నించడం జరుగుతుంది. సత్యమే అని ఒప్పు కోవటం తప్ప మరేదీ సంభవం కాదు. అప్పుడు మీరు చేసిందానికి టచి చూడండి. అని వారితో అనటం జరుగుతుంది.

## <u>సూరహ్‌ముహమ్మద్ పరిచయం</u>

ఈ సూరహ్‌లో అవిశ్వాసులు, విగ్రహారాధకులు, గ్రంధ ప్రజలు అసత్యాన్ని అనుసరిస్తున్నారని, అసత్యాన్ని సమర్ధిస్తున్నారని, విశ్వాసులు సత్యాన్ని అనుసరిస్తున్నారని, సత్యాన్ని సమర్ధిస్తున్నారని పేర్కొనడం జరిగింది. అవిశ్వాసులు, విగ్రహారాధకులు సంఖ్యలో, ధనంలో, ఆధిక్యత వల్ల పరలోకంలో కూడా సాఫల్యం పొందుతామని భావిస్తున్నారు. అయితే అల్లాహ్ దృష్టిలో అసత్యానికి ఎటువంటి విలువ లేదు. ఇది కలుపు మొక్కలు లాంటిది. దీన్ని పీకి పారలేయడంవేచాలా సులభం అల్లాహ్(త) విశ్వాసులద్వారా వారిని ఏరిపారేస్తాడు విశ్వాసులకు విజయం ప్రసాదిస్తాడు అవిశ్వాసులను అపజయం పాలు చేస్తాడు.

**<u>1 - 19 వాక్యాల అనువాదం :-</u>**

బిస్మిల్లాహిర్రహ్‌మానిర్రహీమ్

1. అవిశ్వాసానికి పాల్పడి, అల్లాహ్ మార్గం వైపునకు పోకుండా నిరోధించిన వారి కర్మలను అల్లాహ్ నిరర్ధకమైనవిగా చేశాడు. 2. విశ్వసించి, సత్కార్యాలు చేసినటువంటి, ముహమ్మద్‌పై అవతరించినది - అది పూర్తిగా సత్యమేనని, అది వారి ప్రభువు వద్దనుండి వచ్చినదని - నమ్మినటువంటి వారినుండి అల్లాహ్ వారి

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلَّذِيْنَ كَفَرُوْا وَصَدُّوْا عَنْ سَبِيْلِ اللّٰهِ اَضَلَّ اَعْمَالَهُمْ ①
وَالَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ وَاٰمَنُوْا بِمَا نُزِّلَ عَلٰى
مُحَمَّدٍ وَّهُوَ الْحَقُّ مِنْ رَّبِّهِمْ ۙ كَفَّرَ عَنْهُمْ سَيِّاٰتِهِمْ
وَاَصْلَحَ بَالَهُمْ ② ذٰلِكَ بِاَنَّ الَّذِيْنَ كَفَرُوا اتَّبَعُوا

الباطل وان الذين امنوا اتبعوا الحق من ربهم ۚ
كذلك يضرب الله للناس امثالهم ﴿٣﴾ فاذا
لقيتم الذين كفروا فضرب الرقاب ۖ حتى اذا
اثخنتموهم فشدوا الوثاق ۖ فاما منا بعد و اما
فداء حتى تضع الحرب اوزارها ۚ ذلك ۛ ولو
يشاء الله لانتصر منهم ولكن ليبلوا بعضكم
ببعض ۗ و الذين قتلوا في سبيل الله فلن
يضل اعمالهم ﴿٤﴾ سيهديهم ويصلح بالهم ﴿٥﴾ و
يدخلهم الجنة عرفها لهم ﴿٦﴾ يايها الذين
امنوا ان تنصروا الله ينصركم ويثبت اقدامكم ﴿٧﴾
و الذين كفروا فتعسا لهم و اضل اعمالهم ﴿٨﴾
ذلك بانهم كرهوا ما انزل الله فاحبط اعمالهم ﴿٩﴾
افلم يسيروا في الارض فينظروا كيف كان عاقبة
الذين من قبلهم ۖ دمر الله عليهم ۖ وللكفرين
امثالها ﴿١٠﴾ ذلك بان الله مولى الذين امنوا وان
الكفرين لا مولى لهم ﴿١١﴾ ان الله يدخل الذين
امنوا وعملوا الصلحت جنت تجري من تحتها
الانهر ۖ والذين كفروا يتمتعون وياكلون كما
تاكل الانعام والنار مثوى لهم ﴿١٢﴾ وكاين من
قرية هي اشد قوة من قريتك التي اخرجتك ۚ
اهلكنهم فلا ناصر لهم ﴿١٣﴾ افمن كان على بينة

చెడుగులను దూరం చేసి, వారి స్థితిని చక్కబరిచాడు. 3. దానికి కారణం అవిశ్వాసులు అసత్యాన్ని అనుసరించటమే. విశ్వాసులు ఈ విధంగా తమ ప్రభువు వద్దనుండి వచ్చిన సత్యాన్ని అనుసరించుటయే. అల్లాహ్, ప్రజలకు తమ నిజమైన స్థానం ఏమిటో తెలియజేస్తాడు. 4. కనుక మీరు ఈ అవిశ్వాసులతో తలపడినపుడు, వారి మెడలను ఖండించటమే మీరు చేయవలసిన మొదటి పని. చివరకు మీరు వారిని పూర్తిగా అణచివేసిన తరువాత, ఖైదీలను గట్టిగా బంధించండి. ఆ తరువాత. వారికి మేలైనా చేయండి లేదా వారినుండి పరిహారం (సొమ్ము) తీసుకొని వదలివేయండి. యుద్ధంలో తన అయుధాలు క్రింద పడవేసే వరకు ఇది మీరు చేయవలసిన పని. అల్లాహ్ తలచుకుంటే స్వయంగా ఆయనే వారిని ఎదుర్కొనేవాడు. అయితే మిమ్మల్ని ఒకరి ద్వారా మరొకరిని పరీక్షించటానికి ఇలా చేసాడు. అల్లాహ్ తన మార్గంలో చంపబడిన వారి కర్మలను ఎంతమాత్రం వ్యర్థం చేయడు. 5. ఆయన వారికి మార్గం చూపుతాడు, వారి స్థితిని చక్కబరుస్తాడు. 6. తాను వారికి తెలియజేసిన స్వర్గంలో వారిని ప్రవేశింపజేస్తాడు. 7. విశ్వాసులారా! మీరు అల్లాహ్‌కు సహాయం చేస్తే, ఆయన మీకు సహాయం చేస్తాడు, మీ పాదాలకు నిలకడ ప్రసాదిస్తాడు. 8. అవిశ్వాసుల విషయానికి వస్తే, వారికి వినాశం తప్పదు. అల్లాహ్ వారి కర్మలను మార్గం తప్పించాడు. 9. ఎందుకుంటే వారు అల్లాహ్ అవతరింపజేసిన దానిని అంగీకరించలేదు. కనుక అల్లాహ్ వారి కర్మలను వ్యర్థంచేసాడు. 10. వారికి పూర్వం గతించిన ప్రజల పర్యవసానం ఎలా జరిగిందో చూసేందుకు వారు భూమిపై సంచరించలేదా? అల్లాహ్ వారిని సమూలంగా తుడిచిపెట్టాడు. ఇటువంటి ఫలితాలే ఈ అవిశ్వాసులకు వ్రాసిపెట్టబడిఉన్నాయి. 11. ఎందుకంటే, విశ్వాసులకు రక్షకుడూ, సహాయకుడూ అల్లాహ్‌యే. అయితే అవిశ్వాసులకు సహాయకుడూ, రక్షకుడూ అనేవాడు ఎవ్వడూ లేడు. 12. విశ్వసించి, సత్కార్యాలు చేసే వారిని అల్లాహ్, క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింపజేస్తాడు. అవిశ్వాసులు కేవలం కొన్నాళ్ళ ప్రాపంచిక జీవితంలోని సౌఖ్యాలను అనుభవిస్తున్నారు. పశువులు మాదిరిగా తింటున్నారు, త్రాగుతున్నారు. వారి అంతిమ నివాసం నరకం. 13. ఓ ప్రవక్తా! నిన్ను బహిష్కరించిన నగరం కంటే ఎంతో శక్తివంతమైన నగరాలు ఎన్నో గతించిపోయాయి. మేము వాటిని ఎవ్వరూ

కాపాడలేనంతగా సర్వనాశనం చేశాము. 14. తన ప్రభువు తరపునుండి ఒక స్పష్టమైన సన్మార్గం పొందినవాడు, తమ దుష్కార్యాలు మనోహరమైనవిగా కనిపించేలా చేయబడి, తమ కోరికలకు దాసులైన వారి మాదిరిగా ఎలా కాగలుగుతాడు? 15. భయభక్తులు కలవారికి వాగ్దానం చేయబడిన స్వర్గం యొక్క వైభవం ఇలా ఉంది, అందులో నిర్మలమైన నీటి కాలువలు ప్రవహిస్తూ ఉంటాయి, ఏ మాత్రమూ మారని రుచిగల పాలకాలువలు ప్రవహిస్తూ ఉంటాయి, సేవించే వారికీ మధురంగా ఉండే మద్యపు కాలువలు ప్రవహిస్తూ ఉంటాయి, స్వచ్ఛమైన తేనె కాలువలు ప్రవహిస్తూ ఉంటాయి, అందులో వారికొరకు అన్ని రకాల పండ్లు ఉంటాయి. ఇంకా వారి ప్రభువు తరపునుండి క్షమాభిక్షకూడ. (ఇలాంటి వ్యక్తి) నరకంలో శాశ్వతంగా ఉండిపోయే వారి మాదిరిగా పేగులను సైతం కోసివేసేటటువంటి సల సల కాగే నీరు ఇవ్వబడే వారి మాదిరిగా కాగలడా? 16. వారిలో నీ మాటలను చెవియొగ్గి వినేవారు కొందరు ఉన్నారు. అయితే నీ దగ్గర నుండి వెళ్లిపోయిన తరువాత, జ్ఞానభాగ్యం ప్రసాదించబడిన వారిని, ఇంతకు ముందు అతను అన్నది ఏమిటి? అని అడుగుతారు హృదయాలపై అల్లాహ్ ముద్రవేసిన వారు వీరే. వారు తమ కోరికలకు దాసులై పోయినవారు. 17. ఇక మార్గం పొందినవారు అల్లాహ్ వారికి ఇంకా ఎక్కువగా మార్గం చూపుతాడు, వారికి వారి వంతు భయభక్తులను ప్రసాదిస్తాడు. 18. ఇప్పుడు వారు ప్రళయం కొరకే ఎదురుచూస్తున్నారా? అది అకస్మాత్తుగా వారి మీదకు విరుచుకు పడాలని? దాని సూచనలైతే వచ్చేశాయి. స్వయంగా అదే వచ్చినప్పుడు, ఇక వారికి హితోపదేశం స్వీకరించే అవకాశం ఎక్కడ మిగిలి ఉంటుంది. 19 – కనుక ఓ ప్రవక్తా! బాగా తెలుసుకో, అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడైనవాడు ఎవ్వడూ లేడు అని. నీ పొరపాట్లకు క్షమాభిక్ష పెట్టుమని అని వేడుకో, విశ్వాసులైన స్త్రీ పురుషుల పొరపాట్లకు కూడ. అల్లాహ్ నీ కార్యకలాపాలను కూడ ఎరుగును, నీ విశ్రాంతి మందిరాన్ని కూడా ఎరుగును.

مِّن رَّبِّهِۦ كَمَن زُيِّنَ لَهُۥ سُوٓءُ عَمَلِهِۦ وَٱتَّبَعُوٓا۟ أَهْوَآءَهُم (14)
مَّثَلُ ٱلْجَنَّةِ ٱلَّتِى وُعِدَ ٱلْمُتَّقُونَ ۖ فِيهَآ أَنْهَٰرٌ مِّن
مَّآءٍ غَيْرِ ءَاسِنٍ وَأَنْهَٰرٌ مِّن لَّبَنٍ لَّمْ يَتَغَيَّرْ طَعْمُهُۥ
وَأَنْهَٰرٌ مِّنْ خَمْرٍ لَّذَّةٍ لِّلشَّٰرِبِينَ وَأَنْهَٰرٌ مِّنْ
عَسَلٍ مُّصَفًّى ۖ وَلَهُمْ فِيهَا مِن كُلِّ ٱلثَّمَرَٰتِ
وَمَغْفِرَةٌ مِّن رَّبِّهِمْ ۖ كَمَنْ هُوَ خَٰلِدٌ فِى ٱلنَّارِ وَ
سُقُوا۟ مَآءً حَمِيمًا فَقَطَّعَ أَمْعَآءَهُمْ (15) وَمِنْهُم مَّن
يَسْتَمِعُ إِلَيْكَ ۖ حَتَّىٰٓ إِذَا خَرَجُوا۟ مِنْ عِندِكَ قَالُوا۟
لِلَّذِينَ أُوتُوا۟ ٱلْعِلْمَ مَاذَا قَالَ ءَانِفًا ۚ أُو۟لَٰٓئِكَ
ٱلَّذِينَ طَبَعَ ٱللَّهُ عَلَىٰ قُلُوبِهِمْ وَٱتَّبَعُوٓا۟ أَهْوَآءَهُمْ (16)
وَٱلَّذِينَ ٱهْتَدَوْا۟ زَادَهُمْ هُدًى وَءَاتَىٰهُمْ تَقْوَىٰهُمْ (17)
فَهَلْ يَنظُرُونَ إِلَّا ٱلسَّاعَةَ أَن تَأْتِيَهُم بَغْتَةً ۖ
فَقَدْ جَآءَ أَشْرَاطُهَا ۚ فَأَنَّىٰ لَهُمْ إِذَا جَآءَتْهُمْ
ذِكْرَىٰهُمْ (18) فَٱعْلَمْ أَنَّهُۥ لَآ إِلَٰهَ إِلَّا ٱللَّهُ وَٱسْتَغْفِرْ
لِذَنۢبِكَ وَلِلْمُؤْمِنِينَ وَٱلْمُؤْمِنَٰتِ ۗ وَٱللَّهُ يَعْلَمُ
مُتَقَلَّبَكُمْ وَمَثْوَىٰكُمْ (19) وَيَقُولُ ٱلَّذِينَ ءَامَنُوا۟ لَوْلَا
نُزِّلَتْ سُورَةٌ ۖ فَإِذَآ أُنزِلَتْ سُورَةٌ مُّحْكَمَةٌ
وَذُكِرَ فِيهَا ٱلْقِتَالُ ۙ رَأَيْتَ ٱلَّذِينَ فِى قُلُوبِهِم
مَّرَضٌ يَنظُرُونَ إِلَيْكَ نَظَرَ ٱلْمَغْشِىِّ عَلَيْهِ مِنَ

<u>వాక్యాల సంబంధం :–</u> అవిశ్వాసుల కుట్రలన్నీ విఫలమవుతాయని ఎందుకంటే సత్యం వచ్చినా దాన్ని వారు అనుసరించలేదు అయితే విశ్వాసులు సత్యాన్ని అనుసరించారు. ముహమ్మద్(స) ను విశ్వసించారు. వారికి అంతులేని ప్రతిఫలం లభిస్తుంది. అని పేర్కొనడం జరిగింది. ఒక వేళ అవిశ్వాసులతో యుద్ధం తప్పని సరి అయితే ఎంత మాత్రం భయానికి గురికారాదని, అల్లాహ్ మీకు తప్పకుండా సహాయం చేస్తాడని ధైర్యం చెప్పడం జరిగింది చివరగా కపటా

కారులను గురించిపేర్కొనడం జరిగింది. వీరు ప్రవక్త ప్రవచనాలను వింటారు కాని, ఆచరించరు. నిర్మలమైన మనస్సుతో విశ్వసించరు కాపట్యాన్ని కలిగి ఉన్నారు. అని తెలియ పర్చబడింది.

**1-19 వాక్యాల వ్యాఖ్యానం :-**

హిజ్రత్ తర్వాత ఒక ముస్లిముల ప్రాంతం ఉనికిలోనికి వచ్చింది అప్పుడు ధర్మపోరాటానికి ఆదేశాలు అవతరించబడ్డాయి. అదేవిధంగా ధర్మపోరాటానికి అనుమతి కూడా లభించింది.

అబ్దుల్లాహ్ బిన్ అబీ అవ్ఫాఉల్లేఖన :- ప్రవక్త(స) ఇలా ప్రవచించారు. ప్రజలారా! యుద్ధానికి ఉరకలు వేయకండి క్షేమాన్ని కోరండి. ఒకవేళ యుద్ధం అని వార్యమే అయితే నిలకడగా ఉండండి. ఎందుకంటే స్వర్గం కరవాలాల నీడలో ఉన్నది. (బుఖారీ ముస్లిమ్) (తైసీరుల్‌ఖుర్‌ఆన్)

అదేవిధంగా విశ్వాసుల అపరాధాలు, అవిశ్వాసుల సత్కార్యాలు కర్మలపత్రం నుండి చెరిపివేయడం జరుగుతుంది ఎందుకంటే విశ్వాసుల వద్ద విశ్వాసం ఉంది అవిశ్వాసుల వద్ద విశ్వాసం లేదు.

**అమరత్వం ప్రత్యేకత :-** యుద్ధంలో విశ్వాసులు కూడా చనిపోతారు దైవమార్గంలో ప్రాణాలకు తెగించి పోరాడుతారు. ఇటువంటి వారికి గొప్ప ప్రతిఫలం ఉంది. ప్రవక్త (స) ఇలా ప్రవచించారు :- అమర వీరునికి 6 ప్రత్యేకతలు ఉన్నాయి. 1) అతని మొదటి రక్తపు బిందువు ద్వారా అతని పాపాలన్నీ చెరిపి వేయబడతాయి స్వర్గంలోని అతని నివాసం చూపించబడుతుంది. అందమైన కళ్ళు గల కన్యలతో వివాహం చేయబడుతుంది. సురక్షితంగా ప్రశాంతంగా ఉంటాడు. అతన్ని విశ్వాసం ద్వారా అలంకరించ బడుతుంది సత్కార్యాలు చేసినవారు స్వర్గంలో ప్రవేశిస్తారు. స్వర్గనివాసులు స్వర్గంలోని తమ నివాసాల్ని గుర్తిస్తారు. పుణ్యాత్ములు స్వర్గ నరకాలమధ్య ఒకచోట ఆపివేయబడతారు. పరస్పర అత్యాచారాల ప్రతీకారం తీర్చుకోబడుతుంది. ఆ తరువాత వారికి స్వర్గ ప్రవేశ అనుమతి లభిస్తుంది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

అల్లాహ్(త) అవిశ్వాసులకు చీవాట్లు పెట్టటం జరిగింది చుట్టు ప్రక్కల గతించిన జాతుల ద్వారా గుణపాఠం నేర్చుకోమని హితబోధ చేయడం జరిగింది. ప్రాచీన జాతులను దైవప్రవక్తలను తిరస్కరించటంవల్ల వారినీ, వారి పట్టణాలనూ ఎత్తిపడేయటం జరిగింది అల్లాహ్(త) విశ్వాసులకు గొప్పసాఫల్యం శుభవార్త తెలియ జేసాడు. అల్లాహ్(త) విశ్వాసులకు ఎప్పుడు అండగా నిలుస్తాడు. గవిశ్వాసులకు ఎవరూ అండగా నిలువరు. అవిశ్వాసులు పరలోకాన్ని మరచి, ప్రాపంచిక మనోవాం ఛల్లోమనివాగ్నమయి ఉన్నారు. అందువల్ల మరణానంతరం వారి నివాసం నరకమే అవుతుంది. ఆతరువాత మేము నిన్ను విశ్వకారుణ్యమూర్తిగా పంపినందువల్ల వారిని హతమార్చటంలో ఆలస్యం చేస్తున్నాము. ఏవిధంగా విశ్వాసుల్లో, అవిశ్వాసుల్లో, విగ్రహారాధకుల్లో, బహుదైవా రాధకుల్లో తేడా ఉండో అలాగే వారి పరలోక స్థానాల్లో కూడా తేడా ఉంది దైవభీతిపరులకు స్వర్గంలో ప్రవేశింపజేయడం జరుగుతుంది. అందులో నీటినదులు, పాలనదులు, తేనెనదులు ఇంకా అనేక నదులు పారుతూ ఉంటాయి ఇవన్నీ ఎంతో రుచికరమైనవిగా ఉంటాయి ప్రవక్త(స) ప్రకారం స్వర్గంలో వీటిసముద్రాలు ఉంటాయి. విశ్వాసులపై అల్లాహ్ మరో ఉపకారం ఏమిటంటే వారి చిన్న పెద్ద పాపాలన్ని క్షమించివేస్తాడు. ప్రవక్త(స) సహచరులకు ధార్మికవిషయాలు బోధించేటప్పుడు కపటాకారులు కూడాపాల్గొనే వారు. శ్రద్ధగా వింటున్నట్లు నటించేవారు బయటికి రాగానే ప్రవక్త(స) సహచరులను పరిహసిస్తూ ఆయన ఏమి బోధించారు మాకేం అర్థం కాలేదు. అని ఎగతాళి చేసేవారు. ఎందుకంటే వీరు కపటాకారులని, వీరి హృదయాలపై అల్లాహ్ ముద్రవేసాడని, మంచి విషయాలు వీరి హృదయాల్లో ప్రవేశించవని, వీరు తమ మనోకాంక్షలను అను సరిస్తున్నారని అందువల్లే విశ్వసించడానికి బదులు తిరస్కరిస్తున్నారని అల్లాహ్ ఆదేశించాడు.

వారి ధిక్కారం ఎంతగా పెరిగిపోయిందంటే వారు తీర్పుదినాన్ని చూచే దృఢనిశ్చయంతో ఉన్నారు. ఒక ఉల్లేఖనలో ప్రవక్త(స) నాదైవదౌత్యం, తీర్పు దినం చాలా దగ్గరగా, ఉన్నాయి. నేను తీర్పుదినానికి చాలా దగ్గరగా పంపబడ్డాను. అని అన్నారు అనేక హదీసుల్లో ప్రవక్త(స) తీర్పుదినం సూచనలను గురించి ప్రవచించారు. కొన్ని బహిర్గతమయ్యాయి. కొన్ని బహిర్గతం కాలేదు. వాక్యం చివర పరలోకం సంభవించినపుడు తాము చేసిన అకృత్యాలను గుర్తుచేసుకొని అవిశ్వాసులు విచారిస్తారని, విలపిస్తారని అప్పుడు వారికి ఎటువంటి లాభము కలుగదని, ఎందుకంటే అప్పటికి ఆచరణావ్యవధి అంతమయి ఉంటుందని, ప్రతిఫలం పొందే సమయం ప్రారంభమయి ఉంటుందని పేర్కొనబడింది. (తైసీరుర్రహ్మాన్)

ప్రవక్త(స) ఎల్లప్పుడూ అల్లాహ్‌ను క్షమాపణ కోరేవారు. ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ అల్లాహ్‌ను క్షమాపణ కోరుతూ ఉండాలి. ఎందుకంటే పశ్చాత్తాపం, క్షమాపణ కోరటం, పాపాలకు దూరంగా ఉండటం వల్లనే మనం సాఫల్యం పొందగలం. ప్రవక్త (స) "ప్రజలారా! అల్లాహ్‌ను క్షమాపణ కోరుతూ ఉండండి, నేను రోజుకు 70 సార్లు క్షమాపణ కోరుతూ ఉంటాను". అని హితబోధచేసారు. (ఇబ్నెకసీర్)

## 20 – 38 వాక్యాల అనువాదం :-

20. విశ్వాసులు (యుద్ధ ఆదేశాలు గల) సూరా ఏదైనా ఎందుకు అవతరించదు అని అంటూ ఉండేవారు. కాని యుద్ధ ప్రస్తావన గల ఒక నిర్దిష్టమైన సూరా అవతరింపజేయబడినప్పుడు తమ హృదయాలలో రోగంగల వారు, మరణం ఆవహించిన వారి మాదిరిగా నీ వైపు చూడటాన్ని నీవు గమనిస్తావు. వారి వైఖరి ఎంతో శోచనీయం. 21. విధేయతను పాటిస్తామనే వారి వాగ్దానమూ, మంచి మంచి మాటలూ (నోటి పలుకులే) కాని స్పష్టమైన ఆజ్ఞ ఇవ్వ బడినప్పుడు, వారు తాము అల్లాహ్‌కు చేసిన ప్రమాణాన్ని నెరవేర్చటంలో తమ నిజాయితీని నిరూపించుకుని ఉంటే, అది వారికే శ్రేయస్కరమైనదిగా ఉండేది. 22. ఇక మీ నుండి ఇంతకంటే ఏమి ఆశించవచ్చు; ఒకవేళ మీరు విముఖులైపోతే, భూమిపై మళ్లీ కల్లోలాన్ని రేకెత్తిస్తారు, పరస్పరం గొంతుకు కోసుకుంటారు. 23. అల్లాహ్ శపించిన వారూ, అంధులుగానూ, బధిరులుగానూ, చేసిన వారూ వీరే. 24. వారు ఖురాన్‌ను గురించి ఆలోచించలేదా? లేక వారి హృదయాలకు తాళాలు పడి ఉన్నాయా? 25. యథార్థమేమిటంటే, మార్గదర్శకత్వం వారికి తెలిసిన తరువాత కూడ దానికి విముఖులైన వారికి షైతాను ఈ వైఖరిని అవలంబించడం సులభతరం చేశాడు లేనిపోని ఆశల పరంపరను వారి కొరకు పెంచివేశాడు. 26. అందుకే వారు అల్లాహ్ అవతరింపజేసిన ధర్మాన్ని ద్వేషించే వారితో కొన్ని విషయాలలో మేము మిమ్మల్ని అనుసరిస్తాము అని అన్నారు. అల్లాహ్ వారి ఈ రహస్యాలోచనలను బాగా

الْمَوْتِ ۚ فَأَوْلَىٰ لَهُمْ ﴿٢٠﴾ طَاعَةٌ وَقَوْلٌ مَّعْرُوفٌ ۚ
فَإِذَا عَزَمَ الْأَمْرُ فَلَوْ صَدَقُوا اللَّهَ لَكَانَ خَيْرًا
لَّهُمْ ﴿٢١﴾ فَهَلْ عَسَيْتُمْ إِن تَوَلَّيْتُمْ أَن تُفْسِدُوا فِي
الْأَرْضِ وَتُقَطِّعُوا أَرْحَامَكُمْ ﴿٢٢﴾ أُولَٰئِكَ الَّذِينَ
لَعَنَهُمُ اللَّهُ فَأَصَمَّهُمْ وَأَعْمَىٰ أَبْصَارَهُمْ ﴿٢٣﴾ أَفَلَا
يَتَدَبَّرُونَ الْقُرْآنَ أَمْ عَلَىٰ قُلُوبٍ أَقْفَالُهَا ﴿٢٤﴾ إِنَّ
الَّذِينَ ارْتَدُّوا عَلَىٰ أَدْبَارِهِم مِّن بَعْدِ مَا تَبَيَّنَ
لَهُمُ الْهُدَى ۙ الشَّيْطَانُ سَوَّلَ لَهُمْ وَأَمْلَىٰ لَهُمْ ﴿٢٥﴾
ذَٰلِكَ بِأَنَّهُمْ قَالُوا لِلَّذِينَ كَرِهُوا مَا نَزَّلَ اللَّهُ
سَنُطِيعُكُمْ فِي بَعْضِ الْأَمْرِ ۖ وَاللَّهُ يَعْلَمُ إِسْرَارَهُمْ ﴿٢٦﴾
فَكَيْفَ إِذَا تَوَفَّتْهُمُ الْمَلَائِكَةُ يَضْرِبُونَ وُجُوهَهُمْ

ఎరుగును. 27. దైవ దూతలు వారి ఆత్మలను వశపరచుకునేటప్పుడు, వారి ముఖాలపై, వీపులపై కొడుతూ వారిని తీసుకు వెళ్లేటప్పుడు, వారి పరిస్థితి ఎలా ఉంటుంది? 28. ఇలా ఎందుకు జరుగుతుందంటే, వారు అల్లాహ్‌కు ఆగ్రహం కలిగించే విధానాన్ని అనుసరించారు, ఆయన ప్రసన్నుడయ్యే మార్గాన్ని అవలంబించటానికి ఇష్టపడలేదు. ఈ కారణంగానే ఆయన వారి కర్మలన్నింటినీ వృథాచేశాడు. 29. హృదయాలలో వ్యాధి ఉన్నవారు, తమ మనస్సు లలోని కల్మషాన్ని అల్లాహ్ బయట పెట్టడని అనుకుంటున్నారా? 30. మేము తలచుకుంటే వారిని నీకు చూపిస్తాము, వారి ముఖాలనుబట్టి నీవు వారిని గుర్తిస్తావు. అసలు వారు మాట్లాడే తీరునుబట్టే నీవు వారిని గురించి తెలుసుకుంటావు. అల్లాహ్ మీ అందరి కర్మలను గురించి బాగా ఎరుగును. 31. మేము మిమ్మల్ని తప్పకుండా పరీక్షిస్తాము, తద్వారా మీ స్థితిని నిర్ణయిస్తాము. మీలో అల్లాహ్ మార్గంలో గట్టిగా కృషిచేసేవారు ఎవరో, స్థిరత్వంగలవారు ఎవరో చూస్తాము. 32. రుజుమార్గం ఏదో స్పష్టంగా తెలిసినప్పటికీ, సత్యాన్ని తిరస్కరించి, అల్లాహ్ మార్గం నుండి నిరోధిస్తూ, ప్రవక్తతో వివాదానికిదిగిన వారు నిజానికి అల్లాహ్‌కు ఏ మాత్రం నష్టం కలిగించలేరు. పైగా అల్లాహ్‌యే వారు చేసిన పనులన్నింటినీ నిష్ఫలం చేస్తాడు. 33. ఓవిశ్వాసులారా! మీరు అల్లాహ్‌కు విధేయత చూపండి, మీ పనులను వృథా చేసుకోకండి. 34. అవిశ్వాసానికి పాల్పడే వారినీ, దైవమార్గం వైపునకు పోకుండా నిరోధించే వారినీ, మృత్యువు వచ్చేవరకు సత్య తిరస్కారస్థితిపై స్థిరంగా ఉండేవారిని అల్లాహ్ ఎంతమాత్రం క్షమించడు. 35. కనుక మీరు అధైర్యపడకండి, రాజీపడటానికి వారిని పిలవకండి. మీరే ఆధిక్యం పొందేవారు. అల్లాహ్ మీకు తోడుగా ఉన్నాడు. ఆయన మీ కర్మలను నిరర్థకంచేయడు. 36. ఈ ప్రాపంచిక జీవితం ఒక ఆట మాత్రమే. ఒక వినోదం మాత్రమే. మీరు విశ్వసించి, భయభక్తుల వైఖరిని అవలంబిస్తే, అల్లాహ్ మీకు మీ ప్రతిఫలాన్ని ఇస్తాడు. ఆయన మీనుండి మీ ధనాన్ని అడుగడు. 37. ఒకవేళ ఆయన మీనుండి మీ ధనాన్ని అడిగితే, మీ ధనం మొత్తాన్ని కోరితే, మీరు పిసినారితనం చూపుతారు. ఆయన మీ దోషాన్ని వెలికితీస్తాడు. 38. చూడండి! అల్లాహ్ మార్గంలో ధనం ఖర్చు పెట్టండి అని మీకు పిలుపు ఇవ్వ బడుతోంది. దాని విషయంలో మీలో కొందరు పిసినారితనంతో వ్యవహరిస్తారు. కాని

وَاَدْبَارَهُمْ ﴿٢٧﴾ ذٰلِكَ بِاَنَّهُمُ اتَّبَعُوْا مَآ اَسْخَطَ
اللّٰهَ وَكَرِهُوْا رِضْوَانَهٗ فَاَحْبَطَ اَعْمَالَهُمْ ﴿٢٨﴾ اَمْ
حَسِبَ الَّذِيْنَ فِيْ قُلُوْبِهِمْ مَّرَضٌ اَنْ لَّنْ يُّخْرِجَ
اللّٰهُ اَضْغَانَهُمْ ﴿٢٩﴾ وَلَوْ نَشَآءُ لَاَرَيْنٰكَهُمْ فَلَعَرَفْتَهُمْ
بِسِيْمٰهُمْ ؕ وَلَتَعْرِفَنَّهُمْ فِيْ لَحْنِ الْقَوْلِ ؕ وَاللّٰهُ يَعْلَمُ
اَعْمَالَكُمْ ﴿٣٠﴾ وَلَنَبْلُوَنَّكُمْ حَتّٰى نَعْلَمَ الْمُجٰهِدِيْنَ
مِنْكُمْ وَالصّٰبِرِيْنَ ۙ وَنَبْلُوَاۡ اَخْبَارَكُمْ ﴿٣١﴾ اِنَّ
الَّذِيْنَ كَفَرُوْا وَصَدُّوْا عَنْ سَبِيْلِ اللّٰهِ وَشَآقُّوا
الرَّسُوْلَ مِنْۢ بَعْدِ مَا تَبَيَّنَ لَهُمُ الْهُدٰى ۙ لَنْ
يَّضُرُّوا اللّٰهَ شَيْـًٔا ؕ وَسَيُحْبِطُ اَعْمَالَهُمْ ﴿٣٢﴾ يٰۤاَيُّهَا
الَّذِيْنَ اٰمَنُوْۤا اَطِيْعُوا اللّٰهَ وَاَطِيْعُوا الرَّسُوْلَ وَلَا
تُبْطِلُوْۤا اَعْمَالَكُمْ ﴿٣٣﴾ اِنَّ الَّذِيْنَ كَفَرُوْا وَصَدُّوْا
عَنْ سَبِيْلِ اللّٰهِ ثُمَّ مَاتُوْا وَهُمْ كُفَّارٌ فَلَنْ يَّغْفِرَ
اللّٰهُ لَهُمْ ﴿٣٤﴾ فَلَا تَهِنُوْا وَتَدْعُوْۤا اِلَى السَّلْمِ ۖۗ وَاَنْتُمُ
الْاَعْلَوْنَ ۖۗ وَاللّٰهُ مَعَكُمْ وَلَنْ يَّتِرَكُمْ اَعْمَالَكُمْ ﴿٣٥﴾
اِنَّمَا الْحَيٰوةُ الدُّنْيَا لَعِبٌ وَّلَهْوٌ ؕ وَاِنْ تُؤْمِنُوْا وَ
تَتَّقُوْا يُؤْتِكُمْ اُجُوْرَكُمْ وَلَا يَسْـَٔلْكُمْ اَمْوَالَكُمْ ﴿٣٦﴾
اِنْ يَّسْـَٔلْكُمُوْهَا فَيُحْفِكُمْ تَبْخَلُوْا وَيُخْرِجْ اَضْغَانَكُمْ ﴿٣٧﴾
هٰۤاَنْتُمْ هٰۤؤُلَآءِ تُدْعَوْنَ لِتُنْفِقُوْا فِيْ سَبِيْلِ
اللّٰهِ ۚ فَمِنْكُمْ مَّنْ يَّبْخَلُ ۚ وَمَنْ يَّبْخَلْ فَاِنَّمَا
يَبْخَلُ عَنْ نَّفْسِهٖ ؕ وَاللّٰهُ الْغَنِيُّ وَاَنْتُمُ الْفُقَرَآءُ ۚ

وَإِن تَتَوَلَّوْا يَسْتَبْدِلْ قَوْمًا غَيْرَكُمْ ثُمَّ لَا يَكُونُوا أَمْثَالَكُم ﴿٣٨﴾

పిసినారితనం చూపేవ్యక్తి నిజానికి తనపట్లతానే పిసినారి తనం చూపుతాడు. చూపుతున్నాడు. అల్లాహ్ అయితే ఎంతో సంపన్నుడు, మీరే ఆయనపై ఆధారపడి ఉన్నవారు. ఒకవేళ మీరు విముఖులైతే, అల్లాహ్ మీ స్థానంలో మరో జాతిని తీసుకు వస్తాడు. వారు మీ వంటి వారై ఉండరు.

<u>వాక్యాల సంబంధం :-</u> ఈ వాక్యాల్లో కపటాకారులను గురించి పేర్కొనడం జరిగింది. వారివి ఉట్టి నోటిమాటలే. వారి హృదయాల్లో భయం చోటు చేసుకొని ఉంది ఒకవేళ ముస్లిములకు అవిశ్వాసులకు యుద్ధమే సంభవిస్తే వీరుతోక ముడుచుకొని పారిపోతారు. అల్లాహ్ తలచుకుంటే కపటాకారుల కాపట్యాన్ని బహిర్గతం చేసివేయగలడు. కాని అల్లాహ్(త) వారికి గడువు ఇస్తున్నాడు. చివర్లో అల్లాహ్ (త) ముస్లిములకు, కపటాకారులకు హెచ్చరిస్తూ దైవప్రవక్తకు విధేయత చూపమని ఆదేశించాడు.

<u>20-38 వాక్యాల వ్యాఖ్యానం :-</u> కొందరు ధర్మయుద్ధం అంటే కలవరపడతారు. ముస్లిములు ధర్మయుద్ధం పట్ల ధృడనిశ్చయంతో ఉండేవారు. కాని దాని ఆదేశాలు వచ్చినంతనే నిర్ణయం మార్చుకున్నారు. (నిసా 4-77)ని చూడండి. విశ్వాసులు ధర్మయుద్ధ ఆదేశాలు ఎందుకు రాలేదని ఎదురు చూసేవారు. అయితే మరి కొందరు అవిరాగానే మార్చకు గురయ్యేవారిలా చూస్తూ శత్రువుల తో పోరాడటానికి వెనుకడుగువేసే వారు. పిరికి తనాన్ని ప్రదర్శించే వారు. (తైసీరుర్రహ్మాన్)

ధర్మయుద్ధంలో పాల్గొనటమే ఉత్తమం దైవాదేశాలను పాటిస్తూ ధర్మయుద్ధంలో పాల్గొంటే అది దైవ విధేయత అవుతుంది. ప్రజలు ఖుర్ఆన్‌ను పరిశీలించాలి. అల్లాహ్(త) ప్రజలను ఖుర్ఆన్‌ను పరికించమని, పరిశీలించమని, ఆలోచించ మని ప్రోత్సహిస్తున్నాడు దాన్ని ఎంతమాత్రం తిరస్కరించరాదని హెచ్చరిస్తున్నాడు. కొందరు విశ్వాసభాగ్యం కలిగినప్పటికీ ఇస్లాంను త్యజించి అవిశ్వాసాన్ని అనుసరించి ఉంటే షైతాన్ వారిని మోసం చేసాడు, ఇదే సత్కార్యం అని నమ్మించాడు అయితే అది వాస్తవం కాదు. దైవదూతలు అవిశ్వాసులను కొడుతూ, తన్నుతూ ఆత్మలను తీస్తుంటారు (అన్ఫాల్ 8-50) ని చూడండి. మేము ఏమిచేస్తున్నామో ఎవరికీ తెలియదని, కపటకారులు భావిస్తున్నారు. కాని అల్లాహ్(త) వారి వాస్తవాన్ని విశ్వాసులముందు బహిర్గతం చేస్తాడు. అందరూ వారిని గుర్తిస్తారు. చివరికి వారి గురించే అల్లాహ్(త) సూరహ్ బరాఅల్త్ ను అవతరింప జేసాడు. ఇందులో వారి కాపట్యాన్ని బట్టబయలు చేయడం జరిగింది.

30 - ఒకవేళ మీరు కోరితే వారి ముఖాలను చూపించగలం వారిని మీరు గుర్తించగలరు. కాని అల్లాహ్(త) అలాచేయలేదు. వారి అపరాధాలను కప్పివేసాడు. అయితే అల్లాహ్ సత్యాసత్యాలను వెలికితీయిగల సమర్ధుడు. ప్రాపంచిక జీవితం చాలా హీనమైనది, స్వల్పమైనది స్థిరత్వం లేనిది, ఇహలోక జీవితం వినోదం వంటిది. పిల్లలు మట్టిఇల్లు కట్టి ఆడుకుంటారు ఆట అయిపోగానే దాన్ని పడవేస్తారు. అయితే మానవుడు ప్రాపంచిక సౌకర్యాల ద్వారా దైవ ప్రీతిని కాంక్షించాలి. ఎందుకంటే ఆ పరిశుద్ధ ఫలితమే పరలోకంలో పనికి వస్తుంది. అందువల్లే మీరు విశ్వసించి సత్కార్యాలు చేస్తూ పాపకార్యాలకు దూరంగా ఉంటూ జీవితం గడిపితే తీర్పు దినంనాడు మీకు పూర్తి ప్రతిఫలం లభిస్తుందని ఆదేశించటం జరిగింది అల్లాహ్(త) మిమ్మల్ని మీ ధనం కోరటంలేదు, దైవభితి కోరుతున్నాడు, ఆయన అక్కరలేని వాడు మీ దగ్గర ఉన్నది ఆయన ధనమే మీరు దాన ధర్మాలు చేస్తున్న ధనం కూడా ఆయనకు చేరడు. అది పేదలకు, అక్కర గలవారికి చేరుతుంది అయితే దాని పుణ్యం తీర్పుదినంనాడు మీకు లభిస్తుంది. ఈ వాక్యంలో పిసినారి తనాన్ని గురించి ప్రస్తావించటం జరిగింది దైవమార్గంలో ఖర్చుచేయమని ఆదేశించినపుడు

మీలో కొందరు పిసినారి తనాన్ని ప్రదర్శిస్తారు. భారంగా భావిస్తారు వాస్తవంగా వారు తమ పట్లే పిసినారితనాన్ని ప్రదర్శిస్తున్నారు అల్లాహ్ అక్కరలేని వాడు, మానవులు అక్కరగలవారు. ఒక వేళ మీరు అల్లాహ్ ఆదేశాలను నిరాకరిస్తే ఆయన మీ స్థానంలో మరొక జాతిని సృష్టిస్తాడు. వారు మీలా కాకుండా అల్లాహ్‌కు విధేయులై ఉంటారు. (ఇబ్నెకసీర్)

## సూరహాతుల్ ఫతహ పరిచయం

సూరహ్ ముహమ్మద్ సూరహ్ ఫతహ్‌కి ముందు ఉంది. ఇందులోని 35వ వాక్యంలో విశ్వాసులతో "ఒక వేళ మీరు పిరికి తనం, అలసత్వం, బలహీనత ప్రదర్శించకుండా ఉంటే మీరే విజయం సాధిస్తారు. మీ శత్రువులే అవమానం పాలౌతారు. అని వాగ్దానం చేయబడింది. ఇప్పుడు సూరహ్ ఫతహ్‌లో ఆ వాగ్దానాన్ని నెరవేర్చడం జరిగింది. ఈ ఒప్పందం ముస్లిముల బలహీనతలా కన పడేది. కాని ఇందులోనే ముస్లిముల సాఫల్యం, విజయం దాగి ఉంది. ఈ సూరహ్‌లో విజయం ప్రాప్తమవుతుందని, మక్కా జయించబడుతుందని భవిష్యవాణి పలకబడింది.

### 1 - 17 వాక్యాల అనువాదం :-

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

1. ఓ ప్రవక్తా! మేము నీకు స్పష్టమైన విజయాన్ని ప్రసాదించాము, అల్లాహ్ నీ పూర్వపు పొరపాట్లను, భావికాలపు పొరపాట్లను మన్నించాలని, నీపై తన అనుగ్రహాన్ని పూర్తి చేయాలని, నీకు రుజుమార్గం చూపాలని, నీకు గొప్ప సహాయం చేయాలని. 4. ఆయనే విశ్వాసుల హృదయాలపై శాంతిని అవతరింపజేశాడు, తమ విశ్వాసానికి వారు అదనంగా మరొక విశ్వాసాన్ని కలుపుకోవాలని, భూమ్యాకాశాలల్లోని సైన్యాలన్నీ అల్లాహ్ అధినంలోనే ఉన్నాయి. ఆయన మహాజ్ఞాని మరియు మహావివేకి. 5. విశ్వాసులైన పురుషులూ, స్త్రీలూ శాశ్వతంగా ఉండేటందుకు ఆయన వారిని క్రింద కాలువలు ప్రవహించే ఉద్యానవనాలలో ప్రవేశించపజేయాలని; వారి పాపాలను వారి నుండి దూరం చేయాలని - అల్లాహ్ దృష్టిలో ఇదే ఘన విజయం - 6. అల్లాహ్ విషయంలో కుశంకలు గల కపటులైన పురుషులను, స్త్రీలను మరియు బహుదైవారాధకులైన పురుషులను, స్త్రీలను శిక్షించాలని. చెడుల వలయంలోకి స్వయంగా వారే వచ్చిపడ్డారు. అల్లాహ్ ఆగ్రహం వారిపై పడింది, ఆయన వారిని శపించాడు, వారికై నరకాన్ని సిద్ధం చేశాడు. అది మహాచెడ్డ నివాసం. 7. భూమ్యాకాశాలలోని సైన్యాలు అన్నీ అల్లాహ్ అధినంలోనే ఉన్నాయి. ఆయన శక్తివంతుడు, వివేకవంతుడూను. 8. ఓప్రవక్తా! మేము నిన్ను సాక్షిగాను, శుభ వార్త అందజేసేవానిగానూ, హెచ్చరిక చేసేవానిగానూ చేసి పంపాము. 9. ఎందుకంటే, మీరు అల్లాహ్‌నూ, ఆయన ప్రవక్తనూ విశ్వసించాలని, (ప్రవక్తకు) సహకరించాలని,

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

إِنَّا فَتَحْنَا لَكَ فَتْحًا مُّبِينًا ۝ لِّيَغْفِرَ لَكَ اللَّهُ مَا
تَقَدَّمَ مِن ذَنۢبِكَ وَمَا تَأَخَّرَ وَيُتِمَّ نِعْمَتَهُۥ عَلَيْكَ
وَيَهْدِيَكَ صِرَٰطًا مُّسْتَقِيمًا ۝ وَيَنصُرَكَ اللَّهُ
نَصْرًا عَزِيزًا ۝ هُوَ الَّذِىٓ أَنزَلَ السَّكِينَةَ فِى قُلُوبِ
الْمُؤْمِنِينَ لِيَزْدَادُوٓا إِيمَٰنًا مَّعَ إِيمَٰنِهِمْ ۗ وَلِلَّهِ
جُنُودُ السَّمَٰوَٰتِ وَالْأَرْضِ ۚ وَكَانَ اللَّهُ عَلِيمًا
حَكِيمًا ۝ لِّيُدْخِلَ الْمُؤْمِنِينَ وَالْمُؤْمِنَٰتِ جَنَّٰتٍ
تَجْرِى مِن تَحْتِهَا الْأَنْهَٰرُ خَٰلِدِينَ فِيهَا وَيُكَفِّرَ
عَنْهُمْ سَيِّـَٔاتِهِمْ ۚ وَكَانَ ذَٰلِكَ عِندَ اللَّهِ فَوْزًا
عَظِيمًا ۝ وَيُعَذِّبَ الْمُنَٰفِقِينَ وَالْمُنَٰفِقَٰتِ وَ
الْمُشْرِكِينَ وَالْمُشْرِكَٰتِ الظَّآنِّينَ بِاللَّهِ ظَنَّ
السَّوْءِ ۚ عَلَيْهِمْ دَآئِرَةُ السَّوْءِ ۖ وَغَضِبَ اللَّهُ
عَلَيْهِمْ وَلَعَنَهُمْ وَأَعَدَّ لَهُمْ جَهَنَّمَ ۖ وَسَآءَتْ
مَصِيرًا ۝ وَلِلَّهِ جُنُودُ السَّمَٰوَٰتِ وَالْأَرْضِ ۚ
وَكَانَ اللَّهُ عَزِيزًا حَكِيمًا ۝ إِنَّآ أَرْسَلْنَٰكَ
شَٰهِدًا وَمُبَشِّرًا وَنَذِيرًا ۝ لِّتُؤْمِنُوا بِاللَّهِ وَ
رَسُولِهِۦ وَتُعَزِّرُوهُ وَتُوَقِّرُوهُ ۚ وَتُسَبِّحُوهُ بُكْرَةً
وَأَصِيلًا ۝ إِنَّ الَّذِينَ يُبَايِعُونَكَ إِنَّمَا يُبَايِعُونَ
اللَّهَ يَدُ اللَّهِ فَوْقَ أَيْدِيهِمْ ۚ فَمَن نَّكَثَ

అతనిని గౌరవించాలని; ఉదయం, సాయంత్రం అల్లాహ్‌ను స్తుతించాలని. 10 – ఓ ప్రవక్తా! నీతో విధేయతా ప్రమాణం చేసినవారు నిజానికి అల్లాహ్‌తో విధేయతా ప్రమాణం చేశారు. వారి హస్తాలపై అల్లాహ్ హస్తం ఉన్నది. ఇప్పుడిక ఎవడు ఈ ప్రమాణాన్ని భంగపరుస్తాడో, అతడి ప్రమాణభంగం వల్ల కలిగే కీడు స్వయంగా అతన్నే చుట్టుకుంటుంది. ఎవడు తాను అల్లాహ్‌తో చేసిన ప్రమాణానికి కట్టుబడి ఉంటాడో, అతనికి అల్లాహ్ త్వరలోనే గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు. 11. ఓ ప్రవక్తా! గ్రామీణులలో వెనుక ఉండి పోయిన వారు ఇప్పుడు నీ వద్దకు వచ్చి తప్పకుండా ఇలా అంటారు, మా ఆస్తిపాస్తులూ, మా ఆలుబిడ్డలను గురించిన చింత మాకు తీరిక లేకుండా చేశాయి. మీరు మాకై క్షమాభిక్ష కొరకు ప్రార్థించండి. వారు తమ మనస్సులలో లేని విషయాలను తమ నోటితో అంటారు. వారితో ఇలా అను, మంచిది, అలాగైతే, అల్లాహ్ మీకు ఏదైనా నష్టాన్ని కలుగజేయదలిస్తే లేదా ఏదైనా లాభాన్ని చేకూర్చదలిస్తే, అల్లాహ్ యొక్క ఈ నిర్ణయాన్ని అడ్డుకునే అధికారం ఎవరికైనా కాస్తయినా ఉందా? మీ కర్మలను గురించి అల్లాహ్‌కే బాగా తెలుసు. 12. కాని, ప్రవక్త మరియు విశ్వాసులు తమ ఇంటి వారి వద్దకు తిరిగి రానేరారు అని మీరు భావించారు. ఈ ఆలోచన మీ మనస్సులకు బాగా నచ్చింది. మీరు చాలా చెడ్డగా అనుమానించారు, మీరు చాలా చెడ్డ అంతర్యం కలవారు. 13- అల్లాహ్‌నూ, ఆయన ప్రవక్తనూ విశ్వసించని అవిశ్వాసుల కొరకు మేము భగ భగమండే అగ్నిని సిద్ధపరచి ఉంచాము. 14. భూమ్యాకాశాల సామ్రాజ్యాధిపత్యానికి యజమాని అల్లాహ్‌యే. ఆయన తాను కోరిన వారిని క్షమిస్తాడు, తానుకోరిన వారిని శిక్షిస్తాడు. ఆయన క్షమించేవాడు, కరుణించేవాడూను. 15. నీవు విజయధనాన్ని పొందటానికి వెళ్లినప్పుడు, వెనుక ఉండిపోయినవారు నీతో, మమ్మల్ని కూడా మీ వెంట రానీయండి అని తప్పకుండా అంటారు. వారు అల్లాహ్ ఆదేశాన్ని మార్చగోరుతున్నారు. వారికి స్పష్టంగా ఇలా చెప్పు, మీరు మాతో రావటానికి ఎంతమాత్రం వీలులేదు. అల్లాహ్ ఈ విషయాన్ని ముందే సూచించాడు. వారు, అది కాదు, మీరు మేమంటే అసూయపడుతున్నారు అని అంటారు. కాని వారు సరియైన మాటను చాలా

فَإِنَّمَا يَنكُثُ عَلَىٰ نَفْسِهِ ۖ وَمَنْ أَوْفَىٰ بِمَا عَاهَدَ
عَلَيْهُ اللَّهَ فَسَيُؤْتِيهِ أَجْرًا عَظِيمًا ﴿١٠﴾ سَيَقُولُ
لَكَ الْمُخَلَّفُونَ مِنَ الْأَعْرَابِ شَغَلَتْنَا أَمْوَالُنَا
وَأَهْلُونَا فَاسْتَغْفِرْ لَنَا ۚ يَقُولُونَ بِأَلْسِنَتِهِم
مَّا لَيْسَ فِي قُلُوبِهِمْ ۚ قُلْ فَمَن يَمْلِكُ لَكُم
مِّنَ اللَّهِ شَيْئًا إِنْ أَرَادَ بِكُمْ ضَرًّا أَوْ أَرَادَ
بِكُمْ نَفْعًا ۚ بَلْ كَانَ اللَّهُ بِمَا تَعْمَلُونَ خَبِيرًا ﴿١١﴾
بَلْ ظَنَنتُمْ أَن لَّن يَنقَلِبَ الرَّسُولُ وَالْمُؤْمِنُونَ
إِلَىٰ أَهْلِيهِمْ أَبَدًا وَزُيِّنَ ذَٰلِكَ فِي قُلُوبِكُمْ
وَظَنَنتُمْ ظَنَّ السَّوْءِ وَكُنتُمْ قَوْمًا بُورًا ﴿١٢﴾
وَمَن لَّمْ يُؤْمِن بِاللَّهِ وَرَسُولِهِ فَإِنَّا أَعْتَدْنَا
لِلْكَافِرِينَ سَعِيرًا ﴿١٣﴾ وَلِلَّهِ مُلْكُ السَّمَاوَاتِ وَالْأَرْضِ ۚ
يَغْفِرُ لِمَن يَشَاءُ وَيُعَذِّبُ مَن يَشَاءُ ۚ وَكَانَ اللَّهُ
غَفُورًا رَّحِيمًا ﴿١٤﴾ سَيَقُولُ الْمُخَلَّفُونَ إِذَا انطَلَقْتُمْ
إِلَىٰ مَغَانِمَ لِتَأْخُذُوهَا ذَرُونَا نَتَّبِعْكُمْ ۖ
يُرِيدُونَ أَن يُبَدِّلُوا كَلَامَ اللَّهِ ۚ قُل لَّن تَتَّبِعُونَا
كَذَٰلِكُمْ قَالَ اللَّهُ مِن قَبْلُ ۖ فَسَيَقُولُونَ بَلْ
تَحْسُدُونَنَا ۚ بَلْ كَانُوا لَا يَفْقَهُونَ إِلَّا قَلِيلًا ﴿١٥﴾
قُل لِّلْمُخَلَّفِينَ مِنَ الْأَعْرَابِ سَتُدْعَوْنَ إِلَىٰ
قَوْمٍ أُولِي بَأْسٍ شَدِيدٍ تُقَاتِلُونَهُمْ أَوْ يُسْلِمُونَ ۖ
فَإِن تُطِيعُوا يُؤْتِكُمُ اللَّهُ أَجْرًا حَسَنًا ۖ وَإِن
تَتَوَلَّوْا كَمَا تَوَلَّيْتُم مِّن قَبْلُ يُعَذِّبْكُمْ عَذَابًا

తక్కువగానే అర్థం చేసుకుంటారు. 16. వెనుక ఉండిపోయిన ఈ గ్రామీణ అరబ్బులతో ఇలా అను, త్వరలోనే, ఎంతో బలాఢ్యులైన ప్రజలతో పోరాడేందుకు మిమ్మల్ని పిలవటం జరుగుతుంది. మీరు వారితో యుద్ధం చేయవలసి ఉంటుంది లేదా వారు లొంగిపోతారు. అప్పుడు మీరు జిహాద్ అజ్ఞను శిరసావహిస్తే, అల్లాహ్ మీకు మంచి ప్రతిపలం ప్రసాదిస్తాడు. ఒకవేళ మీరు పూర్వం విముఖులైనట్లు మళ్లీ విముఖులైతే, అల్లాహ్ మీకు అత్యంత బాధాకరమైన శిక్ష విధిస్తాడు. 17. అయితే అంధుడూ, కుంటివాడూ, వ్యాధిగస్తుడూ జిహా మొదలగువారిపై ఎలాంటి దోషమూ లేదు. అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ విధేయత చూసేవానిని అల్లాహ్ క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింపజేస్తాడు. విముఖుడయ్యే వానికి ఆయన వ్యధాభరితమైన శిక్షకు గురిచేస్తాడు.

اَلِيْمًا (16) لَيْسَ عَلَى الْاَعْمٰى حَرَجٌ وَّلَا عَلَى الْاَعْرَجِ
حَرَجٌ وَّلَا عَلَى الْمَرِيْضِ حَرَجٌ ؕ وَمَنْ يُّطِعِ اللّٰهَ
وَرَسُوْلَهٗ يُدْخِلْهُ جَنّٰتٍ تَجْرِىْ مِنْ تَحْتِهَا
الْاَنْهٰرُ ۚ وَمَنْ يَّتَوَلَّ يُعَذِّبْهُ عَذَابًا اَلِيْمًا (17)
لَقَدْ رَضِىَ اللّٰهُ عَنِ الْمُؤْمِنِيْنَ اِذْ يُبَايِعُوْنَكَ
تَحْتَ الشَّجَرَةِ فَعَلِمَ مَا فِىْ قُلُوْبِهِمْ فَاَنْزَلَ

<u>వాక్యాల సంబంధం :-</u> ఈ వాక్యాల్లో హుదైబియహ్ ఒప్పందాన్ని ఘనవిజయంగా పేర్కొనడం జరిగింది అంతే కాక అతి త్వరలో మక్కా జయించబడుతుందని, విశ్వాసులకు, దైవభక్తులకు వారి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుందని, వారి విశ్వాసం అధికం అవుతుందని పేర్కొనడం జరిగింది. ఆ తరువాత ఓ ప్రవక్తా! నిన్ను సాక్షిగా, శుభవార్త ఇచ్చేవానిగా హెచ్చరించేవానిగా పంపడం జరిగింది. ప్రజలు నిన్ను విశ్వసించాలి, నిన్ను సహకరించాలి, ప్రవక్త చేతిపై వాగ్దానం చేసిన వారు అసలు అల్లాహ్ చేతిపై వాగ్దానం చేసారు. వారికి గొప్ప ప్రతిఫలం లభిస్తుంది వెనుక ఉండి పోయిన కపటాకారుల గురించి కూడా పేర్కొనడం జరిగింది.

<u>1-17 వాక్యాల వ్యాఖ్యానం :-</u> జీ ఖఅదహ్ 6న ప్రవక్త(స) హుదైబియహ్ నుండి మదీన తిరిగి వస్తున్నప్పుడు ఈ వాక్యం అవతరించిందని, అవిశ్వాసులు ప్రవక్త(స)ను ఉమ్‌రహ్ చేయకుండా కాబతుల్లాహ్ వరకు వెళ్ళకుండా వారించారని చివరికి ఒప్పందం కుదిరిందని, ఈ సంవత్సరం మదీనా తిరిగి వెళ్ళిపోవాలని, వచ్చేసంవత్సరం ఉమ్‌రహ్ చేయగలరని ఒప్పందం కుదిరింది ఆతరువాత ప్రవక్త(స), ఆయన అనుచరులు అక్కడే ఖుర్బానీ చేసి తలలు గీయించుకొని మదీనా తిరిగి వచ్చారు. ఈ సూరాలో అల్లాహ్(త) హుదైబియహ్ ఒప్పందాన్ని ఘనవిజయంగా పేర్కొన్నాడు ఈ ఒప్పందం వల్ల ఈ క్రింది ఫలితాలు వెలువడ్డాయి. 1. ఈ ఒప్పందంవల్ల ప్రవక్త(స)ను అవిశ్వాసులు ఇస్లామీయ నాయకులుగా అంగీకరించారు. 2. దీనివల్ల అవిశ్వాసులు ఇతర జాతులకు ఉన్నట్లు ముస్లిములకు కూడా కాబతుల్లాహ్‌ను సందర్శించే హక్కు ఉందని అంగీకరించారు. 3. 10 సంవత్సరాల వరకు ఇరు పక్షాల మధ్య యుద్ధం జరగదని ఒప్పందం కుదిరింది. దీనివల్ల ముస్లిములకు ఇస్లాం ప్రచారం కొనసాగించే మంచి అవకాశం చేజిక్కింది. దీని ఫలితంగా ముస్లిముల సంఖ్య పెరిగింది మక్కా జయించబడినప్పటికి ముస్లిముల సంఖ్య చాలా ఆధిక మయ్యింది. ముస్లిం యుద్ధ వీరుల సంఖ్య 10 వేలకు చేరుకుంది. 4. ఒప్పందంవల్ల ముస్లిములందరూ నిశ్చింతగా, క్షేమంగా ఉంటూ బలం పుంజుకున్నారు. మదీనా ముస్లిముల రాజధానిగా మారింది. 5. అవిశ్వాసుల నుండి నిర్భయంగా ఉండి ముస్లిములు వేరే వైపు సందేశ ప్రచారం చేసారు. ఫలితంగా యూదుల కోట ఖైబర్ ముస్లిముల వశమైంది. క్రమంగా ఫదక్, వాదిల్ ఖురా, తబూక్ మొదలైన యూదుల పట్టణాలు ముస్లిముల అధీనంలోనికి వచ్చాయి.

హుదైబియహ్ ఒప్పందం వల్ల ఎనలేని లాభాలు చేకూరాయి.

1. అల్లాహ్(త) ప్రవక్త(స) యొక్క ముందు, వెనుకటి అపరాధాలన్ని మన్నించాడు. 2. రిజ్వాన్ వాగ్దానం సహచరులకు గొప్ప అనుగ్రహంగా రూపొందింది. 3. ఖుర్బానీ పశువులు తమస్థానానికి చేరుకున్నాయి. 4. రూమ్ వారికి విజయం వరించింది. ఈ కారణంగా ముస్లిముల్లో ఆనందోత్సవాలు ఉప్పొంగాయి. ఒప్పందం నియమాల కారణంగా ప్రవక్త(స)కు క్రమశిక్షణతో మెలగ వలసివచ్చింది. కాని వాటి వల్ల ముస్లిములకు అనేక లాభాలు చేకూరాయి ప్రజలు తండోపతండాలుగా ఇస్లాం స్వీకరించారు ఇవన్నీ క్రమశిక్షణ వల్లే జరిగాయి. ఈ విధంగా సత్యమార్గ సందేశం ప్రజలకు వరకు చేరింది.

ఓ ప్రవక్తా! మేము నిన్ను ఏకదైవారాధన గురించి సాక్ష్యం ఇచ్చే వానిగా పంపాము అల్లాహ్ ఒక్కడే అని, ఎటువంటిలో పాలు లేని వాడని, పరిపూర్ణుడని ప్రవక్త(స) అందరి ముందు సాక్ష్యం ఇచ్చారు పాపాత్ములను హెచ్చరించారు. పుణ్యాత్ములకు శుభవార్తలు అందించారు. బైఅతే రిజ్వాన్ ద్వారా అల్లాహ్(త) విశ్వాసుల పట్ల సంతోషం వ్యక్తం చేసాడు. ఎందుకంటే వారు అల్లాహ్‌తో వాగ్దానం చేసారు, వాగ్దానం చేసిన వారందరికీ గొప్ప ప్రతిఫలం లభిస్తుందని, స్వర్గ ప్రవేశం లభిస్తుందని అల్లాహ్(త) వాగ్దానం చేసాడు. (తైసీరుర్రహ్మాన్)

అంతే కాక కపటాకారులకు ప్రవక్త(స) మీపట్ల తృప్తిచెందటం ఉన్నందువల్ల మీకేమీలాభం చేకూరదని, ప్రవక్త(స) క్షమాపణ కోరటం మీకు ఏమాత్రం లాభం చేకూర్చదని, అల్లాహ్ మీ చేష్టలన్నిటిన్ని ఎరుగునని, తప్పకుండా మిమ్మల్ని శిక్షిస్తాడని హెచ్చరించబడింది.

14. భూమ్యాకాశాల్లో అధికారమంతా ఆయనకే చెందుతుంది ఆయన తన ఇష్ట ప్రకారం పరిపాలిస్తాడు తాను కోరిన వారిని శిక్షస్తాడు తాను కోరిన వారిని క్షమిస్తాడు ప్రవక్త(స) వెంట వెళ్ళకుండా ఉన్న వారు ఇప్పడైనా అల్లాహ్‌ను క్షమాపణ కోరితే, అల్లాహ్ క్షమిస్తాడు ఎందుకంటే ఆయన అందరికంటే గొప్పకరుణామయుడు. (ఇబ్నెకసీర్)

ప్రవక్త(స) ద్వారా మీరు రాకూడదని, ఎందుకంటే మేము "మదీనా రాకముందే ఆయుద్ధ ధనం హుదైబియహ్‌లో పాల్గొన్న వారికే పంచిపెట్టటం జరుగుతుందని తెలియ పర్చాడు. అదివిని కపటాకారులు ముస్లిములతో మీరు మాపట్ల ఈర్ష్యగా వ్యవహరిస్తున్నారని, అందుకే మమ్మల్ని వద్దంటున్నారని, ఇది అల్లాహ్ ఆదేశం కాదని ఆరోపించసాగారు.

వాక్యం చివరలో వారు అజ్ఞానులని, వారికి ఏమాత్రం బుద్ధి లేదని, వారు తమ కాపట్యాన్ని దాస్తున్నారని. తెలియపరిచాడు. అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ విధేయిత చూపితే స్వర్గం లభిస్తుందని, ఇంతకు ముందులా వ్యవహరిస్తే కఠిన శిక్షకు గురవుతారని, అయితే ఈ హెచ్చరిక నుండి అంగవైకల్యం గలవారిని మినహాయించాడు. వీరు యుద్ధంలో పాల్గోన్నక్కరలేదు. అని పేర్కొనడం జరిగింది. (తైసీరుర్రహ్మాన్)

**18 - 29 వాక్యాల అనువాదం :-**

18. విశ్వాసులు వృక్షంక్రింద నీతో విధేయతా ప్రమాణం చేస్తున్నప్పుడు, అల్లాహ్ వారిని చూసి సంతోషించాడు. వారి హృదయాల స్థితి ఆయనకు తెలుసు. కనుక ఆయన వారిపై శాంతిని అవతరింపజేశాడు, వారికి బహుమానంగా సమీప విజయాన్ని ప్రసాదించాడు; 19. అపార విజయ ధనాన్ని వారికి అనుగ్రహించాడు. దానిని వారు. త్వరలోనే పొందుతారు. అల్లాహ్ అత్యంత శక్తివంతుడు, మహా వివేకవంతుడూను. 20. అల్లాహ్ మీకు అపారమైన విజయ ధనాలను గురించి వాగ్దానం చేస్తున్నాడు. వాటిని మీరు

السَّكِيْنَةَ عَلَيْهِمْ وَاَثَابَهُمْ فَتْحًا قَرِيْبًا ﴿١٨﴾ وَّمَغَانِمَ
كَثِيْرَةً يَّاْخُذُوْنَهَا ۗ وَكَانَ اللّٰهُ عَزِيْزًا حَكِيْمًا ﴿١٩﴾
وَعَدَكُمُ اللّٰهُ مَغَانِمَ كَثِيْرَةً تَاْخُذُوْنَهَا فَعَجَّلَ
لَكُمْ هٰذِهٖ وَكَفَّ اَيْدِيَ النَّاسِ عَنْكُمْ ۚ وَلِتَكُوْنَ
اٰيَةً لِّلْمُؤْمِنِيْنَ وَيَهْدِيَكُمْ صِرَاطًا مُّسْتَقِيْمًا ﴿٢٠﴾
وَّاُخْرٰى لَمْ تَقْدِرُوْا عَلَيْهَا قَدْ اَحَاطَ اللّٰهُ بِهَا ۗ

పొందుతారు. ఆ వెంటనే ఆయన మీకు ఈ విజయాన్ని ప్రసాదించాడు, ప్రజల చేతులు మీ పైకి లేవకుండా నిరోధించాడు, ఇది విశ్వాసుల కొరకు ఒక సూచన కావాలని, అల్లాహ్ మిమ్మల్ని రుజుమార్గం వైపునకు నడపాలని. అంతే కాకుండా, 21. ఇతర విజయ ధనాలను గురించి కూడ ఆయన మీకు వాగ్దానం చేస్తున్నాడు. వాటిపై మీరు ఇంకా పట్టు సాధించలేదు. అల్లాహ్ వాటిని చుట్టుముట్టి ఉన్నాడు. అల్లాహ్‌కు ప్రతిదానిపై అధికారం ఉన్నది. 22. ఈ అవిశ్వాసులు ఈ సమయంలో మీతో యుద్ధానికి దిగి ఉన్నట్లయితే, నిశ్చయంగా వెన్ను చూపి పారిపోయేవారు. ఇక ఏ సహాయకుణ్ణి, ఏ రక్షకుణ్ణీ పొంది ఉండేవారు కాదు. 23. ఇది అల్లాహ్ సంప్రదాయం; మొదటినుండే కొనసాగుతూ ఉన్నది. మీరు అల్లాహ్ సంప్రదాయంలో ఏ మార్పునూ చూడలేరు. 24. మక్కాలోయలో వారి చేతులను మీనుండి, మీ చేతులను వారినుండి అపినవాడు అయనే. వాస్తవానికి ఆయన మీకు వారిపై ఆధిక్యం ఇచ్చాడు. మీరు చేస్తూ ఉన్నదంతా అల్లాహ్ చూస్తూ ఉంటాడు. 25. సత్యాన్ని తిరస్కరించి, మిమ్మల్ని మస్జిదె హరామ్‌కు రాకుండా నిరోధించి, ఖుర్బానీ ఒంటెలను వాటి చేరే స్థలాల దగ్గరకు చేరనీయకుండా చేసినది వారే కదా! మక్కాలో నీవు ఎరగని విశ్వాస స్త్రీ పురుషులు లేకుండా ఉన్నట్లయితే, తెలియకపోవటం వల్ల నీవు వారిని కాలరాస్తావనే ప్రమాదం, దానివల్ల నీపై అరోపణ వస్తుందనే భయం లేకపోయి ఉంటే యుద్ధాన్ని అపటం జరిగేది కాదు. అల్లాహ్ తన కారుణ్యంలోకి తాను కోరిన వారిని ప్రవేశించపజేసేటందుకు అ విశ్వాసులను తప్పకుండా మేము కఠినంగా శిక్షించి ఉండేరము. 26. ఈ అవిశ్వాసులు తమ హృదయాలలో మూఢాభిమానాన్ని పెంచుకున్నప్పుడు, అల్లాహ్ తన ప్రవక్తపై, విశ్వాసులపై శాంతిని అవతరింపజేశాడు, విశ్వాసులను భయభక్తుల మాటపై స్థిరంగా ఉంచాడు. వారే దానికి ఎక్కువ హక్కుదారులును, అర్హులూను. అల్లాహ్‌కు ప్రతి విషయం గురించి తెలుసు. 27- నిస్సందేహంగా అల్లాహ్ తన ప్రవక్తకు నిజమైన స్వప్నాన్ని చూపించాడు. అది పూర్తిగా సత్యానికి అనుగుణంగా ఉన్నది. అల్లాహ్ సంకల్పిస్తే, మీరు తప్పకుండా మస్జిదే హరామ్‌లో పూర్తి శాంతితో ప్రవేశిస్తారు. మీరు శిరోముండనం చేయించు కొంటారు, వెంట్రుకలను కత్తిరించుకుంటారు. మీకు ఏ భయమూ ఉండదు. మీకు తెలియని విషయం ఆయన కుతెలుసు కనుక ఆ స్వప్నం

وَكَانَ اللّٰهُ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرًا ﴿21﴾ وَلَوْ قٰتَلَكُمُ
الَّذِيْنَ كَفَرُوْا لَوَلَّوُا الْاَدْبَارَ ثُمَّ لَا يَجِدُوْنَ وَلِيًّا
وَّلَا نَصِيْرًا ﴿22﴾ سُنَّةَ اللّٰهِ الَّتِيْ قَدْ خَلَتْ مِنْ
قَبْلُ ۚ وَلَنْ تَجِدَ لِسُنَّةِ اللّٰهِ تَبْدِيْلًا ﴿23﴾ وَهُوَ
الَّذِيْ كَفَّ اَيْدِيَهُمْ عَنْكُمْ وَاَيْدِيَكُمْ عَنْهُمْ
بِبَطْنِ مَكَّةَ مِنْۢ بَعْدِ اَنْ اَظْفَرَكُمْ عَلَيْهِمْ ۗ
وَكَانَ اللّٰهُ بِمَا تَعْمَلُوْنَ بَصِيْرًا ﴿24﴾ هُمُ الَّذِيْنَ
كَفَرُوْا وَصَدُّوْكُمْ عَنِ الْمَسْجِدِ الْحَرَامِ وَالْهَدْيَ
مَعْكُوْفًا اَنْ يَّبْلُغَ مَحِلَّهٗ ۗ وَلَوْلَا رِجَالٌ مُّؤْمِنُوْنَ
وَنِسَآءٌ مُّؤْمِنٰتٌ لَّمْ تَعْلَمُوْهُمْ اَنْ تَطَئُوْهُمْ
فَتُصِيْبَكُمْ مِّنْهُمْ مَّعَرَّةٌ بِغَيْرِ عِلْمٍ ۚ لِيُدْخِلَ
اللّٰهُ فِيْ رَحْمَتِهٖ مَنْ يَّشَآءُ ۚ لَوْ تَزَيَّلُوْا لَعَذَّبْنَا
الَّذِيْنَ كَفَرُوْا مِنْهُمْ عَذَابًا اَلِيْمًا ﴿25﴾ اِذْ جَعَلَ
الَّذِيْنَ كَفَرُوْا فِيْ قُلُوْبِهِمُ الْحَمِيَّةَ حَمِيَّةَ
الْجَاهِلِيَّةِ فَاَنْزَلَ اللّٰهُ سَكِيْنَتَهٗ عَلٰى رَسُوْلِهٖ
وَعَلَى الْمُؤْمِنِيْنَ وَاَلْزَمَهُمْ كَلِمَةَ التَّقْوٰى وَكَانُوْٓا
اَحَقَّ بِهَا وَاَهْلَهَا ۚ وَكَانَ اللّٰهُ بِكُلِّ شَيْءٍ عَلِيْمًا ﴿26﴾
لَقَدْ صَدَقَ اللّٰهُ رَسُوْلَهُ الرُّءْيَا بِالْحَقِّ ۚ لَتَدْخُلُنَّ
الْمَسْجِدَ الْحَرَامَ اِنْ شَآءَ اللّٰهُ اٰمِنِيْنَ ۙ مُحَلِّقِيْنَ
رُءُوْسَكُمْ وَمُقَصِّرِيْنَ ۙ لَا تَخَافُوْنَ ۗ فَعَلِمَ مَا لَمْ
تَعْلَمُوْا فَجَعَلَ مِنْ دُوْنِ ذٰلِكَ فَتْحًا قَرِيْبًا ﴿27﴾

هُوَ الَّذِيْٓ اَرْسَلَ رَسُوْلَهٗ بِالْهُدٰى وَدِيْنِ الْحَقِّ
لِيُظْهِرَهٗ عَلَى الدِّيْنِ كُلِّهٖ ۭ وَكَفٰى بِاللّٰهِ شَهِيْدًا ۝
مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ ۭ وَالَّذِيْنَ مَعَهٗٓ اَشِدَّاۗءُ عَلَي
الْكُفَّارِ رُحَمَاۗءُ بَيْنَهُمْ تَرٰىهُمْ رُكَّعًا سُجَّدًا يَّبْتَغُوْنَ
فَضْلًا مِّنَ اللّٰهِ وَرِضْوَانًا ۡ سِيْمَاهُمْ فِيْ وُجُوْهِهِمْ
مِّنْ اَثَرِ السُّجُوْدِ ۭ ذٰلِكَ مَثَلُهُمْ فِي التَّوْرٰىةِ ٻ وَ
مَثَلُهُمْ فِي الْاِنْجِيْلِ ڬ كَزَرْعٍ اَخْرَجَ شَطْـَٔهٗ فَاٰزَرَهٗ
فَاسْتَغْلَظَ فَاسْتَوٰى عَلٰي سُوْقِهٖ يُعْجِبُ الزُّرَّاعَ
لِيَغِيْظَ بِهِمُ الْكُفَّارَ ۭ وَعَدَ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا وَ
عَمِلُوا الصّٰلِحٰتِ مِنْهُمْ مَّغْفِرَةً وَّاَجْرًا عَظِيْمًا ۝

నిజం కాకముందే ఆయనకు ఈ సమీ పవిజయాన్ని జామమూణి మీకు ప్రసాదించాడు. 28. అల్లాహ్‌యే తన ప్రవక్తకు మార్గదర్శకత్వాన్నీ, సత్య ధర్మాన్నీ ఇచ్చి పంపాడు, అది అన్ని ధర్మాలపై ఆధిక్యం కలిగి ఉండేలా చేయటానికి. ఈ వాస్తవానికి అల్లాహ్ సాక్ష్యమే చాలు. 29. ముహమ్మద్ అల్లాహ్ ప్రవక్త. ఆయన వెంట ఉన్న వారు అవిశ్వాసుల పట్ల కఠినులు, పరస్పరం కరుణామయులు. నీవు వారిని చూసినప్పుడు, వారు రుకూ సజ్‌దాలలో, అల్లాహ్ అనుగ్రహాన్నీ, ఆయన ప్రసన్నతనూ అర్థించటంలో నిమగ్నులై ఉండటం కనిపిస్తుంది. సజ్‌దాల చిహ్నాలు వారి ముఖాలపై ఉంటాయి. ఇక ఇన్ జీల్‌లో వారు ఒక పంటపొలంతో పోల్చబడ్డారు. ఆ పొలం మొదట్లో మొలకను అంకురింపజేసింది, తరువాత దానికి బలం చేకూర్చింది, ఆ తరువాత అది లావుగా దృడం పెరిగింది, ఆ పై తన కాండం పై నిలబడింది. రైతులను అది ఆనందపరుస్తుంది, అవిశ్వాసులు వారి వృద్ధివికాసాలను చూచి అసూయపడాలని. విశ్వసించి సత్కార్యాలు చేసే ఈ వర్గం వారికి క్షమాభిక్షనూ, గొప్ప ప్రతిఫలాన్నీ ప్రసాదిస్తానని అల్లాహ్ వాగ్దానం చేసి ఉన్నాడు.

<u>వాక్యాల సంబంధం :-</u> ఈ వాక్యాల్లో రిజ్వాన్ బైఅత్‌లో పాల్గొన్న విశ్వాసులకు శుభవార్తలు ఇవ్వ బడ్డాయి. వారికి సంతోషాలు, విజయాలు, యుద్ధధనం మొదలైనవన్నీ లభిస్తాయని శుభవార్త లివ్వబడ్డాయి. చివరగా అన్ని అసత్యధర్మాలపై ఇస్లాం ఆధిక్యత పొందుతుందని పేర్కొనడం జరిగింది.

<u>18-29 వాక్యాల వ్యాఖ్యానం :-</u> హుదైబియహ్ ప్రాంతంలో ప్రవక్త(స) చేతులపై అనుచరులు చేసిన ఈ "బైఅత్‌నే" బైతెరిజ్వాన్ అంటారు. వీరందరికీ శుభవార్తలు ఇవ్వబడ్డాయి వీరిపట్ల అల్లాహ్ సంతృప్తి చెందాడు ముఖ్యంగా ఇందులో ప్రతి ఒక్కరూ ప్రాణాలకు తెగిస్తారని, ఎట్టి పరిస్థితుల్లోనూ యుద్ధమై దానం విడిచిపోరని వాగ్దానం చేసారు. అల్లాహ్(త) వారి నిర్ణయాలను, ఉద్దేశాలను తెలుసుకొని వారికి నిలకడను ధైర్యాన్ని ప్రశాంతతను ప్రసాదించాడు ఖైబర్‌ను జయించిన తర్వాత యుదధనాన్ని సహచరుల మధ్య పంచివేయడం జరిగింది. ఎందుకంటే అల్లాహ్ వద్ద వారికి ఎంత గొప్పస్థానం ఉందో తెలుసుకోవాలని తప్పకుండా అల్లాహ్(త) వారికి సహాయం చేస్తాడని, వారికి సాఫల్యం ప్రసాదిస్తాడనీ. దీనివల్ల వారి విశ్వాసము రెట్టింపు అయింది.

20. అల్లాహ్(త) అతి త్వరలో వారు పొందలేని వాటిని కూడా ప్రసాదిస్తాడు అల్లాహ్(త) అన్ని వైపులనుండి ఆప్రాంతాన్ని చుట్టు ముట్టి ఉంచాడు. ముస్లిములు యుద్ధం చేసి ఆప్రాంతాన్ని తమ అధీనంలోనికి తీసుకొని అక్కడి సంపదలన్నిటిని ఆక్రమించుకున్నారు.

అనస్(ర) ఉల్లేఖన :- హుదైబియహ్ నాడు మక్కాకు చెందిన 80మంది సాయుధులు తన్‌యీమ్ కొండవైపు నుండి వచ్చి దాడి చేసారు. హాని తలపెట్ట బోయారు, కాని వారు పట్టుబడ్డారు తరువాత ప్రవక్త(స) వారిని క్షమించి విడిచి పెట్టారు. అనేక విధాలుగా అల్లాహ్(త) ముస్లిములకు ఉపకారం చేసాడు అవిశ్వాసులచేతుల్లో నష్టపోకుండా ముస్లిములను కాపాడాడు ఒప్పందానికి మార్గం సుగమం చేసాడు వీటన్నిటివల్ల ముస్లిములకు ఎన్నోలాభాలు

చేకూరాయి. (తైసీరుర్రహ్మాన్) (ముస్లిమ్, అబూదావూద్, తిర్మిజి, నసాయి)
అజ్ఞానఆచారాలను సమర్థిస్తూ సుహైల్ ఒప్పందంపత్రంపై బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్ వ్రాయటానికి ఇష్ట పడలేదు. అల్లాహ్ ప్రవక్త అనే పదాన్ని కూడా వ్రాయిడానికి అసహ్యించుకున్నాడు దీని వల్ల ముస్లిములు బాదపడ్డారు. కాని అల్లాహ్ వారి హృదయాలను సహనం, ఓర్పులతో నింపివేసాడు, పవిత్రవచనంపై స్థిరంగా ఉంచాడు. (ఇబ్నెజరీర్)

ఈ వాక్యంలో విశ్వాసులకు శుభవార్తలు ఇవ్వబడ్డాయి ఇతరులందరిపై విజయం ప్రాప్తిస్తుందని పేర్కొనడం జరిగింది. ఎందుకంటే ఆయన మిమ్మల్ని లాభదాయకమైన జ్ఞానం, సత్కార్యాలతో పాటు పంపాడు. ధార్మికజీవిత విధానంలో ఉన్న విషయాలన్ని సత్యమైనవే. అల్లాహ్(త) ఇస్లాంను ఇతర మతాలపై ఆధిక్యత ప్రసాదిస్తాడు. మీరు అల్లాహ్ ప్రవక్త అని అల్లాహ్ సాక్ష్యం ఇస్తున్నాడు వీరు ఈనాడు కాకపోతే రేపు తప్పకుండా విశ్వసిస్తారు.

అంటే ప్రవక్త(స) నిస్సందేహంగా అల్లాహ్ ప్రవక్త ప్రవక్త దైవదౌత్య గుణాలన్ని ఇతనిలో ఉన్నాయి. ఇక్కడ ప్రవక్త(స) సహచరుల గుణాలను పేర్కొనడం జరిగింది. వీరు అవిశ్వాసుల పట్ల చాలా కఠినంగా దయ,జాలి, కరుణలతో ప్రవర్తిస్తారు వీరు ఎల్లప్పుడు అల్లాహ్ ఆరాధనలో, సజ్దాలలో ఉంటారు విశ్వాసులుకేవలం అల్లాహ్ ప్రీతి కొరకే పాటు పడతారు విశ్వాసులు మంచి గుణాలు కలిగి ఉంటారు. వినయ విధేయతలు కలిగి ఉంటారు నిర్మలమయిన మనస్సులతో కర్మలు చేస్తారు. వారిని చూచిన ప్రతి ఒక్కరినీ వారు ఆకట్టుకుంటారు. (ఇబ్నెకసీర్)

## సూరహ్ హుజరాత్ పరిచయం

సూరహ్ అల్‌హుజురాత్ మదీనాలో అవతరించింది. ఇందులో 18 వాక్యాలు, 2 రుకూలు ఉన్నాయి. ఇందులో ముస్లిములకు నియమనిబంధనలు, గౌరవమర్యాదలు బోధించబడ్డాయి. అబ్దుల్లాహ్ బిన్ జుబేర్ ఉల్లేఖన :- బనీ తమీమ్ వర్గం నుండి కొందరు ప్రవక్త(స) వద్దకు వచ్చారు. వారి నాయకునిగా ఖఅఖఅ బిన్ సయాద్‌నినియమించ వలసిందిగా అభూబకర్(ర) అన్నారు. అయితే ఉమర్(ర) అఖ్‌రఅ బిన్ హాబిస్‌ని నియమించ మని అన్నారు, దానికి అబూబకర్ నన్ను వ్యతిరేకించటమే నీఉద్దేశ్యం అని అన్నారు. దానికి ఉమర్(ర) "నాఉద్దేశ్యం అది కాదు" అని అన్నారు. ఇద్దరి మధ్య వాదోపవాదాలు ప్రారంభమయ్యాయి. అప్పడు ఈ వాక్యం అవతరించింది.

సమాజాన్ని హాని కలిగించే విషయాల నుండి దూరంగా ఉండమని ముస్లిములను హెచ్చరించటం జరిగింది. వీటి వల్ల సంబంధాలు చెడుతాయి. పరస్పరం ఎగతాళి చేయడం, చెడ్డపేర్లతో పిలవటం, అపార్థం చేసుకోవటం, ఇవన్ని పాపకార్యాలే, ఇవి సమాజాన్ని పతనా నికి గురిచేస్తాయి. అల్లాహ్(త) వీటన్నిటిని విషేదించాడు. విశ్వసించి, ఇలాంటి పనులు చేయటం మంచి పనికాదని, నిర్మలమైన మనస్సుతో అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకు విధేయత చూపాలని తరువాత అధేశించబడింది..

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تُقَدِّمُوا بَيْنَ يَدَيِ اللَّهِ
وَرَسُولِهِ وَاتَّقُوا اللَّهَ إِنَّ اللَّهَ سَمِيعٌ عَلِيمٌ ①
يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَرْفَعُوا أَصْوَاتَكُمْ فَوْقَ
صَوْتِ النَّبِيِّ وَلَا تَجْهَرُوا لَهُ بِالْقَوْلِ كَجَهْرِ
بَعْضِكُمْ لِبَعْضٍ أَنْ تَحْبَطَ أَعْمَالُكُمْ وَأَنْتُمْ
لَا تَشْعُرُونَ ② إِنَّ الَّذِينَ يَغُضُّونَ أَصْوَاتَهُمْ
عِنْدَ رَسُولِ اللَّهِ أُولَئِكَ الَّذِينَ امْتَحَنَ اللَّهُ
قُلُوبَهُمْ لِلتَّقْوَى لَهُمْ مَغْفِرَةٌ وَأَجْرٌ عَظِيمٌ ③

### 1 - 12 వాక్యాల అనువాదం :-

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

1. ఓవిశ్వాసులారా! అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ ముందు నడవకండి. అల్లాహ్‌కు భయపడండి. అల్లాహ్ సమస్తమూ వినేవాడు, సర్వమూ ఎరిగినవాడూను. 2. ఓవిశ్వాసులారా! మీ స్వరాన్ని ప్రవక్త కంఠస్వరం కంటే అధికంచేయకండి. మీరు పరస్పరం మాట్లాడుకునే విధంగా ప్రవక్తతో బిగ్గరగా మాట్లాడకండి, దానివల్ల, బహుశా మీరు చేసినదంతా మీకు తెలియకుండానే వ్యర్థమైపోవచ్చు). ఆ సంగతి మీకు తెలియకపోవచ్చు. 3. ప్రవక్త సన్నిధిలో తమ

కంఠస్వరాన్ని తగ్గించి మాట్లాడేవారి హృదయాలనే
వాస్తవానికి భయభక్తుల విషయంలో అల్లాహ్ పరీక్షించాడు.
వారికి క్షమాభిక్ష గొప్ప ప్రతిఫలం లభిస్తాయి. 4. ప్రవక్తా!
నిన్ను నీ గృహాల బయటినుండి బిగ్గిరగా పిలిచేవారిలో
అనేకులు బుద్ధిలేని వారు. 5. వారు గనక నీవు బయటకు
వచ్చే వరకు ఓర్పువహించి ఉంటే, అది వారికే
శ్రేయస్కరముగా ఉండేది. అల్లాహ్ మన్నించేవాడు,
కరుణామయుడూను. 6. ఓవిశ్వాసులారా! ఎవడైనా
దుర్మార్గుడు మీ వద్దకు ఏదైనా సమాచారాన్ని తీసుకువస్తే,
నిజానిజాలు విచారించి తెలుసుకోండి. లేకపోతే మీకు
తెలియకుండానే మీరు ఏదైనా వర్గానికి నష్టం కలిగించవచ్చు,
తరువాత చేసినదానికి పశ్చాత్తాప పడవచ్చు? అల్లాహ్ ప్రవక్త
ఉన్నాడనే విషయాన్ని బాగా గుర్తుంచుకోండి, ఒకవేళ ప్రవక్త
గనుక అనేక వ్యవహారాలలో మీ మాట విన్నట్లయితే, మీరే
స్వయంగా కష్టాలలో పడిపోతారు. కాని అల్లాహ్ మీలో
విశ్వాసం పట్ల ప్రేమను కలుగజేశాడు, దానిని మీకు
మనోరంజకమైనదిగా చేశాడు. అవిశ్వాసం, దుర్మార్గం,
అవిధేయతలపట్ల మీకు అసహ్య కలిగేలా చేశాడు. 8.
అటువంటి ప్రజలే అల్లాహ్ అనుగ్రహంవల్ల, ఆయన మ
హోపకారం వల్ల సన్మార్గగాములయ్యారు. అల్లాహ్
సర్వజ్ఞాని, మహావివేక వంతుడూను. 9. ఒకవేళ
విశ్వాసులలోని రెండు వర్గాలవారు పరస్పరం
పోట్లాడుకుంటే, వారి సమస్యను పరిష్కరించండి.
తరువాత, ఒకవేళ వారిలో ఒకవర్గం వారు రెండో వర్గం
వారిపై దౌర్జన్యం చేస్తే, దౌర్జన్యం చేసినవారు అల్లాహ్
ఆజ్ఞవైపునకు మరలేవరకు వారికి వ్యతిరేకంగా పోరాడండి.
తరువాత వారు గనక మరలివస్తే, వారి సమస్యను
పరిష్కరించండి. న్యాయం చేయండి, ఎందుకంటే అల్లాహ్
న్యాయం చేసేవారిని ప్రేమిస్తాడు. 10. విశ్వాసులు పరస్పరం
అన్నదమ్ములు. కనుక మీ సోదరుల మధ్య సంబంధాలను
సంస్కరించండి. అల్లాహ్‌కు భయపడండి, మీపై
దయచూపటం గురుతుంది.. 11 ఓవిశ్వాసులారా!
పురుషులు ఇతర పురుషులను ఎగతాలి చేయకూడదు.
వీరికంటే వారే శ్రేష్ఠులై ఉండవచ్చు. అలాగే స్త్రీలు ఇతర
స్త్రీలను ఎగతాళి చేయకూడదు. వీరికంటే వారే శ్రేష్ఠురాలై
ఉండవచ్చు. పరస్పరం ఎత్తిపొడుచుకోకండి, పరస్పరం చెడ్డ
పేర్లతో పిలుచుకోకండి. విశ్వసించిన తరువాత చెడులో
పేరు సంపాదించటం చాలా నీచమైన విషయం. ఈ వైఖరిని
మానుకోనివారే దుర్మార్గులు. 12. ఓ విశ్వాసులారా!

إِنَّ الَّذِينَ يُنَادُونَكَ مِن وَرَاءِ الْحُجُرَاتِ أَكْثَرُهُمْ
لَا يَعْقِلُونَ ۝ وَلَوْ أَنَّهُمْ صَبَرُوا حَتَّىٰ تَخْرُجَ
إِلَيْهِمْ لَكَانَ خَيْرًا لَّهُمْ ۚ وَاللَّهُ غَفُورٌ رَّحِيمٌ ۝
يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِن جَاءَكُمْ فَاسِقٌ بِنَبَإٍ
فَتَبَيَّنُوا أَن تُصِيبُوا قَوْمًا بِجَهَالَةٍ فَتُصْبِحُوا عَلَىٰ
مَا فَعَلْتُمْ نَادِمِينَ ۝ وَاعْلَمُوا أَنَّ فِيكُمْ رَسُولَ
اللَّهِ ۚ لَوْ يُطِيعُكُمْ فِي كَثِيرٍ مِّنَ الْأَمْرِ لَعَنِتُّمْ
وَلَٰكِنَّ اللَّهَ حَبَّبَ إِلَيْكُمُ الْإِيمَانَ وَزَيَّنَهُ فِي
قُلُوبِكُمْ وَكَرَّهَ إِلَيْكُمُ الْكُفْرَ وَالْفُسُوقَ وَالْعِصْيَانَ ۚ
أُولَٰئِكَ هُمُ الرَّاشِدُونَ ۝ فَضْلًا مِّنَ اللَّهِ وَ
نِعْمَةً ۚ وَاللَّهُ عَلِيمٌ حَكِيمٌ ۝ وَإِن طَائِفَتَانِ
مِنَ الْمُؤْمِنِينَ اقْتَتَلُوا فَأَصْلِحُوا بَيْنَهُمَا ۖ فَإِن
بَغَتْ إِحْدَاهُمَا عَلَى الْأُخْرَىٰ فَقَاتِلُوا الَّتِي
تَبْغِي حَتَّىٰ تَفِيءَ إِلَىٰ أَمْرِ اللَّهِ ۚ فَإِن فَاءَتْ
فَأَصْلِحُوا بَيْنَهُمَا بِالْعَدْلِ وَأَقْسِطُوا ۖ إِنَّ
اللَّهَ يُحِبُّ الْمُقْسِطِينَ ۝ إِنَّمَا الْمُؤْمِنُونَ إِخْوَةٌ
فَأَصْلِحُوا بَيْنَ أَخَوَيْكُمْ ۚ وَاتَّقُوا اللَّهَ لَعَلَّكُمْ
تُرْحَمُونَ ۝ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا يَسْخَرْ قَوْمٌ
مِّن قَوْمٍ عَسَىٰ أَن يَكُونُوا خَيْرًا مِّنْهُمْ وَلَا
نِسَاءٌ مِّن نِّسَاءٍ عَسَىٰ أَن يَكُنَّ خَيْرًا مِّنْهُنَّ ۖ
وَلَا تَلْمِزُوا أَنفُسَكُمْ وَلَا تَنَابَزُوا بِالْأَلْقَابِ ۖ
بِئْسَ الِاسْمُ الْفُسُوقُ بَعْدَ الْإِيمَانِ ۚ وَمَن
لَّمْ يَتُبْ فَأُولَٰئِكَ هُمُ الظَّالِمُونَ ۝ يَا أَيُّهَا
الَّذِينَ آمَنُوا اجْتَنِبُوا كَثِيرًا مِّنَ الظَّنِّ إِنَّ

بَعْضَ الظَّنِّ إِثْمٌ وَلَا تَجَسَّسُوا وَلَا يَغْتَب
بَّعْضُكُم بَعْضًا ۚ أَيُحِبُّ أَحَدُكُمْ أَن يَأْكُلَ لَحْمَ
أَخِيهِ مَيْتًا فَكَرِهْتُمُوهُ ۚ وَاتَّقُوا اللَّهَ ۚ إِنَّ
اللَّهَ تَوَّابٌ رَّحِيمٌ ۝

అతిగా అనుమానించటం మానివేయండి. కొన్ని అనుమానాలు పాపాలు అవుతాయి. గూఢచారులుగా వ్యవహరించకండి. మీలో ఎవరూ ఎవరినీ పరోక్షంగా నిందించరాదు. మీలో ఎవ్వరైనా మీ మృత సోదరుని మాంసం తినటానికి ఇష్టపడతారా? చూడండి, మీరే స్వయంగా దీనిని అసహ్యించుకుంటారు. అల్లాహ్‌కు భయపడండి, అల్లాహ్ అత్యధికంగా పశ్చాత్తాపాన్ని స్వీకరించేవాడు, కరుణించేవాడూను.

<u>వాక్యాల సంబంధం :-</u> ప్రారంభవాక్యాల్లో ముహమ్మద్(స) అల్లాహ్ ప్రవక్త అని సమర్థించడం జరిగింది. ఆదేశాల్లో, అభిప్రాయాల్లో ప్రవక్త(స)ను ఎవరూ అధిగమించరాదు. ప్రవక్త (స)ను అధికమించటం నిషిద్ధం అని పేర్కొనటం జరిగింది. ఈ వాక్యాల్లో ప్రవక్త(స)ను గౌరవించాలని, ఆయన పట్ల వినయ విధేయతలు చూపాలని ఆదేశించటం జరిగింది. ఆదేవిధంగా ముస్లిములు కలహించుకుంటే వారి మధ్య స్నేహ భావం, సోదరభావం జనింపజేయాలని ఆదేశించబడింది.

<u>1-12 వాక్యాల వ్యాఖ్యానం :-</u> అల్లాహ్‌కు ఆయన ప్రవక్తకు విధేయత చూపాలని, ప్రవక్త(స) అభిప్రాయంపై తన అభిప్రాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వటం ప్రవక్త (స)ను అధిగమించటమే అవుతుందని పేర్కొనడం జరిగింది. ప్రామాణిక ఆదేశాల్లో అభిప్రాయాలు, ఇష్టాఇష్టాలు చెల్లవని ఆదేశించటం జరిగింది. ప్రవక్త(స)తో మాట్లాడినప్పుడు వినయ విధేయతలతో చిన్న స్వరంతో మాట్లాడాలి. బిగ్గరగా మాట్లాడరాదు. ప్రామాణిక ఆదేశాలను అనుసరించాలి. వాటిముందు తమ అభిప్రాయాలను ఇష్టాఇష్టాలను గురించి చర్చించకూడదు 9వ హిజ్రీలో తమీమ్ వర్గం నుండి కొందరు ప్రవక్త(స) వద్దకు వచ్చారు. ఎవరినైనా నియమించమని కోరారు. ఆదేవిధంగా పరిశీలించకుండా అపరి చితుల వార్తలను నమ్మరాదని వారించ బడింది. ముందు పరిశీలించి పరికించి ఒక నిర్ణయానికి రావాలి అందినవార్త అసత్యము కాగలదు. ఎటువంటి పరిస్థితుల్లోనూ అల్లరి మూకలను అనుసరించరాదు. ఈవాక్యం వలీద్ బిన్ ఉఖ్బ గురించి అవతరించబడింది. జకాత్ ధనం గురించి అతన్ని పంపడం జరిగింది. అతన్ని ఆహ్వానించేందుకు అందరూ కలసి అతనికి ఎదురయ్యారు అతను భయపడి తిరిగి వచ్చేసారు ఈ సమస్యను పరిష్కరిస్తూ ఉండగా ఈ వాక్యం అవతరించబడింది. (ఇబ్నెజరీర్)

ప్రవక్త(స)ను గౌరవించాలని, ఆయన్నుండి ఆదేశాలను, నీతి నియమాలను విధులను, బాధ్యతలను నేర్చుకోవాలని, అతనికి మీ సమస్యల పట్లమీకంటే ఎక్కువ జ్ఞానం కలదని అల్లాహ్ వద్ద మీ అభిప్రాయాల కంటే ఆయన అభిప్రాయాలకే ప్రాముఖ్యత ఉందని పేర్కొనడం జరిగింది (అహ్‌జాబ్ - 33ని చూడండి) ఇస్లాం కనబడుతుంది. ఈమాన్‌కనబడదు. అని అంటూ మూడుసార్లు గుండెవైపు సైగచేస్తూ "దైవభీతిఇక్కడ ఉంది. అల్లాహ్(త) మీకు మహాపా పకార్యాల నుండి దూరంగా ఉంచాడు ఇంకా మీలో సత్కార్యాల పట్ల సంతోషం చెడుకార్యాలపట్ల అసహ్యం కలిగిన వాడే విశ్వాసి, మీకు ప్రసాదించబడిన ఈ సన్మార్గం దేవుని అనుగ్రహం, ఎవరు సన్మార్గానికి అర్హులో అల్లాహ్‌కు బాగా తెలుసు ఆయన ప్రతి పనిలో ఏదో ఒక వివేకం దాగి ఉంటుంది". అని హితబోధచేసారు. (ఇబ్నెకసీర్)

తరువాత వాక్యంలో అల్లాహ్(త) కొన్ని విషయాల నుండి నిషేధించాడు. వీటివల్ల ముస్లిముల మధ్య విభేదాలు, తగాదాలు యుద్ధాలు ఏర్పడతాయి. మీరు పరస్పరం ఎగతాళి చేయరాదని హీనంగా భావించరాదని, వారు మీకంటే ఉన్నతులు కావచ్చునని ఇతరుల లోపాలను ఎంచరాదని, వీటికి పాల్పడి పశ్చాత్తాపం చెందని వారే దుర్మార్గులని వీరు, దైవశిక్షకు గురవుతారని పేర్కొనడం జరిగింది. (తైసీరుర్రహ్మాన్)

**13 – 18 వాక్యాల అనువాదం :-**

13. ఓ మానవులారా! మేము మిమ్మల్ని ఒకే పురుషునినుండి, ఒకే స్త్రీ నుండి సృష్టించాము. తరువాత మీరు పరసస్పరం పరిచయం చేసుకునేందుకు మిమ్మల్ని జాతులుగానూ, తెగలు గానూ చేశాము వాస్తవానికి మీలో అందరికంటే అధికంగా భయభక్తులు కలవాడే అల్లాహ్ దృష్టిలో ఎక్కువ గౌరవపాత్రుడు. నిశ్చయంగా అల్లాహ్ సర్వజ్ఞానం కలవాడు, సకల విషయాలూ తెలిసినవాడూను. 14 ఈ గ్రామీణ అరబ్బులు, మేము నిశ్వసించాము అని అంటారు. వారితో ఇలా అను. మీరు విశ్వసించలేదు. మేము లొంగిపోయావు అని అనండి విశ్వాసం ఇంకా మీ హృదయాలలోకి ప్రవేశించలేదు. మీరు గనక అల్లాహ్ పట్ల విధేయతనూ, ఆయన ప్రవక్త పట్ల విధేయుతనూ పాటిస్తే, ఆయన మీ కర్మల ప్రతి ఫలాన్నీ ఏమాత్రం తగ్గించడు. నిశ్చయంగా అల్లాహ్ అత్యధికంగా మన్నించేవాడు మరియు కరుణించే వాడూను. 15. అసలు అల్లాహ్‌నూ, ఆయన ప్రవక్తనూ విశ్వసించి, ఇక ఎలాంటి అనుమానానికీ గురికాకుండా, తమ ప్రాణాలతో, తన ధనసంపదలతో అల్లాహ్ మార్గంలో పోరాడేవారే అసలైన విశ్వాసులు. వారే సత్యసంధులు. 16. ఓ ప్రవక్తా! వారితో ఇలా అను, మీరు అల్లాహ్‌కు మీ ధర్మ స్వీకరణ గురించి తెలియజేస్తున్నారా? వాస్తవానికి అల్లాహ్, భూమిలోనూ, ఆకాశాలలోనూ ఉన్న ప్రతి వస్తువునూ ఎరుగును. ఆయనకు ప్రతి వస్తువును గురించిన జ్ఞానం ఉన్నది. 17. వారు ఇస్లామ్ స్వీకరించి తామేదో మీకు మేలు చేసినట్లు అనుకుంటున్నారు. వారితో ఇలా అను, ఇస్లామ్‌కు సంబంధించిన మేలును నా మీద మోపకండి. అల్లాహ్ మీకు విశ్వాసానికి సంబంధించిన మార్గం చూపి, ఆయనే మీకు ఉపకారం చేశాడు – మీరు గనక. నిజాయితీపరులే అయితే. 18. అల్లాహ్‌కు భూమిలోనూ, ఆకాశాలలోనూ దాగి ఉన్న ప్రతి వస్తువును గురించీ తెలుసు. మీరు చేసేదంతా ఆయన దృష్టిలో ఉన్నది.

يٰۤاَيُّهَا النَّاسُ اِنَّا خَلَقْنٰكُمْ
مِّنْ ذَكَرٍ وَّاُنْثٰى وَجَعَلْنٰكُمْ شُعُوْبًا وَّ قَبَآئِلَ
لِتَعَارَفُوْا ؕ اِنَّ اَكْرَمَكُمْ عِنْدَ اللّٰهِ اَتْقٰٮكُمْ ؕ
اِنَّ اللّٰهَ عَلِيْمٌ خَبِيْرٌ ﴿۱۳﴾ قَالَتِ الْاَعْرَابُ اٰمَنَّا ؕ
قُلْ لَّمْ تُؤْمِنُوْا وَلٰـكِنْ قُوْلُوْۤا اَسْلَمْنَا وَلَمَّا
يَدْخُلِ الْاِيْمَانُ فِىْ قُلُوْبِكُمْ ؕ وَاِنْ تُطِيْعُوا
اللّٰهَ وَرَسُوْلَهٗ لَا يَلِتْكُمْ مِّنْ اَعْمَالِكُمْ شَيْـئًا ؕ
اِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿۱۴﴾ اِنَّمَا الْمُؤْمِنُوْنَ الَّذِيْنَ
اٰمَنُوْا بِاللّٰهِ وَرَسُوْلِهٖ ثُمَّ لَمْ يَرْتَابُوْا وَجٰهَدُوْا
بِاَمْوَالِهِمْ وَاَنْفُسِهِمْ فِىْ سَبِيْلِ اللّٰهِ ؕ اُولٰٓـئِكَ
هُمُ الصّٰدِقُوْنَ ﴿۱۵﴾ قُلْ اَتُعَلِّمُوْنَ اللّٰهَ بِدِيْنِكُمْ ؕ
وَاللّٰهُ يَعْلَمُ مَا فِى السَّمٰوٰتِ وَمَا فِى الْاَرْضِ ؕ
وَاللّٰهُ بِكُلِّ شَىْءٍ عَلِيْمٌ ﴿۱۶﴾ يَمُنُّوْنَ عَلَيْكَ
اَنْ اَسْلَمُوْا ؕ قُلْ لَّا تَمُنُّوْا عَلَىَّ اِسْلَامَكُمْ ۚ
بَلِ اللّٰهُ يَمُنُّ عَلَيْكُمْ اَنْ هَدٰٮكُمْ لِلْاِيْمَانِ
اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ﴿۱۷﴾ اِنَّ اللّٰهَ يَعْلَمُ
غَيْبَ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَاللّٰهُ بَصِيْرٌۢ بِمَا
تَعْمَلُوْنَ ﴿۱۸﴾

**వాక్యాల సంబంధం :-** ఈ వాక్యాల్లో సమాజానికి హాని కలిగించేవాటికి దూరంగా ఉండమని బోధించబడింది. పరస్పరం అవమానానికి గురి చేయరాదు. ఎగతాళి చేయరాదు. అపార్థం చేసుకోరాదు. వీటికి దూరంగా ఉంటే సమాజంలో వివాదాలు, పోట్లాటలు తలెత్తవని పేర్కొనడం జరిగింది. ఆతరువాత మేము మిమ్మల్ని ఒక జంట ద్వారా సృష్టించామని, వివిధ జాతులుగా, వర్గాలుగా కుటుంబాలుగా విభజించామని అయితే మీలో అధిక దైవభీతి గలవాడే అల్లాహ్ వద్ద ఉన్నతుడని స్పష్టపరచబడింది.

**13–18 వాక్యాల వ్యాఖ్యానం :-** మానవులందరూ ఆదమ్ హవ్వాల సంతానమే అని తెలియ పర్చటం జరిగింది అందవల్ల మానవులందరూ సమానులే. అయితే దైవభీతిగల వారే అల్లాహ్ వద్ద ఉన్నతులు అని విశదీకరించటం

జరిగింది. అల్లాహ్(త) మానవులను వర్గాలుగా, జాతులుగా, తెగలుగా విభజించింది. పరస్పరం అహంకారంగా ప్రవర్తించటానికి కాదు. అహంకారానికి ఎటువంటి సాధనములేదు. ఇవి కేవలం పరస్పరం పోటానికి, గుర్తు పట్టటానికి పరిచయం చేసుకోవటానికి పరస్పరం సహకరించుకోవటనకి మాత్రమే దీని వల్ల ఒక మంచి సమాజం ఉనికిలోనికి వస్తుంది. దీన్ని గురించి ప్రవక్త(స) అనేక హదీసుల్లో ప్రస్తావించారు. అబూహురైరహ్ (ర) ఉల్లేఖన :- ఒకసారి ప్రవక్త(స)ను అందరికంటే ఉత్తముడు ఎవరు? అని ప్రశ్నించడం జరిగింది దానికి ప్రవక్త(స) అందరికంటే అధికంగా దైవభీతి గలవాడే ఉత్తముడు అని సమాధానం ఇచ్చాడు. (బుఖారీ) (తైసీరుర్రహ్మాన్)

ఇస్లామ్ సాధారణమైనది ఈమాన్ మాత్రం ప్రత్యేకమయినది ఈ వాక్యాంలో ఇప్పుడిప్పుడే ఇస్లాం స్వీకరించిన గ్రామీణులను గురించి పేర్కొనడం జరిగింది. ఎందుకంటే వారు గొప్పలు చెప్పుకునే వారు. వారిని అలా అనకండని మేము ఇస్లాం స్వీకరించాము ప్రవక్త(స)కు విధేయులమయ్యాము అని అనమని ఆదేశించడం జరిగింది. ఎందుకంటే విశ్వాసం ఇంకా మీ మనసుల్లో ప్రవేశించలేదు. అంటే విశ్వాసం ప్రత్యేకమైనది. ఇస్లామ్ సర్వసామాన్యమైనది.

విశ్వాసులు మూడు విధాలుగా ఉంటారు 1. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను విశ్వసించి అనుమానానికి గురికాని వారు అల్లాహ్ మార్గంలో తమ ధన, ప్రాణాలు దారపోసేవారు. 2. ప్రజలు తమధన ప్రాణాల విషయంలో వీరి పట్ల నిర్భయంగా ఉన్నవారు. 3. దైవభీతివల్ల లాభాన్ని కూడా తిరస్కరించే వారు.

16- అంటే మీరు అల్లాహ్‌కు తెలియపరుస్తున్నారా? ఆయనకు ఏదీకనుమరుగై లేదు. ఆయనకు అన్ని తెలుసు.

18- అల్లాహ్(త) గోచర అగోచర జ్ఞానం గలవాడు మీరు చేస్తున్న వన్ని అల్లాహ్‌కు తెలుసు. (తఫ్‌సీర్ఇబ్నెకసీర్)

## సూరహ్ ఖాఫ్ పరిచయం :-

సూరహ్ ఖాఫ్ మక్కాలో అవతరించబడింది. ఇందులో 45 వాక్యాలు, 3 రుకూలు ఉన్నాయి. ఒకసారి ఉమర్(ర) అబూవాఖిద్‌లైసీ(ర)ని ప్రవక్త(స) పండుగల నమాజుల్లో ఏం పఠించే వారని అడిగారు దానికి ఆయన "ఖాఫ్, ఇఖ్‌తరబ" అని సమాధానం ఇచ్చారు. (ముస్లిమ్, అహ్మద్)

అదేవిధంగా ఉమ్మెహిషామ్ బిన్‌తె హారిసా బిన్ అన్నోమాన్ ఉల్లేఖన :- నేను సూరహ్ ఖాఫ్‌ను ప్రవక్త(స) నుండి విని కంఠస్తం చేసుకున్నాను. ప్రవక్త(స) ప్రతి శుక్రవారం ఖుత్బాలో పఠించేవారు. అంటే ప్రవక్త(స) పండుగల, శుక్రవారాల సందర్భంగా సూరహ్ ఖాఫ్ పఠించేవారు ఎందుకంటే ఇందులో మానవుని జననం, మరణానంతర జీవితం, పరలోకం, విచారణ, స్వర్గ నరకాలు, ప్రతి ఫలాలు శిక్షలు, హెచ్చరికలు, ప్రోత్సాహకాలు మొదలైన వాటి గురించి ప్రస్తావించటం జరిగింది. వీటి గురించి విన్న ప్రతి ఒక్కరూ పరలో కాన్ని గురించి ఆలోచిస్తారు.

### 1 - 22 వాక్యాల అనువాదం :-

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

1. ఖాఫ్. మహోజ్వలమైన ఖురాన్ సాక్షిగా - అయితే, హెచ్చరిం చేవాడు స్వయంగా వారిలో నుండే వారివద్దకు వచ్చాడనే విషయం వారికి ఆశ్చర్యం కలిగించింది. 2. తరువాత సత్య తిరస్కారులు ఇలా అనసాగారు, మేము మరణించి మట్టిగా మారిపోయినప్పటికీ, తిరిగి లేపబడటం ఇది చాల విచిత్రంగా ఉందే. 3. ఈ తిరుగు ప్రయాణం అనేది బుద్ధికందని విషయం. 4. (వాస్తవానికి) వారి శరీరాలలో నుండి భూమి తినేదంతా మాకు తెలుసు. మా వద్ద ఒక గ్రంథం ఉన్నది, అందులో అంతా సురక్షితంగా ఉన్నది. 5. కాని, సత్యం వారి వద్దకు వచ్చినప్పుడు దానిని

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

قٓ ۚ وَالْقُرْاٰنِ الْمَجِيْدِ ۝ بَلْ عَجِبُوْٓا اَنْ جَآءَهُمْ
مُّنْذِرٌ مِّنْهُمْ فَقَالَ الْكٰفِرُوْنَ هٰذَا شَيْءٌ
عَجِيْبٌ ۝ ءَاِذَا مِتْنَا وَكُنَّا تُرَابًا ۚ ذٰلِكَ رَجْعٌۢ
بَعِيْدٌ ۝ قَدْ عَلِمْنَا مَا تَنْقُصُ الْاَرْضُ مِنْهُمْ ۚ
وَعِنْدَنَا كِتٰبٌ حَفِيْظٌ ۝ بَلْ كَذَّبُوْا بِالْحَقِّ
لَمَّا جَآءَهُمْ فَهُمْ فِيْٓ اَمْرٍ مَّرِيْجٍ ۝ اَفَلَمْ يَنْظُرُوْٓا

బహిరంగంగా తిరస్కరించారు. ఈ కారణంవల్లనే వారు ఇప్పుడు చిక్కుల్లో పడిపోయారు. 6. సరే, అయితే వారు తమపై ఉన్న ఆకాశంవైపు ఎన్నడూ చూడలేదా? మేము దానిని ఎలా నిర్మించి, అలంకరించామో? అందులో ఎలాంటి పగుళ్లూ లేవు. 7. మేము భూమిని పరిచాము, అందులో పర్వతాలను నాటాము. అందులో మనోరంజకమైన అన్నిరకాల వృక్షజాతులను మొలకెత్తించాము. 8. ఇవన్నీ (సత్యంవైపునకు) మరలే ప్రతి దాసునికి కళ్లు తెరిపించేవీ, గుణపాఠం నేర్పే అయిన విషయాలు. 9. ఆకాశంనుండి మేము శుభవంతమైన నీటిని అవతరింపజేశాము. తరువాత దానిద్వారా తోటలనూ, పంట పొలాలనూ, 10. ఎంతో పొడవైన ఖర్జూరపు వృక్షాలనూ పుట్టించాము. వాటికి పండ్ల గుత్తులు గుత్తులుగా కాస్తాయి. 11. ఇది దాసులకు ఉపాధినిచ్చే ఏర్పాటు. ఈ నీటితో మేము మృత భూమికి ప్రాణం పోస్తాము. (మానవులు భూమినుండి) లేవటం కూడ ఈ విధంగానే జరుగుతుంది. 12. వారికి పూర్వం నూహ్ జాతి, అర్రస్ వాసులు మరియు సమూద్, ఆద్, ఫిర్ఔన్ జాతులు, లూత్ సోదరులు, అయ్‌కా వారు మరియు తుబ్బా జాతి ప్రజలు కూడా తిరస్కరించారు. చివరకు నా హెచ్చరిక వారి విషయంలో యదార్థమని నిరూపించబడింది. 15 మొదటిసారి సృష్టితోనే మేము శక్తిహీనులమైపోయామా? అయినావారు కొత్తసృష్టిని గురించి అనుమానంలో పడిఉన్నారు. 16. మేము మానవుణ్ణి సృష్టించాము, అతని మనస్సులో మెదిలే ఊహలను సైతం మేము ఎరుగుదుము. మేము అతని కంఠరక్తనాళం కంటే కూడా చాలా దగ్గరగా ఉన్నాము. 17. అంతేకాదు ఇద్దరు లేఖకులు అతనికి కుడి ఎడమ ప్రక్కల కూర్చుండి ప్రతి విషయాన్నీ నమోదు చేస్తూ ఉన్నారు. 18. అతని నోటినుండి వెడలే ప్రతి మాటనూ వ్రాయటానికి అనుక్షణం ఒక పరిశీలకుడు సిద్ధంగా ఉంటాడు. 19. ఇదిగో, చూడండి, మరణావస్థ సత్యంతో వచ్చేసింది. నీవు తప్పించుకోవటానికి ప్రయత్నించిన విషయం ఇదే. 20. తరువాత శంఖం ఊదబడింది; ఈ దినాన్ని గురించే నిన్ను హెచ్చరించటం జరుగుతూ ఉండేది. 21. ప్రతి వ్యక్తి తన వెంట ఒక తోలేవాడూ, ఒక సాక్ష్యంచెప్పేవాడూ ఉన్న స్థితిలో వస్తాడు. 22. ఈ విషయం గురించి నీవు అశ్రద్ధలో పడిఉన్నావు. మేము నీముందు పడి ఉన్న తెరను తొలగించాము, ఈనాడు నీ దృష్టి చాలా సునిశితంగా ఉన్నది.

اِلَى السَّمَآءِ فَوْقَهُمْ كَيْفَ بَنَيْنٰهَا وَزَيَّنّٰهَا وَمَا لَهَا مِنْ
فُرُوْجٍ ﴿٦﴾ وَالْاَرْضَ مَدَدْنٰهَا وَاَلْقَيْنَا فِيْهَا
رَوَاسِيَ وَاَنْۢبَتْنَا فِيْهَا مِنْ كُلِّ زَوْجٍۢ بَهِيْجٍ ﴿٧﴾
تَبْصِرَةً وَّذِكْرٰى لِكُلِّ عَبْدٍ مُّنِيْبٍ ﴿٨﴾ وَنَزَّلْنَا
مِنَ السَّمَآءِ مَآءً مُّبٰرَكًا فَاَنْۢبَتْنَا بِهٖ جَنّٰتٍ وَّحَبَّ
الْحَصِيْدِ ﴿٩﴾ وَالنَّخْلَ بٰسِقٰتٍ لَّهَا طَلْعٌ نَّضِيْدٌ ﴿١٠﴾
رِّزْقًا لِّلْعِبَادِ ۙ وَاَحْيَيْنَا بِهٖ بَلْدَةً مَّيْتًا ۗ كَذٰلِكَ
الْخُرُوْجُ ﴿١١﴾ كَذَّبَتْ قَبْلَهُمْ قَوْمُ نُوْحٍ وَّاَصْحٰبُ الرَّسِّ
وَثَمُوْدُ ﴿١٢﴾ وَعَادٌ وَّفِرْعَوْنُ وَاِخْوَانُ لُوْطٍ ﴿١٣﴾ وَّاَصْحٰبُ
الْاَيْكَةِ وَقَوْمُ تُبَّعٍ ۗ كُلٌّ كَذَّبَ الرُّسُلَ فَحَقَّ وَعِيْدِ ﴿١٤﴾
اَفَعَيِيْنَا بِالْخَلْقِ الْاَوَّلِ ۗ بَلْ هُمْ فِيْ لَبْسٍ مِّنْ خَلْقٍ
جَدِيْدٍ ﴿١٥﴾ وَلَقَدْ خَلَقْنَا الْاِنْسَانَ وَنَعْلَمُ مَا تُوَسْوِسُ
بِهٖ نَفْسُهٗ ۖ وَنَحْنُ اَقْرَبُ اِلَيْهِ مِنْ حَبْلِ الْوَرِيْدِ ﴿١٦﴾
اِذْ يَتَلَقَّى الْمُتَلَقِّيٰنِ عَنِ الْيَمِيْنِ وَعَنِ الشِّمَالِ
قَعِيْدٌ ﴿١٧﴾ مَا يَلْفِظُ مِنْ قَوْلٍ اِلَّا لَدَيْهِ رَقِيْبٌ
عَتِيْدٌ ﴿١٨﴾ وَجَآءَتْ سَكْرَةُ الْمَوْتِ بِالْحَقِّ ۗ ذٰلِكَ
مَا كُنْتَ مِنْهُ تَحِيْدُ ﴿١٩﴾ وَنُفِخَ فِي الصُّوْرِ ۗ ذٰلِكَ
يَوْمُ الْوَعِيْدِ ﴿٢٠﴾ وَجَآءَتْ كُلُّ نَفْسٍ مَّعَهَا سَآئِقٌ
وَّشَهِيْدٌ ﴿٢١﴾ لَقَدْ كُنْتَ فِيْ غَفْلَةٍ مِّنْ هٰذَا فَكَشَفْنَا
عَنْكَ غِطَآءَكَ فَبَصَرُكَ الْيَوْمَ حَدِيْدٌ ﴿٢٢﴾

<u>వాక్యాల సంబంధం :-</u> ఈ వాక్యాల్లో అవిశ్వాసులు, విగ్రహారాధకులు మరణానంతర జీవితాన్ని గురించి ఆశ్చర్యం వ్యక్తం చేసేవారు. ఇందులో ఆశ్చర్యపడే విషయం ఏదీలేదని, అల్లాహ్ సర్వశక్తివంతుడని తిరిగి లేపగలడని పేర్కొనడం జరిగింది. అల్లాహ్(త) వారిని భూమ్యాకాశాలను గురించి ఆలోచించమని, పరిశీలించమని దాని ద్వారా అల్లాహ్ శక్తి సామర్థ్యాలు అర్థం అవుతాయని సెలవిచ్చాడు అంతే కాక అవిశ్వాసులు కేవలం అహంభావం వల్లనే విశ్వసించడం లేదని విశదపరిచాడు.

<u>1-22 వాక్యాల వ్యాఖ్యనం :-</u> వారిలో నుండే ఒక వ్యక్తిగా రావటం వారికి చాలా ఆశ్చర్యం వేసింది. అంతేకాక ఒకసామాన్య మానవుడు ప్రవక్తగా రావటం ఏమిటని వారి ఉద్దేశ్యం అల్లాహ్ కోరితే ఎవరినైనా ప్రవక్తగా పంపగలడు. అదేవిధంగా కృళ్ళి కృళించిన శరీరాలను భూమిలోని ఏభాగం తినివేసిందో కూడా అల్లాహ్‌కు తెలుసు అయనే తిరి లేపగల శక్తి సంపన్నుడు. అసలు విషయం ఏమిటంటే వాస్తవాన్ని వీరు స్వీకరించటం లేదు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

ఈ సత్యతిరస్కారులు విశాలంగా పరచబడిన భూమిని చూడటం లేదా? దానిపై ఉన్న కొండలను పర్వతాలను చూడటంలేదా రకరకాల అతి సుందరమైన మొక్కలను చూడటం లేదా? సృష్టికర్త యొక్క ఈ కార్యాలన్ని ప్రజలను అలోచించమని ప్రేరేపిస్తున్నాయి. ఈ శక్తులన్ని కలిగి ఉన్న అల్లాహ్ మానవున్ని తిరిగి లేపలేడా? అల్లాహ్(త) అకాశాన్నుండి వర్షాన్ని కురిపిస్తున్నాడు. దాని ద్వారా ఫలవృక్షాలను సృష్టిస్తున్నాడు పళ్ళు, కూరగాయలు, అకుకూరలు, పప్పుధాన్యాలు మొదలైన వన్ని పండిస్తూన్నాడు. వీటిన్నిటిన్నీ మానవులకు ఆహారంగా సృష్టించాడు. మక్కా అవిశ్వాసులకంటే ముందు నూహ్(అ) 950(స) సందేశ ప్రచారంచేసారు. కాని చాలా కొద్ది మంది మాత్రమే అయన సందేశాన్ని స్వీకరించారు.

అస్‌హాబుర్రస్ అంటే తమ ప్రవక్తను బావిలో విసరివేసిన జాతి. కొందరు షుఐబ్(అ) జాతిగా భావిస్తారు. మరికొందరు ఈసా(అ)ను విశ్వసించిన వారుగా. వీరు పెద్ద అగ్నిగుండం తయారు చేసి విశ్వాసులను అందులో పడవేసారు. సమూద్ జాతి సాలిహ్(అ)ను తిరస్కరించింది, అల్లాహ్ ఒంటెను చంపివేసారు. అదే విధంగా ఫిర్‌ఔన్ మూసాను తిరస్కరించాడు అదేవిధంగా లూత్ జాతి వారు స్త్రీలను వదలి పురుషులతో సంభోగం చేసేవారు ఈ జాతులన్నిటిని దైవశిక్ష ద్వారా సాశనం చేయడం జరిగింది.

అంటే ఉదేశ్యం ఈ సంఘటనలన్నిటినీ పేర్కొని అవిశ్వాసులను హెచ్చరించటమే. వారు తమ్మితా మసరిదిద్దు కోకపోతే వారిని కూడా నాశనం చేయడం జరుగుతుంది. మరోప్రక్క వారి తిరస్కారానికి మీరు విచారించవద్దని ఇలా జరుగుతూవస్తుందని ప్రవక్త(స)ను ఒదార్చటం జరిగింది.

ఒకప్పుడు ఈ భూమ్యాకాశాల మధ్య ఏవస్తువూ ఉండేది కాదు. మేము వాటిని మొట్టమొదట సృష్టించాము. మొట్టమొదట సృష్టించగలిగన మాకు రెండవసారి సృష్టించటం ఏమాత్రం కష్టంకాదు. అని సెలవియ్యబడింది. రాబోయే వాక్యంలో అల్లాహ్(త) తన మహత్యాలను గురించి చర్చించాడు. అల్లాహ్(త) మానవున్ని మట్టితో సృష్టించాడు అయన జ్ఞానం అన్నిటినీ అవరించి ఉంది. హృదయాలలో దాని ఉన్నవి కూడా అయనకు తెలుసు. ప్రతి మానవుని వెంట ఇద్దరు దైవదూతలు ఉన్నారు వారు కర్మలన్నీ వాస్తూ ఉంటారు.

మానవుడు ఏమి చేసినా ఆదైవదూతలు వెంటనే రాసుకుంటారు. కుడి ప్రక్క ఉన్న దైవదూత సత్కార్యాలను ఎడమ ప్రక్క ఉన్నదైవదూత ప్రాపకార్యలను వ్రాస్తారు. దైవదూతలు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటారు. చూస్తూ చూస్తూ మానవునికి చావు వచ్చేస్తుంది. మరణానంతర జీవితం అతనికి కనుపడుతుంది. ఇదే అమరణానంతర జీవితం అని తెలుపబడుతుంది.

23 – 45 వాక్యాల అనువాదం :-

23. అతని సహచరుడు, ఇదిగో, నా అధీనంలో ఉన్న ఇతనిని హాజరుపరుస్తున్నాను అని విన్నవించుకున్నాడు. 24. ఇలా ఆజ్ఞాపించబడుతుంది; కరుడుకట్టిన ప్రతి అవిశ్వాసిని నరకంలో విసరవేయండి. అతడు సత్యం పట్ల ద్వేషభావం కలిగి ఉండేవాడు, 25. మంచిని నిరోధిస్తూ ఉండేవాడు, హద్దులు అతిక్రమిస్తూ ఉండేవాడు, అనుమానంలో పడి ఉండేవాడు, 26. అల్లాహ్‌తో పాటు ఇతరులను కూడా దేవుళ్ళుగా చేసుకున్నవాడు. కనుక అతనిని తీవ్రమైన శిక్షకు గురిచేయండి. 27. అతని సహచరుడు ఇలా మనవి చేసుకున్నాడు, స్వామీ! నేను ఇతనిని తిరుగుబాటు దారుగా చేయలేదు. కాని ఇతడే స్వయంగా మార్గం తప్పి చాలా దూరం పోయాడు. 28. దానికి ఇలా సెలవీయబడింది, నా సమక్షంలో వాదించకండి. నేను ముందుగానే చెడు పర్యవసానంగురించి హెచ్చరించి ఉన్నాను. 29. నా దగ్గర మాట మార్చటం అంటూ జరగదు. నేను నా దాసులపై దౌర్జన్యం చేసేవాడను కాను. 30. ఆనాడు మేము నరకాన్ని, నీవు నిండి పోయావా? అని అడిగినప్పుడు, అది, ఇంకేమైనా మిగిలి ఉందా? అని అంటుంది. 31. స్వర్గం భయభక్తులు కలవారికి చాల దగ్గరగా తీసుకురాబడుతుంది, ఏమాత్రం దూరంగా ఉండదు. 32. ఇంకా ఇలా సెలవీయబడుతుంది, మీకు వాగ్దానం చేయబడుతూ ఉండిన విషయం ఇదే; ఎక్కువగా అల్లాహ్ వైపునకు మరలేవాడూ, అల్లాహ్ హద్దులను పరిరక్షించేవాడూ, 33. చూడకుండానే కరుణామయుడికి భయపడేవాడూ, ఏకాగ్రహృదయంతో వచ్చినవాడూ అయిన ప్రతి వ్యక్తికి ఇది లభిస్తుంది. 34. స్వర్గంలో ప్రవేశించండి, శాంతి భద్రతలతో. ఆ దినం శాశ్వత జీవిత దినం అవుతుంది. అక్కడ వారికి వారు కోరుకునేవన్నీ లభిస్తాయి. అవికాక మా వద్ద వారికి ఇంకా ఎన్నో లభిస్తాయి. అత్యంతధికంగానూ లభిస్తాయి. 36 మేము వారికి పూర్వం ఎన్నో జాతులను నాశనం చేసి ఉన్నాము. వారు వీరికంటే ఎంతో ఎక్కువ శక్తివంతులు, వారు అనేక ప్రపంచ దేశాలను చుట్టివచ్చారు. అయితే వారు ఎక్కడైనా, ఏదైనా ఆశ్రయం పొందగలిగారా? 37. హృదయం ఉండి, విషయాన్ని శ్రద్ధగా అలకించే ప్రతి వ్యక్తికీ ఈ ఇందులో గుణపాఠం ఉన్నది. 38 మేము భూమినీ, ఆకాశాలనూ, వాటి మధ్య ఉన్న సమస్త వస్తువులనూ ఆరు దినాలలో సృష్టించాము. కాని మాకు ఎలాంటి అలసటా కలుగలేదు. 39. కనుక

وَ قَالَ
قَرِيْنُهٗ هٰذَا مَا لَدَيَّ عَتِيْدٌ ۝ اَلْقِيَا فِيْ جَهَنَّمَ
كُلَّ كَفَّارٍ عَنِيْدٍ ۝ مَّنَّاعٍ لِّلْخَيْرِ مُعْتَدٍ مُّرِيْبٍ ۝
الَّذِيْ جَعَلَ مَعَ اللّٰهِ اِلٰهًا اٰخَرَ فَاَلْقِيٰهُ فِي الْعَذَابِ
الشَّدِيْدِ ۝ قَالَ قَرِيْنُهٗ رَبَّنَا مَآ اَطْغَيْتُهٗ وَ لٰكِنْ
كَانَ فِيْ ضَلٰلٍ بَعِيْدٍ ۝ قَالَ لَا تَخْتَصِمُوْا لَدَيَّ
وَقَدْ قَدَّمْتُ اِلَيْكُمْ بِالْوَعِيْدِ ۝ مَا يُبَدَّلُ الْقَوْلُ
لَدَيَّ وَمَآ اَنَا بِظَلَّامٍ لِّلْعَبِيْدِ ۝ يَوْمَ نَقُوْلُ لِجَهَنَّمَ
هَلِ امْتَلَاْتِ وَتَقُوْلُ هَلْ مِنْ مَّزِيْدٍ ۝ وَاُزْلِفَتِ
الْجَنَّةُ لِلْمُتَّقِيْنَ غَيْرَ بَعِيْدٍ ۝ هٰذَا مَا تُوْعَدُوْنَ
لِكُلِّ اَوَّابٍ حَفِيْظٍ ۝ مَنْ خَشِيَ الرَّحْمٰنَ بِالْغَيْبِ
وَجَآءَ بِقَلْبٍ مُّنِيْبِ ۝ ادْخُلُوْهَا بِسَلٰمٍ ذٰلِكَ يَوْمُ
الْخُلُوْدِ ۝ لَهُمْ مَّا يَشَآءُوْنَ فِيْهَا وَلَدَيْنَا مَزِيْدٌ ۝
وَكَمْ اَهْلَكْنَا قَبْلَهُمْ مِّنْ قَرْنٍ هُمْ اَشَدُّ مِنْهُمْ
بَطْشًا فَنَقَّبُوْا فِي الْبِلَادِ هَلْ مِنْ مَّحِيْصٍ ۝ اِنَّ
فِيْ ذٰلِكَ لَذِكْرٰى لِمَنْ كَانَ لَهٗ قَلْبٌ اَوْ اَلْقَى
السَّمْعَ وَهُوَ شَهِيْدٌ ۝ وَلَقَدْ خَلَقْنَا السَّمٰوٰتِ وَ
الْاَرْضَ وَمَا بَيْنَهُمَا فِيْ سِتَّةِ اَيَّامٍ وَّمَا مَسَّنَا
مِنْ لُّغُوْبٍ ۝ فَاصْبِرْ عَلٰى مَا يَقُوْلُوْنَ وَسَبِّحْ بِحَمْدِ
رَبِّكَ قَبْلَ طُلُوْعِ الشَّمْسِ وَقَبْلَ الْغُرُوْبِ ۝

ప్రవక్తా! వారు కల్పిస్తున్న విషయాలవల్ల సహనం వహించు. నీ ప్రభువు స్తోత్రంతోపాటు ఆయన పవిత్ర నామాన్ని జపిస్తూ ఉండు. సూర్యోదయానికి ముందు, సూర్యాస్తమయానికి ముందు, 40. రాత్రి సమయంలో కూడా ఆయన పవిత్ర నామాన్నిజపించు, సజ్దాలు చేసిన తరువాత కూడా. 41. ఇంకా విను; ఏ రోజు చాటింపువేసేవాడు అతి దగ్గరనుండే కేకవేస్తాడో, 42. ఏరోజు ప్రజలందరూ హష్ర్ కేకను స్పష్టంగా వింటూ ఉంటారో, ఆ రోజు భూమి నుండి మృతులు బయల్పడే రోజు అవుతుంది. 43. మేమే ప్రాణం పోస్తున్నాము మేము ప్రాణంతీస్తున్నాము, మా వైపునకే ఆనాడు అందరూ మరలవలసి ఉంటుంది 44. ఆనాడు భూమి బ్రద్దలవుతుంది, మానవులు దాని లోపలనుండి బయల్పడి తొందర తొందరగా పరుగెత్తుతూ ఉంటారు. బ్రతికించీ, సమీకరించటం అనే ఈ విషయం మాకు ఎంతో తేలికైన పని. 45 ఓప్రవక్తా! నాకు కల్పిస్తున్న విషయాలు ఏమిటో మేము బాగా ఎరుగుదుము. వారి చేత బలవంతంగా విషయాన్ని ఒప్పించటం నీ పని కాదు. కనుక నీవు ఈ ఖురాన్ ద్వారా నా హెచ్చరికకు భయపడే ప్రతి వ్యక్తికీ హితోపదేశం చేస్తూఉండు.

وَمِنَ الَّيْلِ فَسَبِّحْهُ وَاَدْبَارَ السُّجُوْدِ ۝ وَاسْتَمِعْ يَوْمَ يُنَادِ الْمُنَادِ مِنْ مَّكَانٍ قَرِيْبٍ ۝ يَّوْمَ يَسْمَعُوْنَ الصَّيْحَةَ بِالْحَقِّ ؕ ذٰلِكَ يَوْمُ الْخُرُوْجِ ۝ اِنَّا نَحْنُ نُحْيٖ وَنُمِيْتُ وَاِلَيْنَا الْمَصِيْرُ ۝ يَوْمَ تَشَقَّقُ الْاَرْضُ عَنْهُمْ سِرَاعًا ؕ ذٰلِكَ حَشْرٌ عَلَيْنَا يَسِيْرٌ ۝ نَحْنُ اَعْلَمُ بِمَا يَقُوْلُوْنَ وَمَاۤ اَنْتَ عَلَيْهِمْ بِجَبَّارٍ ۫ فَذَكِّرْ بِالْقُرْاٰنِ مَنْ يَّخَافُ وَعِيْدِ ۝

<u>వాక్యాల సంబంధం :-</u> ఈ వాక్యాల్లో అల్లాహ్ (త) ప్రాచీన జాతుల ద్వారా గుణపాఠం నేర్చు కోమని మక్కా అవిశ్వాసులను హెచ్చరించాడు. ఇంకా ఈ ఖుర్ఆన్ ద్వారా ప్రజలను హెచ్చరించమని, మీ బాధ్యత కేవలం ఇంతేనని తన ప్రవక్తను ఆదేశించాడు.

<u>23-45 వాక్యాల వ్యాఖ్యానం :-</u> ఆరోజు ఇస్రాఫీల్(అ) మరణానంతర జీవితానికి బాకా ఊదగానే అందరూ కలవరపడి తీర్పుమైదానం వైపు పరిగెత్తుతారు. ఆనాడు అవిశ్వాసులకు శిక్ష పడుతుంది. విశ్వాసులకు చేసిన వాగ్దానం నెరవేరుతుంది.

బాకా ఊదిన వెంటనే ప్రతి ఒక్కరినీ ఇద్దరు దైవ దూతలు తీర్పు మైదానంవైపు తోలుకుపోతారు. అయితే సాక్షులుగా అతని అవయవాలు పని చేస్తాయి. ఆనాడు జిన్నులను, మానవులను చీవాట్లుపెట్టటం జరుగుతుంది. అప్పుడు వారి కర్మలపై నుండి తెర ఎత్తివేయ బడుతుంది. తూనిక ఏర్పాటు చేయబడుతుంది

ఖరీన్ అంటే దైవదూత ఎల్లప్పుడు కర్మలు వ్రాసేవాడు తీర్పు దినం నాడు అల్లాహ్(త) నరకాన్ని "నిండి పోయావా" అని అడుగుతాడు. దానికి నరకం "ఇంకా ఏమైనా ఉందా?" అని సమాధానమిస్తుంది. చివరికి అల్లాహ్(త) తన పాదాన్ని నరకంలో పెట్టగానే చాలుచాలు అని అంటుంది. అదేవిధంగా అల్లాహ్‌కు భయపడేవాడు దైవభీతి వల్ల కన్నీళ్ళు కార్చేవాడు అల్లాహ్ దృష్టిలో ఉత్తముడు ఆతర్వాత సహనం పాటించమని, నిలకడగా ఉండమని సూర్యాస్తమయాలకు ముందు ప్రభువుగొప్పతనాన్ని కొనియాడ మని ఆదేశించడం జరిగింది. మేరాజ్‌కి ముందు, నమాజ్ ఉదయం, సాయంత్రం చదవబడేది. జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ప్రవక్త(స) వద్దకూర్చొని ఉన్నారు. ప్రవక్త(స) పూర్ణచందున్ని చూచి. జాగ్రత ఉదయం, సాయంత్రం నమాజులను వదలకండి ఆతరువాత ఈవాక్యాన్ని పఠించారు (ఇస్రా 17-79)

నమాజ్ తరువాత దైవాన్ని జపిస్తూ ఉండాలి. ఇబ్నె అబ్బాస్ ఉల్లేఖన :- ఒకసారి పేద ముస్లిములు వచ్చి "ప్రవక్తా! ధనవంతులు పుణ్యంలో మాకంటే మించి పోతారు "అని అన్నారు దానికి ప్రవక్త (స) 33 సార్లు"సుబ్‌హానల్లాహ్", 33 సార్లు "అల్‌హమ్‌దులిల్లాహ్", 33 సార్లు "అల్లాహ్ అక్బర్ "చదువుతూ ఉండండి అని ఆదేశించారు కొంతకాలం తర్వాత వారువచ్చి ప్రవక్తా! ధనవంతులు కూడా వీటిని విని వారు కూడా పఠిస్తున్నారు అని విన్నవించుకున్నారు. అప్పుడు ప్రవక్త(స) ఇది అల్లాహ్ అనుగ్రహం, అల్లాహ్ ఎవరిని కోరితే వారికి ప్రసాదిస్తాడు అని అన్నారు (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

ఇస్రాఫీల్ శంఖం ఊదగానే భూమి పగిలిపోతుంది శవాలన్నీ సజీవులై పరిగెత్తు తుంటారు. ప్రజలను వారి సమాధుల నుండి తీసి తీర్పుమైదానంలో నిలచెట్టటం మాకు చాలా సులువు "అని అల్లాహ్(త) ఆదేశించాడు.

అల్లాహ్ ప్రవక్తను అవిశ్వాసులు తిరస్కరిస్తున్నది, అతనికి వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నది, మరణానంతర జీవితాన్ని తిరస్కరుస్తూ ఉన్నది అంతా అల్లాహ్‌కు తెలుసు ఆయనే వారిని విచారిస్తాడు మీబాధ్యత కేవలం వారిని హితబోధ చేయటమే విశ్వసించమని వారిని బలవంతం చేయటం మీ పనికాదు ఖుర్‌ఆన్‌ను పఠించి వారికి బోధిస్తూ ఉండండి మీ హితబోధ, మీ సందేశం అందరికీ వర్తిస్తుంది దాన్నుండి కేవలం దైవభీతి పరులే లాభం పొందుతారు. అని ప్రవక్త(స)ను ఓదార్చటం జరిగింది. (తైసీరుర్రహ్మాన్)

## సూరహ్ జారియాత్ పరిచయం

సూరహ్ జారియాత్ మక్కాలో అవతరించబడింది ఇందులో 60 వాక్యాలు, 3 రుకూలు ఉన్నాయి. ఒకసారి అలీ(ర) మెంబరుపైకి ఎక్కి ఖుర్‌ఆన్ వాక్యాల గురించి ప్రవక్త(స) హదీసులను గురించి ఏప్రశ్న వేసినా నేను సమాధానం ఇవ్వగలను అని అన్నారు దానికి అక్కడ ఉన్న వారిలో నుండి ఇబ్నుల్ కవా నిలబడి ప్రశ్నించారు దానికి అలీ(ర) మేఘాలని, పడవలని, దైవదూతలని సమాధానం ఇచ్చారు. అల్లాహ్(త) ఈసృష్టితాలపై ప్రమాణం చేసి ప్రజలారా! వాగ్దానం చేయబడిన తీర్పుదినం, మరణానంతరజీవితం సత్యమైనవి. వాస్తవమైనవి. ఇందులో ఎలాంటి అనుమానమూ లేదు. విచారణ కొరకు ఒక దినం నిర్ణయించబడిఉంది. అల్లాహ్(త) తీర్పు దినంనాడు మంచివారికి మంచి ప్రతి ఫలం, చెడ్డ వారికి చెడ్డ ప్రతి ఫలం ప్రసాదిస్తాడు ఈ సూరాలోని అధిక భాగం పరలోక అంశంపై ఆధారపడి ఉన్నది. చివరిగా ఏకత్వాన్ని గురించి ప్రస్తావించటం జరిగింది.

## 1 - 30 వాక్యాల అనువాదం :-

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

1. దుమారాన్ని లేపే గాలుల సాక్షిగా! 2. ఆ గాలులు నీటితో నిండి ఉన్న మేఘాలను లేపుతాయి. 3. తరువాత అవి మెల్లగా సాగిపోతాయి. 4. ఆ తరువాత అవి ఒక పెద్ద కార్యాన్ని పంచుతాయి. వాస్తవం ఏమిటంటే, 5. మిమ్మల్ని ఏ విషయం గురించి భయ పెట్టటం జరుగుతోందో. 6. ఆ విషయం సత్యం. కర్మలకు ప్రతిఫలం లభించటం అనేది తప్పకుండా జరుగవలసి ఉన్నది. 7. విభిన్న ఆకారాలు గల ఆకాశం సాక్షిగా! 8. మీ మాటలు పరస్పరం విరుద్ధంగా ఉన్నాయి. 9. సత్యం నుండి ముఖం తిప్పుకున్నవాడే దానినుండి విముఖుడవుతాడు. 10. ఊహగా, నాల ఆధారంగా నిర్ణయం చేసేవారు నాశనమవుదురు గాక! 11.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَالذّٰرِيٰتِ ذَرْوًا ۙ﴿۱﴾ فَالْحٰمِلٰتِ وِقْرًا ۙ﴿۲﴾ فَالْجٰرِيٰتِ يُسْرًا ۙ﴿۳﴾ فَالْمُقَسِّمٰتِ اَمْرًا ۙ﴿۴﴾ اِنَّمَا تُوْعَدُوْنَ لَصَادِقٌ ۙ﴿۵﴾ وَّاِنَّ الدِّيْنَ لَوَاقِعٌ ؕ﴿۶﴾ وَالسَّمَآءِ ذَاتِ الْحُبُكِ ۙ﴿۷﴾ اِنَّكُمْ لَفِىْ قَوْلٍ مُّخْتَلِفٍ ۙ﴿۸﴾ يُّؤْفَكُ عَنْهُ مَنْ اُفِكَ ؕ﴿۹﴾ قُتِلَ الْخَرّٰصُوْنَ ۙ﴿۱۰﴾ الَّذِيْنَ هُمْ فِىْ غَمْرَةٍ سَاهُوْنَ ۙ﴿۱۱﴾

వారు అజ్ఞానంలో కూరుకు పోయారు. మరియు ఏమరుపాటు మైకంలో పడి ఉన్నారు. 12. అసలు ఆ తీర్పు దినం ఎప్పుడు వస్తుంది అని అడుగుతున్నారు. 13. అది వారు అగ్నిలో దహింపజేయబడేరోజున వస్తుంది. (వారితో ఇలా అనబడుతుంది) 14. ఇక చవి చూడండి మీ అకృత్యాలరుచిని; మీరు తొందరపెడుతూ ఉన్న విషయం ఇదే. 15. అయితే భయ భక్తులు కలవారు ఆరోజున ఉద్యానవనాలలో, నీటి కాలువల మధ్య ఉంటారు. వారు తమ ప్రభువు తమకు ఇచ్చిన దానిని అమితమైన సంతోషంతో తీసుకుంటారు. ఆ దినం రాక పూర్వం, వారు సత్కార్యాలు చేసేవారుగా, 16. రాత్రి వేళలలో చాలాతక్కువ నిదురపోయేవారుగా. 17. అదే రాత్రి చివరి గడియలలో క్షమాపణ వేడుకునేవారుగా ఉండేవారు. వారి సంపదలో యాచకులకూ, అగత్య పరులకూ హక్కుండేది. 20-23 (నమ్మేవారి కొరకు) భూమిలో ఎన్నో నిదర్శనాలు ఉన్నాయి, స్వయంగా మీలోనూ ఉన్నాయి. మీరు ఆలోచించరా? ఆకాశంలోనే ఉంది మీ ఉపాధి కూడా, మీకు వాగ్దానం చేయబడుతున్నది కూడా. కనుక భూమ్యాకాశాల ప్రభువు సాక్షిగా! ఇది సత్యం, మీరు ఇప్పుడు మాట్లాడు తన్నంత నమ్మకమైనది. 24-30 ఓ ప్రవక్తా! ఇబ్రాహీమ్ యొక్క గౌరవనీయులైన అతిథులగాథ కూడా నీకు చేరిందా? వారు అతని వద్దకు వచ్చి, మీకు సలామ్ అని అన్నారు. అతను, మీకు కూడ సలామ్ ఎవరో కొత్తవారులాగా ఉన్నారే అని అన్నాడు. తరువాత అతను మౌనంగా తన ఇంటి వారి దగ్గరకు వెళ్ళి, ఒక (వేపబడిన) బలిసిన మంచి ఆవు దూడను తెచ్చి అతిథుల ముందు పెట్టాడు. అతను మీరు తివరా? అని అడిగాడు. ఆ తరువాత అతను తన మనస్సులో వారంటే భయపడ్డాడు. వారు భయపడకండి అని అన్నారు. వారు అతనికి ఒక జ్ఞాన సంపన్నుడైన కుమారుడు జన్మిస్తాడని శుభవార్త వినిపించారు. ఇది విన్నంతనే అతని భార్య అరుస్తూ బయటికి వచ్చి, నెత్తినోరూ బాదుకుంటూ, ముసలిదానికా, గొడ్రాలికా అని అన్నది. అప్పుడు వారు, నీ ప్రభువు ఇదే అన్నాడు. అయన వివేకవంతుడూ, అన్నీ తెలిసిన వాడూను అని అన్నారు.

يَسْـَٔلُونَ أَيَّانَ يَوْمُ الدِّينِ ﴿١٢﴾
يَوْمَ هُمْ عَلَى النَّارِ يُفْتَنُونَ ﴿١٣﴾ ذُوقُوا فِتْنَتَكُمْ هَٰذَا
الَّذِي كُنتُم بِهِ تَسْتَعْجِلُونَ ﴿١٤﴾ إِنَّ الْمُتَّقِينَ فِي
جَنَّٰتٍ وَعُيُونٍ ﴿١٥﴾ ءَاخِذِينَ مَا ءَاتَىٰهُمْ رَبُّهُمْ إِنَّهُمْ
كَانُوا قَبْلَ ذَٰلِكَ مُحْسِنِينَ ﴿١٦﴾ كَانُوا قَلِيلًا مِّنَ الَّيْلِ
مَا يَهْجَعُونَ ﴿١٧﴾ وَبِالْأَسْحَارِ هُمْ يَسْتَغْفِرُونَ ﴿١٨﴾ وَفِي
أَمْوَٰلِهِمْ حَقٌّ لِّلسَّآئِلِ وَالْمَحْرُومِ ﴿١٩﴾ وَفِي الْأَرْضِ ءَايَٰتٌ
لِّلْمُوقِنِينَ ﴿٢٠﴾ وَفِي أَنفُسِكُمْ أَفَلَا تُبْصِرُونَ ﴿٢١﴾ وَفِي
السَّمَآءِ رِزْقُكُمْ وَمَا تُوعَدُونَ ﴿٢٢﴾ فَوَرَبِّ السَّمَآءِ
وَالْأَرْضِ إِنَّهُ لَحَقٌّ مِّثْلَ مَا أَنَّكُمْ تَنطِقُونَ ﴿٢٣﴾ هَلْ
أَتَىٰكَ حَدِيثُ ضَيْفِ إِبْرَٰهِيمَ الْمُكْرَمِينَ ﴿٢٤﴾ إِذْ دَخَلُوا
عَلَيْهِ فَقَالُوا سَلَٰمًا قَالَ سَلَٰمٌ قَوْمٌ مُّنكَرُونَ ﴿٢٥﴾
فَرَاغَ إِلَىٰ أَهْلِهِ فَجَآءَ بِعِجْلٍ سَمِينٍ ﴿٢٦﴾ فَقَرَّبَهُ إِلَيْهِمْ
قَالَ أَلَا تَأْكُلُونَ ﴿٢٧﴾ فَأَوْجَسَ مِنْهُمْ خِيفَةً قَالُوا لَا
تَخَفْ وَبَشَّرُوهُ بِغُلَٰمٍ عَلِيمٍ ﴿٢٨﴾ فَأَقْبَلَتِ امْرَأَتُهُ فِي
صَرَّةٍ فَصَكَّتْ وَجْهَهَا وَقَالَتْ عَجُوزٌ عَقِيمٌ ﴿٢٩﴾ قَالُوا
كَذَٰلِكِ قَالَ رَبُّكِ إِنَّهُ هُوَ الْحَكِيمُ الْعَلِيمُ ﴿٣٠﴾

**వాక్యాల సంబంధం :-**

ప్రారంభ వాక్యాల్లో హెచ్చరించడం జరిగింది. దైవశిక్షను ఎగతాళి చేస్తున్న వారికి ఆదైవశిక్ష వాస్తవమని అదివచ్చి తప్పకుండా మీపై పడుతుందని స్పష్టపరచబడింది. ఆతరువాత అల్లాహ్(త) పరలోకానికి సిదమౌతున్న విశ్వాసులను గురించి ప్రస్తావించాడు. వీరు నమాజ్ ఆచరిస్తారు, క్షమాపణ కొరకు ప్రార్థిస్తూ ఉంటారు. ఇంకా అల్లాహ్ మార్గంలో ఖర్చు చేస్తూ ఉంటారు. ఆతరువాత వాక్యాల్లో ఇబ్రాహీమ్, లూత్(అ) లగురించి పేర్కొనడం జరిగింది.

**1-30 వాక్యాల వ్యాఖ్యానం :-**

అలీ బిన్ అబీతాలిబ్ ఒకసారి కూఫా ముస్‌జిద్‌లో ప్రసంగిస్తున్నారు. ఇబ్నుల్ కవా అనే వ్యక్తి నాలుగు ప్రారంభవాక్యాలను గురించి పశ్నించాడు అలీ(ర) సుడిగాలి, మేఘాలు, పడవలు, దైవదూతలు అని సమాధాఆనం ఇచ్చారు. అల్లాహ్(త) ఈసృష్టితాల పై ప్రమాణంచేసి మరణానంతర జీవితం, విచారణ దిన వాస్తవాలని, మంచి వారికి మంచి ప్రతి ఫలం, చెడ్డ వారికి చెడు ప్రతిఫలం ఇవ్వబడతుందని పేర్కొన్నాడు. (తైసీరుర్రహ్మాన్)

**తీర్పు దినాన్ని అనువమానించే వారిపై అల్లాహ్ అభిశాపం :-** ఖర్ సూన్ అంటే అసత్యం. (అబస - 80) అంటే ఇది శాపం అసత్యం పలికేవారు నాశనం అగుగాక, మరణానం తర జీవితాన్ని, పరలోకాన్ని నమ్మనివారు నాశనం అవుగాక! సశ్వాసులను ఆదరించటం జరుగుతుంది విశ్వాసులు స్వర్గంలో ఉంటారు సెలయేళ్ళలో ఉంటారు. కాని పాపాత్ములు నరకంలో గొలుసులలో బేడీలలో బంధించబడి ఉంటారు. వారిపై అల్లాహ్ శాపం అవతరిస్తూ ఉంటుంది.

**అబ్దుల్లాహ్ బిన్ సలామ్ ఉల్లేఖన :-** ప్రవక్త (స) మదీనా వచ్చినపుడు ప్రజలు ఆయన్ని కలుసుకునే నిమిత్తం తండోపతండాలుగా వచ్చారు. నేనూ వారిలో ఉన్నాను. నేను ఆయన ముఖాన్ని చూచి ఆయన సత్యవంతుడని నిర్ధారించుకున్నాను ముందు నేను అతని నోట ఇలావిన్నాను. ప్రజలారా! అన్నం తినిపించండి, బంధువులకు సహాయం చేయండి. ఇంకా ప్రజలు పడుకునే సమయంలో లేచి నమాజు ఆచరించండి సురక్షితంగా స్వర్గంలో ప్రవేశిస్తారు.

రాత్రి చివరి జాములో అల్లాహ్‌ను క్షమించమని వేడుకుంటారు. రాత్రి వేళల్లో నమాజు ఆచరిస్తారు (3-17) అల్లాహ్(త) ప్రతి రాత్రి చివరి జాములో ప్రాపంచిక ఆకాశానికి వస్తాడు. పశ్చాత్తాపం, స్వీకరిస్తాడు. క్షమాపణ కోరితే క్షమిస్తాడు. ఇంకా ఎవరైనా ఏదైనా కోరితే ప్రసాదిస్తాడు. అని ప్రవక్త(స) ప్రవచించారు.

విశ్వసించే వారి కొరకు భూమిలోనూ అనేక సూచనలు ఉన్నాయి. ఇవన్ని ఆయన శక్తి యుక్తులను, గొప్పతనాన్ని, ఆధిక్యతను చాటుతున్నాయి. జంతువులు, మైదానాలు, కొండలు, పర్వతాలు, అడవులు, నదులు

సముద్రాలు, జాతులు, భాషలు, రంగులు, గుణాలు, బుద్ధులు, ఆలోచనలు, వీటన్నిటిలో దైవ నిదర్శనాలు ఉన్నాయి. ప్రతి వస్తువుదాని స్థానంలో తన బాధ్యతను నిర్వర్తిస్తుంది ఇవన్నీ అల్లాహ్‌యే ప్రభువని సాక్ష్యం ఇస్తున్నాయి. అందువల్ల మానవులు తమ శరీరం గురించి తమ ఉనికి పట్ల ఆలోచిస్తే అల్లాహ్ గొప్పతనం తప్పకుండా బహిర్గతం అవుతుంది.

అల్లాహ్(త) ప్రమాణం చేసి తీర్పుదినం తప్పకుండా రానున్నదని మరణానంతర జీవితం ఉందని, పరలోకం ఉందని వాగ్దానం చేసి ఉన్నాడు. ఇందులో ఎంత మాత్రం అనుమానం లేదు.

దైవ దూతలు వచ్చి ఇబ్రాహీమ్(అ)కు సలామ్ చేసారు. ఇబ్రాహీమ్ (అ) వారి సలామ్‌కు ప్రతి సలామ్ చేసారు. (నిసా 4-86) అంటే ఎవరైనా మీకు సలామ్ చేస్తే అంతకంటే మంచిగా ప్రతి సలామ్ చేయండి లేదా వారిలా ప్రతిసలామ్ చేయండి.

26,27 - ఆతరువాత ఇబ్రాహీమ్(అ) ఇంట్లోకి వెళ్ళారు. ఒక మంచి దూడను జబహ్ చేసి కాల్చరు. దాన్ని వారికి సమర్పించారు. మీరు తినరెందుకు అని ప్రశ్నించారు.

28 - అతిథులు ఆతిథ్యం స్వీకరించక పోవడం వల్ల ఇబ్రాహీమ్(అ) భయపడ్డారు. (హూద్ 11-17). అప్పుడు వారు మీరు భయపడవద్దని మేము లూత్ జాతివైపు పంపబడ్డామని తెలియపరిచారు. అది విన్న ఇబ్రాహీమ్ (అ) భార్య సంతోషం వ్యక్తం చేసింది. అతరువాత ఆదైవదూతలు ఇస్హాఖ్, యాఖూబ్‌ల శుభవార్తను తెలియ జేసారు ఇది విని ఇబ్రాహీమ్(అ) భార్య నేనూ, నా భర్త ముసలివాళ్ళం మాకేలా సంతానం కలుగుతుంది అని ఆశ్చర్యం వ్యక్తం చేసింది. అప్పుడు దైవదూతలు "అల్లాహ్ ఆదేశంపై ఆశ్చర్యం ఏముందీ, ఓ ఇబ్రహీమ్ కుటుంబ సభ్యులారా! మీపై అల్లాహ్ కరుణాకటాక్షాలు కురుస్తున్నాయి. నిస్సందేహంగా సర్వ స్తోత్రాలు అల్లాహ్ కొరకే ఆయనే ఇబ్రాహీమ్‌కి జ్ఞాన సంపన్నుడైన కుమారుని శుభవార్త అందజేసాడు." అని అన్నారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

★ ★ ★ ★ ★